# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 245 | సోమవారం 01 -09 -2025 | పేజీలు : 12 | వెల-3


- ఆదోనిలో అసంపూర్తిగా ఆగిపోయిన మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్
- ఆదోనిలో రూ.33 కోట్లతో మెగా షాపింగ్ కాంప్లెక్స్
- వ్యాపారుల 'గుడ్ విల్' డబ్బుతో నిర్మాణానికి శ్రీకారం
- పునాదులతో ఆపేసిన వైనం
- 'తుప్పు'పడుతున్న పిల్లర్ల ఇనుప కడ్డీలు
- పాలకుల నిర్లక్ష్యం.. ప్రజలు, వ్యాపారులకు శాపం

2లో



# ప్రజాధనం తుప్పు పడుతోంది

ఆంధ్ర ముంబైగా ఘనకీర్తి సొంత చేసుకున్న ఆదోని పురపాలక సంఘానికి 160ఏళ్ల చరిత్ర ఉంది. ప్రజా ప్రతినిధుల రాజకీయ స్వార్థం.. స్వలాభాపేక్షే తప్పా ప్రజా సంక్షేమం, పట్టణ పురోగతి పట్టించుకోడం లేదనే విమర్శలున్నాయి. ప్రభుత్వ నిధులు తీసుకురాకపోగా.. వ్యాపారుల 'గుడ్ విల్' డబ్బు రూ.33కోట్లతో చేపట్టిన మెగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాలు ఏడాదిన్నరగా పునాదుల్లో (ఫౌండేషన్ ఫూటింగ్) ఆగిపోయినా పట్టించుకున్న నాథుడే కరువయ్యారు. ఫలితంగా పిల్లర్ల నిర్మాణాల కోసం వినియోగించిన ఇనుప కడ్డీలు (స్టీల్) ఎండలకు ఎండుతూ.. వానాలకు నానుతూ నాణ్యత దెబ్బతింటుంది.

**1.69 ఎకరాల విస్తీర్ణంలో..**

పట్టణ నడిబొడ్డున ఉన్న పాతబస్టాండ్, రిక్రియేషన్ క్లబ్‌కు చెందిన 1.69ఎకరాల విస్తీర?ంలో మెగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి వైసీపీ హయాంలో శ్రీకారం చుట్టారు. 366షాపులు, మూడు అంతస్తులతో నిర్మించే ఈషాపింగ్ కాంప్లెక్స్ రాయలసీమ మున్సి పాలిటీల్లో అతిపెద్దదని, పట్టణానికి 'ఐకానిక్' కాబోతుందని అంటున్నారు. ఒక్క పైసా కూడా ప్రభుత్వం ఇవ్వడం లేదు. షాపులను బహిరంగ వేలం వేయడం ద్వారా



2లో

## మోదీ తల్లిపై విమర్శలు సిగ్గుచేటు: యామిని



2లో

## నెలాఖరులోపు జగన్ జైలుకు: గోనె

## వరద బాధితులకు బీజేపీ అండ

- 17న హైదరాబాద్ లిబరేషన్ డే
- పరేడ్ గ్రౌండ్‌లో వేడుక
- హాజరుకానున్న రాజ్‌నాథ్: కిషన్‌రెడ్డి

2లో

# ఇదేం.. ఎం మాయ

- గిరిజన సంక్షేమ శాఖ ఈఎన్‌సీ అరాచకాలు
- ఏసీబీ దాడికి ముందు ఎంబుక్‌లో మార్పులు
- అధికారులను పిలిచి తప్పు చేయించిన ఈఎన్‌సీ
- లంచం ఇవ్వని కాంట్రాక్టర్లే లక్ష్యంగా మార్పులు
- 25 మంది ఇంజనీరింగ్ అధికారులకు నోటీసులు
- నేడు విచారించనున్న ఏసీబీ

2లో






## కర్ణాటక సీఎంతో రామ్ చరణ్ భేటీ



- మైసూరులో పెద్ది షూటింగ్
- అదే సమయంలో మైసూరు పర్యటనకు వచ్చిన సీఎం సిద్ధరామయ్య
- తనను కలవాలని రామ్ చరణ్ కు సీఎం ఆహ్వానం
- రామ్ చరణ్ తో ప్రధానంగా సినిమాల గురించి చర్చించిన కర్ణాటక సీఎం

2లో

గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ ఆదివారం నాడు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యతో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. రామ్‌చరణ్ ప్రస్తుతం తన కొత్త సినిమా షూటింగ్ కోసం మైసూరులో ఉన్నారు. అదే సమయంలో, సీఎం సిద్ధరామయ్య కూడా మైసూరు



# స్థానిక ఎన్నికల దిశగా అడుగులు

- ఎంపీటీసీ, జడ్పీటీసీ పోలింగ్ కేంద్రాల ఖరారుకు షెడ్యూల్
- 6న ప్రతిపాదిత పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకటన
- 8న జిల్లా, మండల స్థాయిల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం
- 6 నుంచి 8 వరకు అభ్యంతరాల స్వీకరణ
- 9న అభ్యంతరాల పరిష్కారం
- 10న పోలింగ్ కేంద్రాల తుది ప్రకటన

2లో

# ప్రజాధనం... తుప్పుపడుతోంది

వచ్చే 'గుడ్ విల్' డబ్బుతో నిర్మిణానికి ప్రణాళిక సిద్ధం చేశారు. అంచనా వ్యయం రూ.33కోట్లు ప్రజల నుం చి వచ్చేది. 2022 సెప్టెంబరులో మున్సిపల్ కౌన్సిల్ ఆమోదం తెలిపింది. కాంట్రాక్టర్ రాజేంద్రప్రసాద్ టెండరు విలువ రూ.27.89కోట్లకు పనులు దక్కిం చుకొని ఒప్పందం చేసుకున్నారు.

**2023లో ప్రారంభించారు. 2024లో ఆపేశారు..** 2023 సెప్టెంబరులో పనులు చేపట్టారు. మూడు అంతస్తులు, నాలుగు బ్లాకుల్లో నిర్మించే ఈషాపింగ్ కాంప్లెక్స్ తొలి అంతస్తులోని దాదాపు 76 షాపులు బహిరంగ వేలం నిర్వహిస్తే.. సుమారు రూ.16కోట్లు వరకు గుడ్ విల్ వచ్చింది. అందులో 25శాతం అంటే రూ.4కోట్లు వరకు వేలంలో షాపులు దక్కిం చుకున్న వ్యాపారులు చెల్లించారు. పనులు మొదలు పెట్టిన కాంట్రాక్టర్ దాదాపు రూ.2.80 కోట్లు పనుల చేశారు. విద్యుత్ హెచ్‌టీ లైన్, ఎల్‌టీ లైన స్తంభాలు, తీగలు పనులకు అడ్డంగా ఉన్నాయని, వాటిని తొలగిస్తే తప్పా పనులు చేయలేనని 2024 జూన్ 11న కాంట్రాక్టర్ లేఖ రాసి పనులు ఆపేశారు. అదే సమయంలో కొలువుదీరిన కూటమి ప్రభుత్వం 25శాతం కంటే తక్కువ పురోగతి ఉన్న పనులు ఆపేయాలని జీవో ఇవ్వడంతో పునాదు లతోనే ఆగిపోయింది.

**మామూళ్ల కోసమేనా..?** ఆదోని ఎమ్మెల్యేగా పోటీ చేసిన బీజేపీ నుంచి కూటమి అభ్యర్థి డాక్టర్ పార్థసారథి విజయం సాధించారు. వైసీపీ మున్సిపల్ పాలకవర్గం ఉం డడంతో రాజకీయ జోక్యం కారణంగా ఏడాది న్నరగా పునాదుల్లోనే ఆగిపోయింది. మాముళ్ల కోసమే ముఖ్య ప్రజాప్రతినిధి ఒకరు పనులు ఆపేశారనే ఆరోపణలు లేకపోలేదు. ఈ షాపింగ్ కాంప్లెక్స్ పనులు ప్రారంభంలో అప్పటి ముఖ్య ప్రజాప్రతినిధికి భారీగా మాముళ్లు ముట్టాయని అప్పట్లో ఆరోపణలు వెల్లువెత్తాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక పనులు మొదలు పెట్టేందుకు అనుమతుల కోసం భారీగా డబ్బులు చేతులు మారాయనే ఆరోపణలు ఉన్నాయి.

**కోర్టును ఆశ్రయించిన కాంట్రాక్టర్**

బిల్లులు చెల్లించాలని కాంట్రాక్టర్ కోర్టును ఆశ్రయించారు. ఈ పనులకు 8వారాల్లోగా బిల్లులు చెల్లించాలని న్యాయస్థానం ఆదేశించింది. బిల్లులు చెల్లిస్తే కాంట్రాక్టరు ఆ డబ్బు తీసుకొని పను లు మొదలు పెట్టారనే కారణంతో ఇంజనీర్లు బిల్లులు చెల్లిండం లేదనే పలువురు పేర్కొంటున్నారు. ప్రజల గుడ్ విల్ డబ్బుతో నిర్మించే ఈ నిర్మాణానికి 25 శాతం జీవో వర్తించదని మున్సిపల్ అధికారులు ప్రభుత్వం ద ృష్టికి తీసుకువెళ్లారు. పనులు మొదలు పెట్టమని ప్రభుత్వం ఆదేశించినా ఆదిశగా చర్యలు శూన్యం.

ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి అసంపూర్తిగా ఆపేసిన షాపింగ్ కాంప్లెక్స్ పనులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. కాగా వేలలో షాపులు దక్కించుకొని గుడ్‌విల్ చెల్లించిన వ్యాపారులు వడ్డీలు కట్టలేక ఆర్థికంగా నష్టపోతు న్నామని, తక్షణమే పనులు మొదలు పెట్టాలని కోరుతున్నారు. ఈ కాంప్లెక్స్ పూర్తయితే అద్దె రూపేణ మున్సిపాలిటీకి ఏడాదికి రూ.7-8 కోట్లు ఆదాయం వచ్చే ఆవకాశం ఉంది.

**తుప్పు పడుతున్న పిల్లర్ల ఇనుప కడ్డీలు**

మూడు అంతస్తులు, నాలుగు బ్లాకుల్లో నిర్మించే ఆ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణంలో భాగంగా పునాదులు తీసి పిల్లర్లు నిర్మించారు. ఫౌండేషన్ ఫూటింగ్ స్థాయిలో పనులు ఆపేయడం, పిల్లర్లపైన దాదాపు 10-15అడుగుల ఎత్తు వరకు ఇనుక కడ్డీలు (స్టీల్) సెంట్రింగ్ పనులు చేసి వదిలేశారు. ఏడాదిన్నర కాలంగా ఎలాంటి పనులు చేపట్టకపోవడంతో ఎండలకు ఎండుతూ, వర్షాలకు తుడుస్తూ స్టీల్ తుప్పు పట్టి నాణ్యత దెబ్బతినే ప్రమాదం లేకపోలేదని ఇంజనీరింగ్ నిపుణులు అంటున్నారు. తుప్పు పట్టిన ఆ ఇనుప కడ్డీలనే ఉపయోగించి పిల్లర్లు, వాటిపై మూడు అంతస్తులు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం సాధ్యమేనా..? అని పలువురు ప్రశ్నిస్తున్నారు. చెన్నైకు చెందిన ట్రిపుల్ ఐటీ కళాశాల నిపుణలతో 'లోడ్ బేరింగ్ కెపాసిటీ' తనిఖీ, పరీక్షలు చేయించి, వారి సూచనల మేరకు నిర్మాణాలు పునఃప్రారంభించాలని కోరుతున్నారు.

**కాంట్రాక్టరుకు నోటీస్‌లు జారీ చేశాం**

మెగా షాపింగ్ కాంప్లెక్స్ పనులు మొదలు పెట్టమని ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. తక్షణమే పనులు చేపట్టాలని కాంట్రాక్టర్‌కు నోటీసు జారీచేశాం. బిల్లుల కోసం ఆయన న్యాయస్థానం ఆశ్రయిస్తే, చేసిన పనులకు బిల్లులు చెల్లించమని న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. త్వరలోనే పనులు మొదలు పెట్టేందుకు చర్యలు తీసుకుంటాం.

# వరద బాధితులకు బీజేపీ అండ

రాష్ట్రంలో భారీ వర్షాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో ఆరుగురు బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి ఒక్కొక్కరు రూ.10 లక్షల చొప్పున రూ.80 లక్షలు కేటాయించారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు తెలిపారు. విపత్కర పరిస్థితుల్లో ఉన్న ప్రజలను ఆదుకోవాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసిందని విమర్శించారు. తమ ఎంపీలు తక్షణమే ముందుకు వచ్చి సహాయక చర్యల కోసం నిధులను కేటాయించడం ప్రశంసనీయమని అన్నారు. వర్షాలతో నష్టపోయిన ప్రజలను ఆదుకోవాలంటూ రాంచందర్‌రావు ఇచ్చిన పిలుపు మేరకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సిరిసిల్ల జిల్లా ప్రజలకు రూ.10 లక్షలు అందజేయనున్నట్లు ప్రకటించారు. ఎంపీ లాడ్స్ నిధుల నుండి ఈ మొత్తాన్ని సిరిసిల్ల కలెక్టర్‌కు త్వరలోనే ఇస్తానని పేర్కొన్నారు.

**మోదీ తల్లి పట్ల కాంగ్రెస్ వ్యాఖ్యలు సరికాదు: కిషన్ రెడ్డి**

ప్రధాని మోదీ తల్లి పట్ల కాంగ్రెస్ నాయకులు, రాహుల్ గాంధీ మానవత్వం లేకుండా మాట్లాడారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. అలాంటి నాయకులకు ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. ఆదివారం బోరబండలో మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని ఆయన వీక్షించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణ భారతదేశంలో విలీనం కావడానికి సర్దార్ పటేల్ చేసిన క ృషిని మోదీ మన్ కీ బాత్‌లో ప్రస్తావించారని తెలిపారు. సెప్టెంబర్ 17న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో హైదరాబాద్ లిబరేషన్ డేను నిర్వహించనున్నామని, ఆ కార్యక్రమానికి రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హాజరవుతారని వెల్లడించారు. అలాగే విశ్వకర్మ దివ్‌సను జాతీయ కార్మిక దినోత్సవంగా జరుపుకుంటామని, అదే రోజు ప్రధాని మోదీ పుట్టిన రోజు కూడా కావడంతో తెలంగాణలో 3ముఖ్యమైన కార్యక్రమాలను ఒకే రోజున నిర్వహిస్తామని చెప్పారు. కాగా, ఖైరతాబాద్ మహాగణపతిని ఆదివారం సాయంత్రం కిషన్‌రెడ్డి దర్శించుకున్నారు. ఖైరతాబాద్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు ఆదర్శ్ వంశీకర్ తయారు చేయించిన 26 కిలోల లడ్డూను గణేషుడికి సమర్పించారు.

**రాహుల్ దిష్టిబొమ్మ దహనం** ప్రధాని మోదీ తల్లిపై కాంగ్రెస్ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు మేకల శిల్పారెడ్డి డిమాండ్ చేశారు. బిహార్‌లో రాహుల్, ప్రియాంక సమక్షంలోనే కాంగ్రెస్ నేతలు మోదీ తల్లిపై దురాషేలాడటం దేశ ప్రజల మనసును కలచివేసిందన్నారు. ఆ వ్యాఖ్యలకు నిరసనగా ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయం వద్ద మహిళా మోర్చా నేతలు ధర్నా నిర్వహించారు. రాహు ల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు.

# స్థానిక ఎన్నికల దిశగా అడుగులు

గ్రామ పంచాయతీల ఎన్నికలకే కాకుండా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ కోసం కూడా ప్రభుత్వం సిద్ధమవుతున్నది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఈ దిశగా వడివడిగా అడుగులు వేస్తున్నది. గ్రామ పంచాయతీల వారీగా ఫొటోలతో కూడిన ఓటరు తుది జాబితాలను సెప్టెంబరు 2న పంచాయతీల్లో, మండల పరిషత్‌లలో ప్రకటించనున్నారు. ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఈ మేరకు షెడ్యూల్‌ను విడుదల చేసి ముసాయిదా జాబితాను ప్రకటించి అభ్యంతరాలను స్వీకరించింది. అలాగే రాజకీయ పార్టీల ప్రతినిధులతో చర్చించారు.

**పంచాయతీలు, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు ఒకే ఓటరు జాబితా** పంచాయతీల ఓటరు జాబితాలను మంగళవారం ప్రకటిస్తారు. గ్రామ పంచాయతీలకే కాకుండా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు కూడా ఈ ఓటరు జాబితాలే వర్తిస్తాయి. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ కేంద్రాలను ఖరారు చేసేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఈ నెల 30న షెడ్యూల్ జారీ చేసింది. సెప్టెంబరు 6న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించే పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాను ఎంపీడీవోలు మండల కార్యాలయాల్లో ప్రకటించాలని ఆ షెడ్యూల్‌లో పేర్కొన్నారు. 6 నుంచి 8 వరకు ఈ కేంద్రాల విషయంలో ప్రజలు, పార్టీల ప్రతినిధుల అభ్యంతరాలను స్వీకరించేందుకు గడువు ఇచ్చారు. 8న జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఈ విషయమై సమావేశాన్ని ఏర్పాటు చేయాలని షెడ్యూల్‌లో పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల విషయంలో ఏవైనా అభ్యంతరాలు వస్తే 9న వాటిని పరిష్కరిస్తారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించే పోలింగ్ కేంద్రాలను ఖరారు చేసి తుది జాబితాను జిల్లా ఎన్నికల అథారిటీ సెప్టెంబరు 10న ప్రకటిస్తుంది.

**బీసీ రిజర్వేషన్లు అమలయ్యేనా?** బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నిర?యించింది. కేబినెట్ ఈ మేరకు ఒక ఆర్డినెన్స్‌ను చేసి గవర్నర్‌కు పంపించగా ఆయన దానిని రాష్ట్రపతి పరిశీలనకు పంపించారు. దీంతో ఈ విషయం ఇప్పుడిప్పుడే తేలేలా లేదు. ఈ కారణంగా స్థానిక ఎన్నికలు వాయిదా పడతాయని ప్రజలు భావించారు. సెప్టెంబరు చివరిలోగా స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని ఇప్పటికే సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఈ రిజర్వేషన్ల వ్యవహారం ఎటూ తేలకపోవడంతో ఎన్నికల విషయంలో జరుగుతాయో లేవో అన్న అనుమానాలు తలెత్తాయి. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం అందుకు అన్ని ఏర్పాట్లు చేస్తూ వెళ్తున్నది. అధికారంలో ఉన్న పార్టీగా తమ పార్టీలో 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ అభ్యర్థులను ఖరారు చేయాలని కాంగ్రెస్ పార్టీ నిర?యించింది. మరోవైపు రాష్ట్ర శాసనసభ సమావేశాన్ని ఏర్పాటు చేసి రిజర్వేషన్లపై ఏకగ్రీవ తీర్మాణాన్ని ఆమోదించి పంపించింది.

రాష్ట్ర ఎన్నికల కమిషన్ కూడా తన పని తాను చేసుకుంటూ పోతున్నది. ఇప్పటికే తుది ఎన్నికల జాబితా ప్రకటనకు రంగం సిద్ధం చేసిన కమిషన్ ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు కూడా పోలింగ్ కేంద్రాల ఖరారుకు షెడ్యూల్ ప్రకటించింది. దీంతో పంచాయతీ ఎన్నికలు ఆ వెనువెంటనే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నదనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది.

# ఇదేం.. ఎం మాయ

ఆయన అడిగినంత చేతిలో పెడితే సరేసరి.. లేకపోతే కీలకమైన 'ఎంబుక్'లో అంకెలు మార్చేస్తారు. కొలతలకు కోతలు వేస్తారు. రికార్డులను మార్పించేస్తారు. ఇదీ.. గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ ఇన్ చీఫ్(ఈఎన్‌సీ) సబ్బవరపు శ్రీనివాసరావు వ్యవహారం. ఈఎన్‌సీ సీట్లో కూర్చుని ఆయన చేసిన అరాచకాలు తవ్వేకొద్దీ బయట పడుతున్నాయి. ఏసీబీకి చిక్కడానికి 2 నెలల ముందు శ్రీనివాసరావు రికార్డులను మార్చేసినట్టు అధికారులు గుర్తించారు. ముఖ్యంగా ఇంజనీరింగ్ విభాగంలో కీలకమైన ఎంబుక్‌లో భారీగా మార్పులు చేసినట్టు తెలిసింది. ప్రధానంగా తాను డిమాండ్ చేసిన మొత్తం ముట్టజెప్పని కాంట్రాక్టర్లకు సంబంధించిన ఎంబుక్‌లో బలవంతంగా మార్పులు చేశారని సమాచారం. ఈ మార్పులు చేసిన ఈఈ, డీఈ, ఏఈలను ఏసీబీ అధికారులు విచారణకు పిలిచారు. రాష్ట్రవ్యాప్తంగా 25 మంది ఇంజనీరింగ్ అధికారులకు నోటీసులు ఇచ్చారు. సోమవారం విచారణకు హాజరుకావాలని పేర్కొన్నారు.

**మాయలు ఇలా..** ఏ ప్రభుత్వ శాఖలో అయినా ఇంజనీరింగ్ విభాగంలో ఎంబుక్ చాలా కీలకం. ఒక కాంట్రాక్టర్ చేసిన పనులకు ఇదే ప్రామాణికం. ఎంబుక్ సక్రమంగా ఉంటేనే బిల్లులు చేస్తారు. గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ విభాగంలో ఈఎన్‌సీగా వ్యవహరించిన శ్రీనివాసరావు సరిగ్గా ఈ ఎంబుక్‌లను టార్గెట్ చేసుకుని కాంట్రాక్టర్లను పీడించారని తెలుస్తోంది. గిరిజన ప్రాంతాల్లో చేపట్టే అభివ ృద్ధి పనులను దక్కించుకున్న కాంట్రాక్టర్లకు అధికారులు 'వర్క్ ఆర్డర్' ఇస్తారు. ఆ తర్వాత కాంట్రాక్టర్లు పనులు మొదలుపెడతారు. భూమి పూజ జరిగినప్పటి నుంచి దశల వారీగా జరిగే పనుల వివరాలను కాంట్రాక్టర్లు ఎంబుక్‌లో నమోదు చేయించుకోవాలి. ఎంబుక్‌లో నమోదు చేసిన కొలతలు, వివరాల ప్రకారం పనులు పూర్తయి ఉండాలి. అప్పుడు మాత్రమే ఇంజనీరింగ్ అధికారులు వాటిపై సంతకాలు చేస్తారు. ఈఎన్‌సీ శ్రీనివాసరావు ఆగస్టు 8న ఒక కాంట్రాక్టర్ నుంచి రూ.5 కోట్ల లంచం డిమాండ్ చేశారు. దీనిలో భాగంగా రూ.25 లక్షలు తీసుకుంటూ ఏసీబీకి దొరికిపోయారు. ఈ ఘటన జరగడానికి 2 నెలల ముందు కాంట్రాక్టర్‌ను దారిలోకి తెచ్చుకునేందుకు ఆయన ఎంబుక్‌లను పూర్తిగా మార్చేసినట్టు విశ్వసనీయంగా తెలిసింది. ఆ కాంట్రాక్టర్ ఎక్కడ పనులు చేశారో ఆ ప్రాంతానికి చెందిన ఇంజనీరింగ్ అధికారులను శ్రీనివాసరావు విజయవాడకు పిలిపించుకుని, వారితో ఎంబుక్‌ల్లో రాసిన కొలతలు, వివరాలను మార్పించినట్టు తెలిసింది.

**కీలక విషయాలపై దర్యాప్తు** శ్రీనివాసరావు గత చరిత్రను అధ్యయనం చేసిన ఏసీబీ అధికారులు కీలక విషయాలపై లోతైన దర్యాప్తు చేస్తున్నారు. ఈ క్రమంలో వారికి ఎంబుక్‌ల వ్యవహారం కనిపించింది. ఈ కాంట్రాక్టర్‌నే కాకుండా ఇంకా మరికొంతమంది కాంట్రాక్టర్లను ఎంబుక్‌ల ద్వారా శ్రీనివాసరావు దారికి తెచ్చుకున్నట్టు విశ్వసనీయంగా తెలిసింది. ఈ నేపథ్యంలో మార్పులు చేసిన సదరు ఇంజనీరింగ్ అధికారులను ఏసీబీ అధికారులు విచారణకు పిలిచారు.



## మోదీ తల్లిపై విమర్శలు సిగ్గుచేటు: యామిని

రాహుల్ గాంధీ బిహార్ పర్యటనలో కాంగ్రెస్ కార్యకర్తలు ప్రధాని మోదీ తల్లిని తీవ్రంగా అవమానించడం.. దేశంలోని తల్లులు, మహిళలందరినీ అవమానించినట్టేనని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సాధినేని యామిని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారమిక్కడ ఆమె ఆదివారం మీడియాతో మాట్లాడుతూ, 'సాక్షాత్తూ దేశ ప్రధాని తల్లిని తూలనాడడం సిగ్గుచేటు. ఇలాంటి వ్యాఖ్యలు చేసిన నాయకులపై కాంగ్రెస్ అధిష్టానం చర్యలు తీసుకోకపోవడం ఆ పార్టీకున్న కుసంస్కారాన్ని తెలియజేస్తోంది. రాహుల్ తల్లి, సోదరిపై ఎవరైనా ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే రాహుల్ ఊరుకుంటారా? దీనిపై సోనియా, షర్మిల ఇప్పటివరకు స్పందించకపోవడమేంటి?' అని యామిని ప్రశ్నించారు.

## నెలాఖరులోపు జగన్ జైలుకు: గోనె

'మద్యం కుంభకోణం జగన్‌రెడ్డి మెడకు చుట్టేసుకుంది. జగన్ సెప్టెంబరు నెలాఖరులోపు అరెస్టవడం పక్కా' అని మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ నేత గోనె ప్రకాశరావు అన్నారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. 'మద్యం కుంభకోణంలో దర్యాప్తు సంస్థ వద్ద స్పష్టమైన ఆధారాలున్నాయి. జగన్ అరెస్టు కోసం బీజేపీ అనుమతితో కూడా అవసరం ఉండ దు. ఈ వ్యవహారంపై సీఎం చంద్రబాబు ఆచితూచి వ్యవహరిస్తున్నారు' అని పేర్కొన్నారు. 'వైసీపీ హయాంలో టీడీఆర్ బాండ్ల జారీ వందలకోట్ల అవినీతిపై సమగ్ర విచారణ జరగాలి" అని కూటమి నేతలను డిమాండ్ చేశారు. ఇక, ఉప రాష్ట్రపతి ఎన్నిక నేపథ్యంలో ఎన్డీఏకు వ్యతిరేకంగా ఉండాల్సిన జగన్ ఎన్డీఏ వైపు ఉండడం ఆశ్చర్యంగా ఉందన్నారు. 'అటూ, ఇటూ కానివాళ్ల'లాగా వ్యవహరిస్తున్నాడని విమర్శించారు.

## కర్ణాటక సీఎంతో రామ్ చరణ్ భేటీ



పర్యటనకు విచ్చేశారు. ఈ క్రమంలో, ఆయన రామ్ చరణ్ ను ఆహ్వానించారు. ఈ నేపథ్యంలోనే రామ్ చరణ్... మైసూరులో సీఎం సిద్ధరామయ్యను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇరువురు కాసేపు మాట్లాడుకున్నారు. ప్రస్తుతం రామ్‌చరణ్, దర్శకుడు బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో వస్తున్న 'పెద్ది' సినిమా చిత్రీకరణలో పాల్గొంటున్నారు. ఈ షూటింగ్ కొన్ని రోజులుగా మైసూరులో జరుగుతోంది. ఇదే సమయంలో సీఎం సిద్ధరామయ్య కూడా నగరంలో ఉండటంతో, రామ్‌చరణ్‌ను ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ భేటీలో రామ్‌చరణ్ ముఖ్యమంత్రిని శాలువాతో సత్కరించగా, సిద్ధరామయ్య కూడా చెర్రీకి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. ఈ సమావేశంలో ఇద్దరూ ప్రధానంగా సినిమాల గురించి చర్చించుకున్నట్లు సమాచారం. 'పెద్ది' చిత్రానికి సంబంధించి మైసూరులో ప్రస్తుతం ఓ భారీ పాటను చిత్రీకరిస్తున్నారు. ఏకంగా వెయ్యి మంది డ్యాన్సర్లతో ఈ పాటను ఎంతో గ్రాండ్‌గా తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో రామ్‌చరణ్ సరసన జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుండగా, కన్నడ స్టార్ హీరో శివరాజ్‌కుమార్ ఒక కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని 2026 మార్చి 27న విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.



## యూరియా కోసం అవే కష్టాలు

### ఆమనగల్లులో తోపులాట

### మరిపెడలో రైతుల పట్టా, ఆధార్ జిరాక్స్‌లను విసిరేసిన అధికారులు

### కోనరావుపేటలో రైతుల ధర్నా

రాష్ట్రంలో యూరియా కోసం రైతులకు పాట్లు తప్పడం లేదు. పంపిణీ కేంద్రాలు, దుకాణాల ముందు రైతులు బారులు తీరి పడిగాపులు పడుతున్నారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా ఆమనగల్లులో ఒక దశలో తోపులాట జరిగింది. దాంతో పోలీసు బందోబస్తు నడుమ పంపిణీ చేశారు. వికారాబాద్ జిల్లా దోమలో ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం నిర్వాహకులు టోకెన్లు ఇచ్చి అందరికీ యూరియా ఇవ్వకపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. యూరియాను బ్లాక్ మార్కెట్‌లో విక్రయించేందుకు నిర్వాహకులు యత్నిస్తున్నారని ఆరోపించారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ పీఏసీఎసకు వచ్చిన రైతుల పట్టా, ఆధార్ జిరాక్స్ ప్రతులను వ్యవసాయ శాఖ సిబ్బంది విసిరేశారు. దీనిపై అధికారులను వివరణ కోరగా.. రైతులు ఎగబడడంతో కాగితాలు టేబుల్‌పై నుంచి కిందపడిపోయాయన్నారు. గత వారం రోజులుగా ఎదురుచూస్తున్న నర్సింహులపేట రైతులకు ఎట్టకేలకు వ్యవసాయ అధికారులు పోలీసుల సమక్షంలో కూపన్లు పంపిణీ చేశారు. సుమారు వెయ్యి మంది రైతు వేదిక వద్దకు రాగా 770 మందికి మాత్రమే కూపన్లు ఇవ్వడంతో మిగిలిన రైతులు నిరాశతో వెనుతిరిగారు. జనగామ జిల్లా పాలకుర్తిలో రైతు సేవా సహకార పరపతి సంఘం వద్దకు ఆదివారం తెల్లవారుజాము నుంచే రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. 500 మందికి పైగా రైతు లు క్యూలైన్‌లోనే గంటల తరబడి నిలబడ్డారు. హైదరాబాద్ నుంచి 444 యూరియా బస్తాలు రాగా, వాటిని పోలీసుల సమక్షంలో ఒక్కో బస్తా చొప్పున పంపిణీ చేశారు. యూరియా అందని రైతులు నిరాశతో వెళ్లిపోయారు. సరిపడా యూరియా ఇవ్వాలంటూ రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలో రైతులు రహదారిపై బైఠాయించారు.



# పట్టణములో నెలకొన్న సమస్యలపై మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు మాట్లాడాలి


నంద్యాల ఆగస్ట్ 31 .పల్లె వెలుగు :నంద్యాల పట్టణంలోని 42 వార్డులలో అనేక సమస్యలు తాండ విస్తున్నవి ఆ సమస్యలపై మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్లు లేవనెత్తి పరిష్కార మార్గంపై పోరాడాలని సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేశారు.పట్టణంలో వీధి కుక్కలు పిచ్చి కుక్కల వల్ల ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారు. నందమూరి నగర్ వైయస్సార్ నగర్ లో సీసీ రోడ్లు లేక డ్రైనేజీలు లేక కొన్నిచోట్ల ఒక సైడు డ్రైనేజీ ఏసి మరో సైడ్ వెయ్యకపోవడం వలన చిన్నపాటి వర్షానికి మోకాలలోతో నీళ్లు నిలుచుని దోమలతో విషపురుగులతో అల్లాడుతూ ఉంటారు.ఎస్సార్ విసిలో నిర్మించిన 3000 టిడ్కో గృహాలలో కేవలం 150 కుటుంబాలు ఉంటున్నవి అక్కడ మౌలిక వసతులు లేక రెండు రోజులకు ఒకసారి నీరు వదులుతూ అది అప్పుడప్పుడు పైపులు లీకేజీలతో కలుషితమైన నీరు వస్తూ



అనేక ఇబ్బందులు పడుతూ ఉంటారు.పట్టణంలో సమ్ ఏరియాలలో కాలువలలో పూడికలు తీయగా దోమలు వృద్ధి చెంది అంటురోగల భారీపడుచు ఉంటారు పట్టణంలో రహదారులలో వర్షాలు పడితే మోకాళ్ళ లోతు నీళ్లలో వాహనదారులు పాదచారులు అనేక ఇబ్బందులు పడుతూ ఉంటారు ఇలాంటి సమస్యల పైన మున్సిపల్ కౌన్సిలర్లు సమావేశంలో లేవనెత్తి పరిష్కార మార్గం కోసం ఫైట్ చేయాలనీ ఇతర ఇతర సమస్యల పైన కాదు వార్డులో ఉన్న ప్రజలు మా వార్డులో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తారని ఓట్లు వేసి కౌన్సిలర్లను గెలిపించి మున్సిపాలిటీకి పంపితే అక్కడ మా సమస్యలు ఏమి పరిష్కారం కాలేదని వార్డు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మున్సిపల్ అధికారులు కూడా ఇప్పటికైనా తెలుసుకోవాలి వార్డులోని ప్రజలు అనేక రూపాలలో మున్సిపాలిటీకి పన్నులు చెల్లించడం జరుగుతుంది. మరి వారి సమస్యలను పరిష్కరించడంలో మున్సిపల్ అధికారులు ఘోరంగా విఫలం కావడం జరుగుతుంది .ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు వార్డులలో నెలకొన్న సమస్యలను పరిష్కరించకపోతే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో వార్డుల్లో నెలకొన్న సమస్యలను తీసుకొని అక్కడివారిని చైతన్యపరిచి మున్సిపల్ కార్యాలయాన్ని దిగ్బంధిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# నంద్యాల మీదుగా తిరుపతికి వారాంతపు ఎక్స్ ప్రెస్ రైలు

## నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 31 పల్లె వెలుగు ):నంద్యాల రైల్వే స్టేషన్ మీదుగా తిరుపతి పుణ్య క్షేత్రంకు తెలంగాణ రాష్ట్రం చర్లపల్లి నుంచి తిరుపతి, మళ్ళీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతి నుండి చర్లపల్లికి స్పెషల్ ఎక్స్ ప్రెస్ రైలు సెప్టెంబర్ 9 వ తేదీన ప్రారంభమౌతుందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ఆదివారం తెలిపారు. తన అభ్యర్థన మేరకు సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు ప్రయాణికుల రద్దీ కారణంగా వారంతపు చర్లపల్లి బి తిరుపతిబిచర్లపల్లిస్పెషల్ ఎక్స్ప్రెస్ సెప్టెంబర్ నెలలో 9 వ తేదీ నుండి నవంబర్ 25 వ తేదీ వరకు రైలు నెంబర్ 07013 ప్రతి మంగళవారం చర్లపల్లి లో రాత్రి 9:10 గంటలకు బయలుదేరి నల్గొండ, పిడుగురాళ్ల, మార్కాపురం, గిద్దలూరు మీదుగా నంద్యాలకు బుధవారం ఉదయం 5:30 గంటలకు వచ్చి, మళ్ళీ 5:35 గంటలకు తిరుపతికి కోవెలకంట్ల మీదుగా వెళుతుందనీ, రైలు నెంబర్ 07014 తిరుపతిబి చర్లపల్లి మళ్ళీ తిరుపతిలో ప్రతి బుధవారం సాయంత్రం 4:40 గంటలకు బయలుదేరి నంద్యాలకు రాత్రి 10:25 గంటలకు చేరుకొని చర్లపల్లికి బయలదేరి గురువారం ఉదయం 8:00 గంటలకు చేరుతుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ నెలలో మొత్తం 12 ట్రిప్పులు ఈ ప్రత్యేక వారాంతపు రైలు తిరుగుతాయని, ఈ స్పెషల్ ఎక్స్ ప్రెస్ లు ఏర్పాటు చేసిన సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ధన్యవాదములు తెలిపారు. నంద్యాల పార్లమెంట్ లోని రైలు ప్రయాణికులు ఈ వారంతపు స్పెషల్ ఎక్స్ప్రెస్ లను ఉపయోగించాలనిఆమె కోరారు.

# మత సామరస్యానికి ప్రతీక నంద్యాల జిల్లా









**-అన్ని వర్గాల ప్రజలు వినాయక నిమజ్జనంలో పాల్గొనడం ఎంతో శుభప్రదం**

**-రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్**

**-ప్రజాప్రతినిధులు, అధికారులు సహకారంతో వినాయక నిమజ్జన కార్యక్రమం విజయవంతం**

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల ఆగస్ట్ 31 .పల్లె వెలుగు ):మతసామరస్యానికి ప్రతీక నంద్యాల జిల్లా అని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. ఆదివారం నంద్యాల పట్టణ పరిసర ప్రాంతంలోని చిన్న చెరువులో కలెక్టరేట్ పరిపాలన గణపతి నిమర్జనం కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, ఎస్పీ అది రాజ్ సింగ్ రాణా లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ మాట్లాడుతూ.... నంద్యాల జిల్లా మత సామరస్యానికి ప్రతీక లాంటిదని గణేష్ నిమజ్జన కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు కలిసి నిమజ్జనంలో పాల్గొనడం ఎంతో శుభప్రదం అన్నారు. నంద్యాల పట్టణంలో ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించిన ఒకరికొకరు సోదర భావంతో కలిసిమెలిసి జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి మంచి కార్యక్రమాలు ప్రజలందరూ కలిసి మెలిసి సుఖసంతోషాలతో జరుపుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ... నంద్యాల జిల్లాలో అన్ని మతాలవారు కలిసిమెలిసి అన్ని పూజా కార్యక్రమాలలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. వినాయక నిమజ్జన కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. రాబోయే రోజులలో ఇలాంటి మంచి మంచి కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ పాల్గొని మరింత ఘనంగా నిర్వహించాలన్నారు. చిన్న చెరువు నందు నేడు ఐదవ రోజు సుమారు 600 విగ్రహాలు నిమజ్జనం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్, రెవెన్యూ యంత్రాంగం గట్టి పగడ్బందీ చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాలోని ప్రజా ప్రతినిధులు ప్రజలు ప్రతి ఒక్కరు సహకారంతో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. నిమజ్జన కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా మాట్లాడుతూ....** జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో వినాయక చవితి పండుగను అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. నేడు నిమజ్జనా కార్యక్రమానికి చిన్న చెరువు ప్రాంతంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి నిమజ్జన కార్యక్రమాలు పూర్తిచేయడం జరుగుతుందన్నారు.

రాత్రి సమయంలో విద్యుత్ అంతరాయం తెలవకుండా తగు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.



# నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో ఐదు రోజులుగా పూజలందుకున్న విఘ్నేశ్వరుడిని సాంప్రదాయ పద్ధతిలో నిమజ్జనం చేసిన జిల్లా ఎస్పీ దంపతులు.





పల్లె వెలుగు నంద్యాల. దేశవ్యాప్తంగా గణేష్ నవరాత్రులు కొనసాగుతున్నాయి. అంగరంగ వైభవంగా గణపతికి పూజలు చేస్తున్నారు. అదేవిధంగా నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో 05 రోజులుగా పూజలందుకున్న రక్షణ వినాయకుడిని సాంప్రదాయ పద్ధతిలో నేడు జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ చేతులమీదుగా పూజలు చేసిన తర్వాత విఘ్నేశ్వరుడిని నిమజ్జనం చేసేందుకు మంగళవాయిద్యాలతో అత్యంత వైభవంగా పోలీసు సిబ్బంది ఆనందోత్సవాలతో ఊరేగింపుగా నంద్యాల చెరువుకట్ట వద్ద గల వినాయక ఘాట్ వద్దకు చేరుకోవడం జరిగింది. అనంతరం వినాయక ఘాట్ వద్ద జిల్లా ఎస్పీ దంపతుల పూజల అనంతరం నారికేలాలు సమర్పించి చిన్న చెరువుకట్ట వద్ద సాంప్రదాయ పద్ధతిలో నిమజ్జన కార్యక్రమం నిర్విఘ్నంగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ దంపతులతో పాటు స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి మరియు ఇన్స్పెక్టర్లు మల్లికార్జున గుప్తా,మోహన్ రెడ్డి,సూర్యమౌళి, కంబగిరి రాముడు, రిజర్వు ఇన్స్పెక్టర్లు మంజునాథ్ సురేష్ బాబు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నిమజ్జనం సందర్భంగా ఆటల పోటీలు భక్తులకు భోజనాలు.



పల్లె వెలుగు నంద్యాల రూరల్. వినాయక నిమజ్జనం ను పురస్కరించుకొని 10వ వార్డు యందు చిత్తలూరి వీధి లో మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్ వీధిలో ఉన్న వినాయకునికి పూజలు నిర్వహించి వినాయకుని విగ్రహం దగ్గర ఐదు రోజులు పూజలు అందుకున్న వినాయకుని దగ్గర



ఆటల పోటీలు పెట్టి పోటీలో విజేతలు అయినవారికి ఈరోజు మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్ విజేతలకు బహుమతులు అందజేయడం జరిగినది. మరియు వినాయకుని నిమజ్జనం సందర్భంగా అందరికీ భోజన సదుపాయాలు ఏర్పాటు చేయడమైనది. మంత్రి భోజన కార్యక్రమాన్ని దిగ్విజయంగా ప్రారంభించి అందరికి అన్నప్రసాదాలు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వార్డు తెలుగుదేశం నాయకులు 10వ వార్డు ఇంచార్జ్ బి గోవింద నాయుడు వార్డు నాయకులు పాండురంగయ్య, కొండా రమేష్, రామయ్య, మల్లికార్జున, నిమ్మకాయల సుధాకర్, ఆంజనేయులు ధనుంజయ మరియు చిత్తులూరి వారి మహిళా మండలి సభ్యులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేసినారు.



# చిలూకూరు విజయకుమార్ మృతదేహాన్ని నివాళులు అర్పించిన - ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి



ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 31 ఎమ్మిగనూరు పట్టణంలోని షారాఫ్ బజార్ నందు నివాసం ఉంటున్న చిలుకూరు విజయ కుమార్ శెట్టి (66) తెలంగాణ ప్రాంతం జోగులాంబ గద్వాల జిల్లా కోదండాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని ధర్మవరం దగ్గర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంతో గాయాలతో ఉన్న విజయ్ కుమార్ శెట్టి కర్నూల్ ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ అనంత లోకాలకు తన తుది శ్వాసన విడిచి మరణించారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఆయన నివాసానికి వెళ్లి పూలమాలతో నివాళులు అర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి

# వైయస్సార్ సిపి నాయకుడికి పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి





నందవరం పల్లె వెలుగు ఆగస్టు 31 నందవరం మండలంలో గంగవరం గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు ప్రహ్లాద రెడ్డిని ఆదివారం మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి పరామర్శించారు. కొద్ది రోజులుగా క్యాన్సర్ వాదితో బాధపడుతూ ప్రస్తుతం కర్నూలు ఒమేగా హాస్పిటల్ చికిత్స పొంది తిరిగి ఇంటికి వచ్చిన ప్రహ్లాద రెడ్డిని మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి విషయం తెలుసుకొని పరామర్శించారు. పరామర్శించిన వారిలో రాష్ట్ర వైఎస్ఆర్సిపి రైతు విభాగపు అధికార ప్రతినిధి గడ్డం నారాయణరెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ బైటిగేరీ శివన్న, ఎంపీటీసీ విజయ మోహన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు సోమ శంకర్ రెడ్డి, వెంకట్రామి రెడ్డి, మాజీ ఎంపిటిసి నరసింహులు, రాజారెడ్డి, మనోహర్ రెడ్డి, రాఘవేంద్ర, దస్తగిరి, రాముడు, రాఘవరెడ్డి, సోమేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి భీమా 4.75లక్షలు పంపిణీ,



ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్ట్ 31 ఎమ్మిగనూరు మండలం కే తిమ్మాపురం గ్రామం నందు బి మహాలక్ష్మి హార్ట్ ఎటాక్ తో మృతి చెందడం జరిగింది. ఈమె ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ లో సరళ స్వధన్ పాలసీని తీసుకోవడం జరిగింది. ఈ పాలసీ ఆమె తీసుకోవడం ద్వారా ఆమె మరణం తర్వాత ఆమె భర్తకు 4 లక్షల 75 వేల రూపాయలు బీమాను ఆదోని బ్రాంచ్ మేనేజర్ సి ఆర్ రామానుజన్ వారి కుటుంబ సభ్యులకు చెక్కును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ మాట్లాడుతూ బి మహాలక్ష్మి 2023వ సంవత్సరం పాలసీని తీసుకోవడం జరిగింది సంవత్సరమునకు 5000 రూపాయలు చెల్లించడం జరిగింది అలా రెండు కంతులు మాత్రమే అనగా 10,000 మాత్రమే చెల్లించడం జరిగింది. అయితే వారి అకాల మరణం చేత ఆ కుటుంబ సభ్యులకు భీమా మొత్తాన్ని అందజేయడం జరిగింది . మేనేజర్అక్కడున్న వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు లైఫ్ ఇన్సూరెన్స్ అనేది తప్పనిసరిగా చేసుకొనడం ద్వారా కుటుంబానికి ఎంతో భరోసా భద్రత ఉంటుందని తెలిపారు. మేనేజర్ తో పాటు వారి సిబ్బంది డెవలప్మెంట్ మేనేజర్ చంద్రశేఖర్ అలాగే అడ్వైజర్ ఆనంద్ పాల్గొన్నారు

# కూటమి ప్రభుత్వంలోనే మహిళా ఆర్థిక అభివృద్ధి






## ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 31:** కూటమి ప్రభుత్వం హయాంలోనే మహిళల ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆత్మకూరు పట్టణంలో మహిళా శ్రీ శక్తి కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చిన మహిళలతో ఎమ్మెల్యే బుడ్డా మాట్లాడారు. మహిళా సంక్షేమం కోసం పాటుపడుతున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి ఎమ్మెల్యే బుడ్డా మహిళలు నూతన డీఎస్సీ ఉద్యోగులు పాలాభిషేకం చేశారు. ఈ సందరరేగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలు చేయడం భారం కాదని అది మా బాధ్యతగా భావిస్తున్నామని అన్నారు. శ్రీశైలం నియోజకవర్గం లో 419 మహిళా పొదుపు సంఘాలకు 52.28 కోట్ల రుణాలు మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తల్లికి వందనం బతుకమ్మతో చదువుకునే ప్రతి విద్యార్థికి 15వేల రూపాయలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఏడాదికి మూడు సిలిండర్ ఉచితంగా అందిస్తున్నామని అన్నారు. త్వరలో మహాశక్తి పథకం ద్వారా పదార్థం నుంచి 50 సంవత్సరాలు లోపు మహిళలందరికీ నెలకు 1500 అందిస్తామని ఎమ్మెల్యే బుడ్డా ప్రకటించారు. నవరత్నాల పేరుతో వైసిపిని నమ్మి గత ఐదేళ్లలో ప్రజలు చాలా నష్టపోయారని మళ్లీ నమ్మితే చెడిపోయేది మీరేం అంటూ ఎమ్మెల్యే నొక్కి చెప్పారు. ఒక్కసారి అవకాశం ఇచ్చి జగన్, శిల్పా చక్రపాణిల పనితనం చూశారు, ఐదేళ్లలో రాష్ట్రాన్ని నియోజకవర్గాన్ని భ్రష్టు పట్టించారని విమర్శించారు. ఏడాది కాలం నుండి శ్రీశైలం నియోజకవర్గాన్ని అన్నింటిని గాడిలో పెట్టడం జరిగిందని రైతన్నలకు సమృద్ధిగా సాగునీరు అందిస్తున్నామని గ్రామ గ్రామాన సిసి రోడ్లను నిర్మించడం జరిగిందని అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి రెండు చెట్ల స్థలం పక్కా గృహాలు మంజూరు చేయడం జరుగుతుంది అన్నారు. మహిళల కోసం పాటుపడే ఏకైక ప్రభుత్వం నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో ఎన్డీఏ కూటమి మాత్రమేనని అన్నారు.

**తరలి వెళ్లిన మహిళలు**

ఆత్మకూరు పట్టణంలో ఆదివారం నిర్వహించిన మహిళా శ్రీ శక్తి కార్యక్రమానికి బండి ఆత్మకూరు మండలం నుండి అధిక సంఖ్యలో మహిళలు తరలి వెళ్లారు. శ్రీశైలం ట్రస్టీ బోర్డ్ మాజీ డైరెక్టర్ చిట్టిబొట్ల భరద్వాజ శర్మ ఆధ్వర్యంలోను,

పార్నపల్లి లో బుల్లెట్ రాఘవరెడ్డి ఆధ్వర్యంలోనూ, జిసి పాలెంలో లింగారెడ్డి ఆధ్వర్యంలో, పరమటూరులో సాయిబాబా రెడ్డి ఆధ్వర్యంలోనూ, భోజనం గ్రామం నుండి తెలుగు యువత అధ్యక్షుడు మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలోనూ మహిళలు తరలి వెళ్లారు.

వీరితో పాటు నారాయణపురం, సింగవరం, కడమల కాలువ, ఈర్నపాడు చిన్నదేవలాపురం, సంత జుటూరు గ్రామాల నుండి నాయకులు సైతం అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.

## వైయస్సార్ పి రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు, బుట్టా ప్రతుల్ కి సన్మానాలు




**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 31** ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక, పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివనీలకంఠ, రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్ ను సన్మానించిన గొనెగండ్ల మండల వైసీపీ యువజన విభాగ అధ్యక్షుడిగా షేక్ జహంగీర్గొనెగండ్ల మండల కో-ఆప్షన్ మెంబర్ షేక్ రావూఫ్ కుమారుడు షేక్ జహంగీర్ వైసీపీ యువజన విభాగ అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ నియామకం పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక, పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివనీలకంఠ, రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్ మార్గదర్శకత్వంలో చేపట్టారు. షేక్ జహంగీర్ తన నియామకంపై సంతోషం వ్యక్తం చేస్తూ,బుట్టా రేణుక బుట్టా శివనీలకంఠ కి, బుట్టా ప్రతుల్ కి,నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు డి. నజీర్ అహమ్మద్ కి హృదయపూర్వక కృతజ్ఞతగా శాలువాలు కప్పి, పూలమాలలు వేసి, పుష్పగుచ్ఛాలు అందజేసి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో బోయ వెంకట్రాముడు, బొక్కల లింగన్న, కేసారం, బోయ రఘు, జి. మల్లికార్జున, జి. వెంకటేష్, షేక్ ఖజావలి పాల్గొన్నారు

## పోలీసు కార్యాలయంలో జరగవలసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం తాత్కాలిక రద్దు

### -జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా



**నంద్యాల . ఆగస్ట్ 31 .పల్లె వెలుగు** :నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో సెప్టెంబర్ 1 వ తేదీ సోమవారం జరగవలసిన" ప్రజా సమస్యల పరిష్కార వేదిక"కార్యక్రమము"ను కొన్ని అనివార్య కారణాలవల్ల తాత్కలికంగా రద్దు చేసినట్లు జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.కావున అర్జీదారులు సుదూర ప్రాంతాల నుండి వ్యయ, ప్రయాసలతో జిల్లా పోలీసు కార్యాలయంలోని జిల్లా ఎస్పీ కార్యక్రమమునకు రావొద్దని తెలిపారు.జిల్లా ప్రజలు ( ఫిర్యాదుదారులు) ఈ విషయాన్ని గమనించగలరని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.వచ్చే సోమవారం(సెప్టెంబర్ 8 వ తేదీ ) నుండి జిల్లా పోలీసు కార్యాలయంలో " పోలీసు కార్యక్రమం" యధావిధిగా కోనసాగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

# గంగమ్మ ఒడికి చేరిన గణనాధులు - ఇక సెలవు






## ఐదు రోజులు విశిష్ట పూజలు అందుకొని గంగమ్మ ఒడికి చేరిన గణనాధులు

**ఆదోని టౌన్ అర్బన్ పల్లె వెలుగు ఆగస్టు 31** ఆదోని పట్టణంలో ఐదు రోజులు గణనాథులు వెలిసి విశిష్ట పూజలు అందుకొని ఈరోజు గంగమ్మ ఒడికి గణనాథులు చేరారు ఇక సెలవంటూ గంగమ్మ ఒడికి గణనాథులు చేరారు. ఐదు రోజులు వివిధ రకాల రూపాలతో గణనాథులు విశిష్ట పూజలు మండపాల్లో వెలిసి 5వ రోజు గంగమ్మ ఒడికి చేరారు ఉదయం 10 గంటలకు సంప్రదాయబద్ధంగా మొట్టమొదటిసారిగా విశ్వహిందూ పరిషత్ కార్యాలయంలో వెలసిన వంటి గణనాథునికి విశేషపూజలు చేసి విశ్వహిందూ గణనాథుని బృందం గణనాథుని విశ్వహిందూ పరిషత్ కార్యాలయం నుండి భీమా సర్కిల్ శ్రీనివాస్ కూడలి మీదుగా ఓవర్ బ్రిడ్జి మీద మాధురి హెచ్ ఎల్ సి కాలువలో నిమజ్జనం చేశారు. పట్టణంలో ఉండే వినాయకులు నిమజ్జనానికి బయలుదేరుతూ భక్తాదులు ప్రజలు గణనాథ ముందు బోలో మహారాజ్ కీ జై, గణపతి మోరియా మోపా అంటూ డాన్సులు నృత్యాలు డీజే పాటలతో హంగామా చేస్తూ నిమజ్జనానికి బయలుదేరారు విశ్వహిందూ పరిస్థితులు కొలువుతీరిన గణనాథుని లడ్డూ వేలం 130000 సోడాల సూరి దక్కించుకున్నారు అలాగే గణనాథుని హుండిని డాక్టర్ మధుసూదన లక్ష 13వేల రూపాయలు దక్కించుకున్నాడు భీమ సర్కిల్ నందు బీజేపీ నాయకుడు విట్ట రమేష్, శ్రీరామ్ డిజిటల్స్ ప్రకాష్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం భక్తులకు ప్రజలకు ఉప్మా పంపిణీ చేశారు అలాగే సతీష్ మెడికల్స్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఉచితంగా వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేశారు అంతేకాకుండా మరికొంతమంది ఉదయం నుంచి కొంతమంది భక్తాదులు టిఫిన్ ఉగ్గాని, ఉప్మా, పులిహోర, చిత్ర అన్నం వండి ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు అలాగే మధ్యాహ్నం కూడా కొంతమంది భక్తులు భోజనాలు, వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బిటి నాయుడు,మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి, మాజీ ఎమ్మెల్య మీనాక్షి నాయుడు, విట రమేష్, ప్రతాప్ సామి, శ్రీకాంత్ రెడ్డి, మారుతినాయుడు జనసేన ఆదోని ఇంచార్జ్ మల్లప్ప మరియు ఇతర ప్రజా ప్రతినిధి నాయకులు పాల్గొన్నారుఆదోనిలో ఎటువంటి సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు దాదాపు వెయ్యి మంది పోలీసులు ఏర్పాటు చేశారని ఆదోని డిఎస్పి హేమలత తెలిపారు






## ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు.



**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలంలోని తిమ్మాపురం, మహానంది గ్రామాల్లో ఐదు రోజులుగా పూజలు అందుకున్న గణనాథులను నిమజ్జనానికి ప్రజలు భక్తిశ్రద్ధలతో తరలించారు.ఆదివారం ఆయా గ్రామాల్లోని మండపాల వద్ద ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంకాలం వాహనాల్లో కొడుకు తీర్చి ప్రత్యేక అలంకరణలు చేశారు. అనంతరం సంబరంగా గ్రామాల్లోని పురవీధుల్లో గ్రామోత్సవం నిర్వహిస్తూ, మేళా తాళాలు డప్పు వాయిద్యాలు మధ్య, చిన్నారులు, యువకులు, పెద్దలు రంగులు చల్లుకుంటూ పండుగ జరుపుకున్నారు. అనంతరం మహానంది సమీపంలోని తెలుగు గంగ కాలువ వద్ద నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించారు.గణనాథుడి నిమజ్జనోత్సవం కనులపండువగా సాగింది.మహానంది ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, పోలీస్ సిబ్బంది కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు.



# ప్రజా సమస్యలే కాదు, ప్రజల ఆరోగ్యం కూడా నాకు ముఖ్యమే

## - ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రేస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ భాష రాజుపాలెం మండలానికి చేరిన ఇర్ఫాన్ బాషా సేవా కార్యక్రమాలు..

**రాజుపాలెం మండలం ఆగస్టు 31 పల్లె వెలుగు** వైఎస్ఆర్ కడప జిల్లా, ప్రొద్దుటూరు ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు అటు ప్రభుత్వాన్ని ఇటు ప్రభుత్వ అధికారులను ప్రశ్నిస్తూ? ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా తనకిచ్చిన బాధ్యతలను నిర్వర్తిస్తూ మరో ప్రక్క ప్రజాసేవలో తనదైన రీతిలో సేవా మార్గాన్ని ఎంచుకున్నారు ఎస్. ఇరాన్ భాష. ఒక ప్రక్క నాయకునిగా ప్రజా సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తూనే మరో ప్రక్క ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజల మన్ననలు పొందుతున్నాడు. ఇప్పటికే పలు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయించిన ఇరాన్ భాషా తాజాగా ఆదివారం ఉదయం ప్రొద్దుటూరు నియోజకవర్గ పరిధిలోని రాజుపాలెం మండలం వెలవలి గ్రామంలోని పాత సచివాలయం నందు హెలీ స్టిక్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత మెడికల్ క్యాంప్ వెలవలి గ్రామ ప్రజల కోసం ఏర్పాటు చేశారు. క్యాంపు నందు ఉచితంగా మధుమేహం, రక్తపోటు తదితర పరీక్షలతో పాటు దీరకాలికంగా పలు వ్యాధులు, సమస్యలతో బాధపడుతున్న వారికి సలహాలు సూచనలు డాక్టర్లు ఇచ్చారు. ఇందులో భాగంగానే గ్రామ వాసులకు ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందరరేగా ఇర్ఫా0తంతంతన్ భాషా మాట్లాడుతూ, ఇలాంటి మెడికల్ క్యాంపులు గ్రామాలలో ఏర్పాటు చేయటం వలన ప్రొద్దుటూరుకు వైద్య పరీక్షల నిమిత్తం రాలేకపోతున్న పేద ప్రజలకు తోడ్పాటునందించడమే కాకుండా, దీరకాలికంగా వారిని బాధ పెడుతున్న ఆరోగ్య సమస్యలకు డాక్టర్లచే సూచనలు సలహాలు ఇప్పించటం వలన అనిస్థితి నుండి వారిని కాపాడిన భారం అవుతామని ఆయన అభిప్రాయపడ్డారు.



గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఉచిత మెడికల్ క్యాంప్ శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు.

# పద్మాలయ ఆచార్యకు "కీర్తి" పురస్కారం

**నాగర్ కర్నూల్ జిల్లా , ఆగష్టు 31 పల్లె వెలుగు దినపత్రిక:**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ హరికథా భాగవతార్ పద్మాలయ ఆచార్యకు అరుదైన గౌరవం దక్కింది.సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ



అందిస్తున్న సీతారత్నం డాక్టర్ మిక్కిలినేని రాధాకౖష?మూర్తి కీర్తి పురస్కారం 2023'కి ఆమె ఎంపికయ్యారు. సెప్టెంబరు 3న హైదరాబాదు తెలుగు విశ్వవిద్యాలయంలోని ఎన్టీఆర్ కళామందిరంలో నిర్వహించనున్న ప్రదానోత్సవంలో ఆమె ఈ పురస్కారాన్ని అందుకోనున్నారు.పద్మాలయ ఆచార్య తాడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయనిగా పని చేస్తున్నారు..

# గంగమ్మ ఒడికి గణనాథులు

**గూడూరు పల్లె వెలుగు ఆగస్టు 31** వినాయక చవితి పర్వదినం సందర్భంగా ఏర్పాటుచేసిన గణనాథులు ఆదివారం గంగమ్మ ఒడికి చేరారు గూడూరు మండలం జూలకల్లు గ్రామంలో నిమజ్జన కార్యక్రమాలు చేపట్టారు ఆదివారం గణనాథులకు పూజలు నిర్వహించి భక్తశ్రద్ధలతోడప్పువాయిద్యాలతో రంగులు చల్లుకుంటూ గణేష్ విగ్రహాల ఊరేగింపులో ఉత్సాహంగా పాల్గొన్నారు చిన్నారులకోలాటం ప్రజలను ఆకట్టుకున్నారు మధ్యాహ్నం మండపాల దగ్గర భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ బందోబస్తు నిర్వహించారు



# రోటరీ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం నకు

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న జమ్మలమడుగు డిఎస్పీ.కె.వెంకటేశ్వర రావు.

**జమ్మలమడుగు రోటరీ క్లబ్ నూతన అధ్యక్షులుగా మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి సెక్రటరీ గా సంజీవ రాయుడు ప్రమాణ స్వీకారం.**

**ప్రతి ఒక్కరు మానవతా విలువలు కలిగి సేవా దృక్పథం తో సమాజానికి సేవ చేసేందుకు స్వచ్ఛందముగా ముందుకు రావాలి.రోటరీ క్లబ్ అధ్యక్షుడు మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి**



జమ్మలమడుగు ఆగస్టు 31 పల్లె వెలుగు జమ్మలమడుగు పట్టణంలో ఉన్న గ్రంధాలయం ఆవరణంలో జమ్మలమడుగు రోటరీ క్లబ్ నూతన కార్యవర్గములో భాగంగా రోటరీ క్లబ్ అధ్యక్షుడుగా ముద్దనూరు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిషా?రెడ్డి మరియు సెక్రటరీగా ఈ.సంజీవ రాయుడు అలాగే మరింత మందిని నూతన సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేయించినట్లు ఇన్స్టాలేషన్ అధికారి, పాస్ట్ పిడిజి సాధు గోపాల క్రిష? తెలిపారు.రోటరీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జమ్మలమడుగు డిఎస్పీ కె.వెంకటేశ్వర రావు పాల్గొన్నారు. ఈ సమావేశం లో ఆయన మాట్లాడుతూ సేవా ద ృక్పథంతో సామాజిక సేవ చేస్తున్న రోటరీ బ ృందాన్ని అభినందించారు.మున్ముందు మరిన్ని కార్యక్రమాలు రోటరీ సంస్థ ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు విస్త ృతం చేయాలి అని కోరారు.ముందుగా నూతన కార్యవర్గ అధ్యక్ష మరియు సెక్రటరీ,సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ కె.మురళి ధర రెడ్డి మాట్లాడుతూ రోటరీ క్లబ్ అనేది సేవకు నిదర్శనం అన్నారు.ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు ఈ సంస్థ ద్వారా సమాజానికి సేవ చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రోటరీ పాస్ట్ పిడిజి సాధు గోపాల క్రిష? మాట్లాడుతూ రోటరీ సంస్థ ద్వారా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు ,బ ృహత్తర కార్యక్రమాలు నిస్వార్థం తో చేస్తున్నామని తెలిపారు .తదుపరి శ్రీరామ మూర్తి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా సామాజిక సేవా కార్యక్రమాలు విస్త ృతంగా చేస్తున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ నూతన అధ్యక్షుడు మారెడ్డి వెంకట క్రిషా?రెడ్డి మాట్లాడుతూ సేవకు ప్రతి రూపం రోటరీ క్లబ్ నిదర్శనం అన్నారు.రోటరీ సంస్థ ప్రపంచ వ్యాప్తంగా 34000 వేల క్లబ్ లను ఏర్పాటు చేసి 1.4 మిలియన్ సభ్యులను కలిగి రొటేరియన్ సభ్యులుగా ఉండి సేవలందిస్తున్నారు అని తెలిపారు .ప్రతి ఒక్కరు తన నిజ జీవితంలో మానవతా ద ృక్పథంతో, సేవా భావం కలిగి సామాజిక సేవ చేయడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలి అన్నారు.ఇందులో భాగంగానే తను కూడా తన వంతు సామాజిక సేవలను విస్త ృతం చేయడానికి ఈ రోటరీ మహా యజ్ఞంలో పాలు పంచుకొంటున్నానని తెలిపారు. తనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు ను ,జన్మించిన మాత ృగడ్డను మరచి పోకుండా సమాజంలో తన వంతు సహాయ సహకారాలు నిస్వార్థంగా అందిస్తూ సేవకుడిగా ఉండి సమాజానికి సేవ చేయడమే తన అంతిమ లక్ష్యం ,ఆశయం అన్నారు.మున్ముందు జమ్మలమడుగు లో రోటరీ క్లబ్ ద్వారా ఎన్నో బ ృహత్తర కార్యక్రమాలు సమాజానికి ఉపయోగపడే విధంగా సేవలను విస్త ృతం చేస్తామని తెలిపారు. ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున హ ృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. తదుపరి పాస్ట్ ప్రెసిడెంట్ పి.నాగేశ్వర రెడ్డి ని రోటరీ పెద్దలు ,సభ్యులు ఘనంగా సత్కరించారు.అనంతరం నూతన అధ్యకుడు,సెక్రటరీ లను పలువురు దుశ్శాలువాలతో,పూల మాలలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇమ్మిడియేట్లి పాస్ట్ ప్రెసిడెంట్ పి.నాగేశ్వర రెడ్డి,జమ్మలమడుగు అర్బన్ సి.ఐ పి.నరేష్ ,ముద్దనూరు సి.ఐ.దస్తగిరి,ప్రొద్దుటూరు రోటరీ క్లబ్ పెద్దలు ,సభ్యులు,జమ్మలమడుగు రోటరీ క్లబ్ పెద్దలు సభ్యులు, బంధు మిత్రులు,మిత్రులు,శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపాడు సమీపంలో కారు ఢీకొని మహిళ మృతి



సి బెలగల్ పల్లె వెలుగు ఆగస్టు 31 సి బెళగల్ మండలం పోలకల్ గ్రామానికి చెందిన కర్నే వెంకటేశ్వర్ రెడ్డి దంపతులు కర్నూలుకు వెళు తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది సి బెలగల్ మండలం పోలకల్ గ్రామనివాసి అయినటువంటి కర్నే వెంకటేశ్వర్ రెడ్డి భార్యతో కలసి పని నిమిత్తం కర్నూలుకు వెళుతుండగా పెద్దపాడు సమీపంలో పవన్ సాయి నగర్ దగ్గర మోటార్ సైకిల్ ఏపీ 39 ఆర్ఎస్ 4606 నమ్మరు గల బైక్ పై వెళుతున్నటువంటి వెంకటేశ్వర్ రెడ్డి అరుణమ్మలను పెద్దపాడు వైపు నుండి వస్తున్నటువంటి కారు ఏపీ 39 ఎంఎన్ 7857 నమ్మరు గల కారు ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది ఈ ప్రమాదంలో వెంకటేశ్వర్ రెడ్డి భార్య అరుణమ్మ అక్కడికక్కడే మ ృతి చెందారు వెంకటేశ్వర్ రెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి అరుణమ్మ మ ృతదేహం పంచనామ నిమిత్తం కర్నూల్ ప్రభుత్వ ఆస్పటల్ కు తరలించారు మ ృతురాలి అరుణమ్మ వ ృత్తిరీత్యా పోలకల్ గ్రామంలో బుక్ కీపర్ గా పనిచేస్తూఉండేవారు అరుణమ్మ మ ృతి పట్ల గ్రామములో విషాదఛాయలు అలుముకున్నాయి

## ఒక కాన్పులో కవలదూడలకు జన్మనిచ్చిన బర్రె



బ్రహ్మంగారిమఠం ఆగస్టు 31 పల్లె వెలుగు బ్రహ్మంగారిమఠం మండల పరిధిలోని నరసన్న పల్లి గ్రామంలో ఒకే కాన్పులో కవల దూడలకు జన్మనిచ్చిన బర్రె..సన్నిబోయిన నారాయణ అనే రైతు కు చెందిన బర్రె నేడు రెండు దూడలకు జన్మనిచ్చింది..కవల పిల్లలను ప్రసవించడం చూశాం గానీ కవల దూడలను ప్రసవించడం తో గ్రామస్తులు ఆశ్చర్యానికి గురయ్యారు..ఈ సంఘటనతో గ్రామంలోని రైతులు నారాయణ ఇంటి వద్ద అధిక సంఖ్యలో చూడడానికి వచ్చారు.

## మృతి చెందిన వ్యక్తికి అంత్యక్రియలు చేసిన మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్



మైలవరం ఆగస్టు 31 పల్లె వెలుగు మైలవరం మండలం వేపరాల గ్రామం నందు నివాసం ఉంటున్న చిమ్మని వెంకటరమణ (32) అనే వ్యక్తి నీటిలో పడి మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బందువులు ఎవరు ముందుకు రాకపోవడంతో ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ అహమ్మద్ హుస్సేన్ ని సంప్రదించగా వారు వెంటనే స్పందించి ఈరోజు సాయంత్రం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, టౌన్ ప్రెసిడెంట్ అహమ్మద్ హుస్సేన్,సుబహన్, క ృపా అగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు సుమన్ బాబు,ప్రసన్న కుమార్, సురేష్, మైకేల్ బాబు మరియు తదితరులకు క ృతజ్ఞతలు తెలిపారు... మా శ్రీ అమ్మ శరణాలయం లోని వ ృద్ధులకు సహాయం చేయదలచిన ఎవరైనా దాతలు ఉంటే ఈ నెంబర్లను సంప్రదించ వలసిందిగా కోరుచున్నాము..82972 53484, 9182244150.

## ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు



ఆలేరు ఆగస్టు 31 పల్లె వెలుగు ఉపాధ్యాయ దినోత్సవం ఎలాంటి లాభాపేక్ష లేకుండా విద్యార్థులనుమంచి మార్గంలో నడిపించే వ్యక్తి ఆచార్యులె భావి భారత పౌరులగా తీర్చిదిద్దేది ఆచార్యులె జ్ఞానవంతులయ్యేలా వెలుగు అక్షరాలు విద్యార్థుల మదిలో నింపి దిక్సూచిలా గమ్యస్థానం వైపు నడిపిస్తారుమబ్బులను తొలగించే సూర్యకిరణం తానయి నడిపిస్తారుపసిడి జీవితాన్ని అక్షరాల లోకంలోకి చేర్చే బాటసారివిద్యార్థుల భవిష్యత్తును అంచనా వేసి బంగారు భవితకు బాటలు వేసే బాటసారిసమాజం అవినీతి రహితంగా మారడానికి

క ృషిచేసేకృషీవలుడుజిశిష్యులకు వెలుగినివ్వడం కోసం తనను తాను అర్పించుకునే వ్యక్తి ఉపాధ్యాయుడుతన జీవితంలో కొన్ని వేల మంది విద్యార్థులజీవితాలను తీర్చిదిద్దుతారుతన జీవితంలో మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు అలాగే వుండిపోతారు నేను ఒక ఉపాధ్యాయురాలుగా పనిచేసిన అనుభవంతో చెపుతున్నా ఏ గురువు గురుదక్షిణ అడగడు మీరు గొప్పవారు కావడమే మీరు మాకు ఇచ్చే నిజమైన గురుదక్షిణ. ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలురచన మంజుల పత్తిపాటిమాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్యాదాద్రి భువనగిరి జిల్లాతెలంగాణ రాష్ట్రం చరవాణి 9347042218

## గౌరు వెంకటరెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఐటీడీపి సభ్యులు



గడివేముల పల్లె వెలుగు దినపత్రికఐటీడీపి మండల అధ్యక్షులు బివిఎన్ రాజు ఆధ్వర్యంలో.. ప్రియతమ నేత, రాయలసీమ ముద్దు బిడ్డ శ్రీ గౌరు వెంకట్ రెడ్డి గారి జన్మదినం సందర్భంగా గడివేముల మండలం ఐటీడీపి సభ్యులు పూలమాల వేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఐటీడీపి మండల అధ్యక్షులు బివిఎన్ రాజు మాట్లాడుతూ రాయలసీమ రాజకీయాలపై తనదైన ముద్ర వేసిన ప్రజానేత, ఫ్యాక్షన్ గడ్డపై అభివ ృద్ధిని పరుగులు పెట్టించిన ప్రగతి ప్రదాత.. నందికొట్కూరు, పాణ్యం నియోజకవర్గాల ప్రజల భాగ్య విధాత.. భావి తరాలకు స్ఫూర్తి ప్రదాత, రాయలసీమ టైగర్, నందికొట్కూరు టీడీపీ ఇన్ చార్జి, శ్రీ గౌరు వెంకట రెడ్డి అన్న గారి జన్మదినం సందర్భంగా కర్నూల్ క్యాంపు కార్యాలయంలో అన్న గారి జన్మదిన శుభాకాంక్షలు తెలుపటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఐటీడీపి అధికార ప్రతినిధి బాబు నాయక్, గని ఐటీడీపి అధ్యక్షులు విజయ్, సేవనాయక్, దొరస్వామి,నాయక్ పాల్గొన్నారు...

## నర్సోజి కొట్టాల గ్రామంలో 210000/- పలికిన లడ్డు



జమ్మలమడుగు ఆగస్టు 31 పల్లె వెలుగు నర్సోజి కొట్టాల గణనాథుడి లడ్డును పోతన బోయిన గంగా ప్రసాదు రూ.2,10,000 దక్కించుకున్నారు. నర్సోజి కొట్టాల లోన రాముల గుడి దగ్గర ఏర్పాటు చేసిన గణనాథుడు ఐదు రోజుల పాటు వైభవంగా పూజలందుకున్నాడు. ఐదవరోజు సాయంత్రం లడ్డు వేలంపాట నిర్వహించారు. లడ్డును రూ.2,10,000 పలుకగా స్వామి బొడ్డులో పెట్టిన వెండి బిళ్లను నక్క నాగేంద్ర రూ.43,000 కు దక్కించుకున్నారు, కలిశాం చెంబును రూ.15,000 చాగనబోయిన చంద్ర దక్కించుకున్నా రు, లక్ష్మీ దండను రూ.60,000 సన్న బాలవర్ధి దక్కించుకున్నారుఅనంతరం గ్రామ పుర విధుల్లో తిప్పికాలువలో నిమర్జనం చేశారు.

# సినీ హీరో ఇక లేరు..

## గుండెపోటుతో ఖాజా బందే నవాజ్ మృతి..



కోసిగి, ఆగస్టు - 31 (పల్లె వెలుగు): మండల పరిధి సాతనూరు గ్రామానికి చెందిన ఖాజా బందే నవాజ్ (38) గుండెపోటుతో ఆదివారం తెల్లవారుజామున 3 గంటలకు మ ృతి చెందారు. మ ృతుడు చిన్నచిన్న సినిమాలలో హీరోగా నటించాడు. నాలుగు చిత్రాల్లో హీరోగా నటించిన రెండు సినిమాలు మాత్రమే తెరిపైకి వచ్చాయి. అలా కాకుండా గ్రామాలలో ఏర్పాటుచేసిన సామాజిక కార్యక్రమాల్లో కూడా హీరో విలన్ తదితర పాత్రలో కూడా జీవించాడు. సాతనూరు గ్రామంలో వర్క్ బోర్డ్ కమిటీ అధ్యక్షుడిగా కూడా ఆయన పని చేశాడు. జీవితం మంచిగా కొనసాగుతుంది అనుకున్న సమయంలో నవాజ్ గత రెండు నెలల కిందట హార్ట్ ప్రాబ్లం తో బాధపడుతూ హాస్పిటల్ లో చేరి చికిత్స పొంది యమధర్మరాజును వెనక్కు పంపాడు. జీవితాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్న సమయంలో మరల హార్ట్ ప్రాబ్లంతో మరణించడం గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. ఇలాంటి మంచి మనిషి కోల్పోవడంతో గ్రామంలో ప్రతి ఒక్కరు దుఃఖిస్తున్నారు. ఆయన కు భార్య, ఇద్దరు కూతుర్లు, ఓ కుమారుడు ఉన్నారు. రాష్ట్రంలో విడుదలైన డిఎస్సి పోస్టుల్లో భార్య కు ఉపాధ్యాయుని ఉద్యోగం సంపాదించింది. ఉద్యోగం వచ్చిందన్న ఆనందం ఈ కుటుంబానికి కొన్ని సంవత్సరాలు కూడా అనుభవించకుండా పోయింది. సినీ హీరో మ ృతికి సానుభూతి తెలపడానికి అన్ని పార్టీ నాయకులు వచ్చి నవాజ్ కుటుంబాన్ని ధైర్యం చెప్పి ఎటువంటి సమయంలో అయినా మేము అండగా ఉంటామని ఆ కుటుంబానికి రాజకీయ నాయకులు ధైర్యం ఇచ్చారు.

## గణం కదిలి గంగమ్మ ఒడికి పార్వతీ తనయుడు



గూడూరు పల్లె వెలుగు ఆగస్టు 31 వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని కొలువు తీర్చిన గణనాధులను ఐదవ రోజైన ఆదివారం గూడూరు నగర పంచాయతీ నందు వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమం నగర పంచాయతీ ప్రజలు భక్తులు అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు గత ఐదు రోజులుగా నగరంలో పూజలు అందుకున్న గణనాధులను భక్తులు ఘనంగా సాగనంపారు వినాయక నిమజ్జన కార్యక్రమాలతో వినాయక మండపాల వద్ద కోలాహాలం కనిపించింది మధ్యాహ్నం నుంచి యువత చిన్నారులు భక్తులు కేరింతలు కొడుతూ బాణసంచా కాలుస్తూ రంగులు చల్లుకుంటూ వినాయక ఊరేగింపు నిర్వహించారు వినాయక ఊరేగింపులో చిన్నారులు నిర్వహించిన కోలాటం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది వినాయకుడి చేతిలోని లడ్డూలను వేలాలు నిర్వహించగా భక్తులు పోటా పోటీగా పాడి అధిక ధరలు చెల్లించి సొంతం చేసుకున్నట్లు వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు మండపాల వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు తదనంతరం నిర్వాహకులు విగ్రహాలను ట్రాక్టర్లలో ఆటోలలో తుంగభద్ర నదికి తరలించి గణనాథులకు నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా.టౌన్ డిఎస్పి బాబు ప్రసాదు.కోడుమూరు సిఐ తబ్రేజ్. టూ టౌన్ సీఐ నాగరాజురావు. గూడూరు ఎస్సై చిరంజీవి. నాగలాపురం ఎస్ఐ శరత్ కుమార్ రెడ్డి.సి బెళగల్ ఎస్సై పరమేష్ నాయక్. కోడుమూరు ఎస్సై ఎర్రి స్వామి మరియు వంద మంది పోలీసులతో కలసి అపస ృతులు దొరలకుండా భారీ బందోబస్తు నిర్వహించారు



## బద్వేల్ తాలూకా పిఓసి బసవి రమేష్ మృతి ప్రగాఢ సానుభూతి తెలిపిన జనసేన ముస్లిం మైనార్టీ నాయకుడు ఇమ్రాన్



పోరుమామిళ్ల, ఆగస్టు 31 పల్లె వెలుగు బద్వేల్ తాలూకా జనసేన పిఓసి బసవి రమేష్ గారి ఆకస్మిక మరణం స్థానిక జనసేన శ్రేణులను తీవ్రంగా కలచివేసింది. పార్టీ కోసం తన సమయాన్ని, ఆర్థిక లావాదేవీలను పక్కన పెట్టి అహర్నిశలు పాటుపడిన ఆయన మరణం తీరని లోటు అని కార్యకర్తలు పేర్కొన్నారు. జనసేన ముస్లిం మైనార్టీ నాయకుడు ఇమ్రాన్ శోక తప్త హ ృదయంతో నివాళులు అర్పిస్తూ, “నీ ఆత్మకు శాంతి చేకూరాలని ముక్కోటి దేవతలను శ్రీమన్నారాయణ శివ పరమాత్మను ప్రార్థిస్తున్నాను” అని తెలిపారు.ఆయన పార్థివదేహాన్ని సందర్శించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పోరుమామిళ్ల నుండి నగిరి రమణయ్య, రామాయణపు రామమోహన్ తదితరులు కూడా బసవి రమేష్ గారి భౌతిక కాయానికి పుష్పాంజలి ఘటించారు.

## మంచి పనులే కలకాలం గుర్తుంటాయి

### ఆలయ ఈవో ఎన్ .శ్రీనివాసరెడ్డి.



మహానంది, పల్లె వెలుగు ఉద్యోగి తన పదవీకాలంలో చేసిన మంచి పనులే కలకాలం గుర్తుంటాయని మహానంది దేవస్థానం ఈవో ఎన్. శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మహానంది దేవస్థానం కార్యాలయంలో ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో పదవి విరమణ పొందిన ఇద్దరు ఉద్యోగులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా దేవస్థానంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేసిన సూరి హరినాథ్ కౌసల్య దంపతులతో పాటు, మూడు నెలల క్రితం పదవి విరమణ చెందిన ఆలయ పర్యవేక్షకులు అడవి నాగరాజు, అనసూయ దంపతులకు ఘన సన్మానాలు చేసి వీడ్కోలు పలికారు.ఈవో శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. దేవదాయ శాఖలో ఉద్యోగం లభించడం దేవుడిచ్చిన వరం అన్నారు. భగవంతునితో పాటు భక్తుల సేవలో తరించడానికి ఈ ఉద్యోగం ఎంతో ఉపకరిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో మధు, వేద పండితులు రవిశంకర అవధాని, ఆలయ అధికారులు, అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి గోడ పెట్టుకునే విషయంలో ఘర్షణ. నలుగురిపై కేసు నమోదు.

రుద్రవరం. పల్లె వెలుగు : ఇంటి గోడ పెట్టుకునే విషయంలో ఘర్షణ పడగా నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహమ్మద్ రఫీ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ తువ్వ పల్లి గ్రామానికి చెందిన నాగలచ్చుమ్మ, ఆమె భర్త నరసింహులు ను అదే గ్రామానికి చెందిన పెద్దయ్య, శివ, సురేష్, అంకాలమ్మ అనేవారు గోడ పెట్టుకున్న విషయంలో దాడి చేసి రక్త గాయాలు చేశారన్నారు. అలాగే చంపుతామని బెదిరించడంతో బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

## దన్నవాడలో ఓ మైనర్ బాలికపై అత్యాచారయత్నం

మైలవరం ఆగస్టు 31 పల్లె వెలుగు మైలవరం మండలం దన్నవాడ గ్రామంలో ఓ మైనర్ బాలికపై ఓ వ్యక్తి అత్యాచార యత్నానికి ప్రయత్నించాడని,అతనిపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.డీఎస్పీ వెంకటేశ్వరరావు నేత ృత్వంలో మైనర్ బాలిక కేసును విచారిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ప్రధాని నరేంద్ర మోడీ తల్లిపై అవమానకర వ్యాఖ్యలు సిగ్గుచేటు

**-నరేంద్ర మోడీకి రాహుల్ గాంధీ బహిరంగ క్షమాపణ చెప్పాలి**

**-బిజెపి భూపాలపల్లి నియోజకవర్గ కన్వీనర్ మోరే రవీందర్ రెడ్డి**

**-మోడీ తల్లిపై అభ్యంతరకర వ్యాఖ్యలను నిరసిస్తూ రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం**



**మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి ఆగస్టు31** భారత్ ను ప్రపంచ విశ్వ గురువుగా చేయడమే లక్ష్యంగా రోజుకు 18 గంటల పాటు నిస్వార్థ సేవ చేస్తూ..దేశాన్ని అన్ని రంగాల్లో అభివ ృద్ధి పథంవైపు నడిపిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీపై ఆయన తల్లిపై రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ నాయకులు అసభ్యకరమైన వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని బిజెపి భూపాలపల్లి నియోజకవర్గ కన్వీనర్ మోరే రవీందర్ రెడ్డి అన్నారు. ప్రధాని మోడీపై, ఆయన తల్లిపై కాంగ్రెస్ నాయకులు అభ్యంతరకరమైన వ్యాఖ్యలను నిరసిస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో బిజెపి మొగుళ్ళపల్లి మండల శాఖ అధ్యక్షుడు మోరే వేణుగోపాల్ రెడ్డి నేత ృత్వంలో బిజెపి శ్రేణులు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి బిజెపి భూపాలపల్లి నియోజకవర్గం కన్వీనర్ మోరే రవీందర్ రెడ్డి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ. రాహుల్ గాంధీ బీహార్ రాష్ట్రంలో చేపట్టిన ఓటర్ అధికార్ యాత్రలో కాంగ్రెస్ నాయకులు ప్రధాని మోడీపై మరియు ఆయన తల్లిపై అభ్యంతరకరమైన రీతిలో వ్యాఖ్యలు చేయడం, వాటిని రాహుల్ గాంధీ ఖండించకపోవడం విష సంస్క ృతికి నిదర్శనమన్నారు. విదేశీ విష సంస్క ృతిలో పుట్టి పెరిగిన రాహుల్ గాంధీకి తల్లి విలువ ఏం తెలుస్తుందన్నారు. రాహుల్ గాంధీ ఓట్ల రాజకీయాల కోసం నరేంద్ర మోడీ తల్లిని సైతం రాజకీయాల్లోకి లాగి విషపు ఆనందాన్ని పొందుతున్నాడన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నిరుపేద బీసీ కులానికి చెందిన వాడని, ఆయన తల్లి ఆయనను భారతదేశ విలువలతో పెంచిందని, మరి విదేశాల్లో పుట్టి పెరిగిన సోనియమ్మ రాహుల్ గాంధీకి నేర్పిన విలువలు ఇవేనా అంటూ రవీందర్ రెడ్డి ప్రశ్నించారు. రాజకీయాలకు ఎలాంటి సంబంధం లేని ఆదర్శవంతమైన తల్లిని ఇలా తన స్వార్థం కోసం వాడుకునే రాహుల్ గాంధీ దిగజారుడుతనాన్ని భారతదేశ ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు. జరిగిన సంఘటనలకు రాహుల్ గాంధీ బాధ్యత వహించి వెంటనే ప్రధాని నరేంద్ర మోడీకి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దేశ ప్రధానినవుతానని కలలుగంటున్న రాహుల్ కు రానున్న రోజుల్లో కనీసం డిపాజిట్ కూడా రాదన్నారు. ఓట్ల కోసం కాంగ్రెస్ పార్టీ మరింతగా దిగజారుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ దిగజారుడుతనాన్ని ప్రజలు ఛీకొడుతున్నారని రవీందర్ రెడ్డి అన్నారు. బీహార్ రాష్ట్రంలో ప్రజల్ని తప్పుదారి పట్టిస్తూ..విద్వేష పూరిత సంస్క ృతికి రాహుల్ గాంధీ ఆజ్యం పోస్తున్నాడని మండిపడ్డాడు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుయుక్తులు పన్నిన దేశ ప్రజలు బిజెపి వైపే ఉంటారన్నారు. ఇప్పటికైనా రాహుల్ గాంధీ క్షమాపణలు చెప్పకపోతే దేశ ప్రజలంతా ఏకమై కాంగ్రెస్ పార్టీని బంగాళాఖాతంలో కలుపుతారని రవీందర్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చెవ్వ శేషగిరి బిజెపి మాజీ జెడ్పిటిసి కుమ్మరి లచ్చమ్మ సారయ్య మాజీ దళిత మోర్చ జిల్లా అధ్యక్షుడు బండారు రవీందర్ జిల్లా నాయకులు పోతుగంటి సాయిలు గూడూరు మహిపాల్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి బండారి శ్రీనివాస్ అరికంత పు క ృషా?రెడ్డి మండల ఉపాధ్యక్షులు రాస బిక్షపతి వంగరవి బూత్ అధ్యక్షులు పొడిసెట్టి రవి రేపాల శ్రీనివాస్ వేణు వంక లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు

# లక్ష్మీరెడ్డి మృతి పార్టీకి తీరని లోటు...

## మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రీజేంద్రారెడ్డి.



**రుద్రవరం. పల్లె వెలుగు :** వైసిపి సీనియర్ నాయకుడు రేషన్ డీలర్ యాదగిరి లక్ష్మిరెడ్డి మృతి పార్టీకి తీరని లోటని మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రీజేంద్రారెడ్డి అన్నారు. మండలంలోని యల్లా వత్తుల గ్రామానికి చెందిన లక్ష్మీ రెడ్డి గత పది రోజుల క్రితం గుండెపోటుతో మ ృతి చెందారు. ఆయన నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదారుస్తూ వైసీపీ పార్టీ మీ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా నిలుస్తుంది అని లక్ష్మి రెడ్డి అకాల మరణం పార్టీకి తీరని లోటు పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనేవారు అని కొనియాడారు. అదేవిధంగా పలువురు వైఎస్ఆర్ సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొని సంతాపం తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో వైసిపి సీనియర్ నాయకులు ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, సీనియర్ నాయకుడు ఎర్రం నర్సిరెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ ప్రసాద్ రెడ్డి, గ్రామ నాయకులు పుల్లయ్య, క ృష?మూర్తి ,బాల నరసింహులు యువ నాయకులు టి లింగం దిన్నె హరి నారాయణ, కోటకొండ సర్పంచ్ దేగాని వెంకటేష్, డి కొట్టాల సర్పంచ్ నరసింహ రెడ్డి, సోషల్ మీడియా మండల ఉపాధ్యక్షులు ఖాదర్ బాషా, బీరవోలు సర్పంచ్ ఎలీషా, నాయకులు రాజ్ కుమార్, పలువురు నాయకులు కార్యకర్తలు గ్రామస్థులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ మల్లికార్జునరావు సేవలు మరువరానివి.



**రుద్రవరం. పల్లె వెలుగు :** రుద్రవరం మండల తహసిల్దార్ గా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ చేసిన మల్లికార్జున రావు సేవలు మరవరానివని పలువురు వక్తలు అన్నారు. ఆదివారం రుద్రవరంలోని కన్యకా పరమేశ్వరి ఫంక్షన్ హాల్ లో పదవి విరమణ సందర్భంగా తహసిల్దార్ మల్లికార్జున రావుకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నంద్యాల ఆర్డీవో విశ్వనాథ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు అధికారులు మాట్లాడుతూ మల్లికార్జున రావు రుద్రవరం మండలంలో ఆర్ఐగా, డిప్యూటీ తహసిల్దార్ గా, తహసిల్దారుగా విధులు నిర్వహించి ఇక్కడి ప్రజల తో మంచి సత్సంబంధాలు కలిగి ఉన్న వారు అన్నారు. ఆయన రైతులకు ప్రజలకు అందుబాటులో ఉంటూ భూ సమస్యలు పరిష్కరిస్తూ మంచి గుర్తింపు పొందారన్నారు. ఆయన చేసిన సేవలను మరవరానివన్నారు. అనంతరము ఆయా శాఖలో చెందిన అధికారులు నాయకులు రెవెన్యూ సిబ్బంది శాలువా పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మహమ్మద్ రఫీ, మండల టిడిపి కన్వీనర్ ఎల్వీ రంగనాయకులు, మాజీ జెడ్పిటిసి టిఎన్ నరసింహారావు, మాజీ సర్పంచ్ పోలా గురుమూర్తి, మండల టిడిపి కార్యదర్శి అల్లడి చంద్రశేఖర్, మండల టిడిపి కోశాధికారి క ృషా?రెడ్డి, టిడిపి నాయకులు బాలరాజు, పేరూరు రామనాథ్ రెడ్డి, జంగా పుల్లారెడ్డి, ఎల్ల వత్తుల సర్పంచ్ చంద్రమోహన్, పలువురు అధికారులు, నాయకులు సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రైతులను గోస పుచ్చుకుంటున్న చేతకాని ప్రభుత్వం దిగిపోవాలి





**రైతులకు వెంటనే యూరియా అందించాలని ధర్నా**

**మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి**

**భూపాలపల్లి ఆగస్టు 31 పల్లె వెలుగు ప్రతినిధి:** రైతులకు యూరియా ఇవ్వకుండా గోస పుచ్చుకుంటున్న చేతకాని ప్రభుత్వం దిగిపోవాలని రేగొండ మండల కేంద్రంలో ధర్నా బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి నిర్వహించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ..ఒక వైపు ఎరువుల కోసం యూరియా కోసం రైతన్నలు ఇబ్బందులు పడుతుంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మండి పడ్డారు.నియోజకవర్గం లో యూరియా ఎరువు కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యం లో ఈ సమస్యపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వహిస్తున్న నిర్లక్ష్యాన్ని ఖండిస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టడం జరిగింది.రైతు సమస్యల పట్ల ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విత్తనాలు వేసి పంటలు మొలకెత్తిన దశలో యూరియా అందక రైతన్నలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ,

అసెంబ్లీ సమావేశాల్లో రైతుల సమస్యలే ప్రధాన ఎజెండా గా చర్చ జరపాల్సిన అవసరం ఉంది,కానీ ఆ విషయాన్ని పక్కకు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాజకీయ ప్రయోజనాలే ధ్యేయంగా ముఖ్యమంత్రి పని చేస్తున్నారని,ఆరోపించారు.ఇప్పటికైనా ప్రభుత్వం బెషజాలకు పోకుండా ఎరువులు, యూరియా పై తక్షణమే స్పందించి రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పందిపాడు ఇందిరమ్మ కాలనీలో ఘనంగా వినాయక నిమజ్జనం



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కల్లూరుజి పందిపాడు ఇందిరమ్మ కాలనీలో ఐదవరోజు గణేష్ నిమజ్జన ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈరోజు వినాయక చవితి ఉత్సవాల ముగింపు సందర్భంగా కాలనీ వాసులు వినాయక విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకువెళ్లి కర్నూలులోని కేసీ కెనాల్లో నిమజ్జనం చేశారు. ఈ నిమజ్జన కార్యక్రమానికి కాలనీలోని అన్ని వర్గాల ప్రజలు హాజరయ్యారు.వినాయక నిమజ్జనం సందర్భంగా ఏర్పాటు చేసిన ఊరేగింపులో యువతీ యువకులు, పిల్లలు, పెద్దలు ఉత్సాహంగా పాల్గొన్నారు. డీజే చప్పుళ్లతో ఆటపాటలతో వీధులన్నీ సందడిగా మారాయి. ఈ కార్యక్రమంలో వినాయక నిమజ్జన కమిటీ సభ్యులు రాము, నాగేంద్రుడు, నాగరాజు, అన్వర్ భాష, మౌలాలి, షేక్షావలి, కాశమ్మ, చంద్రశేఖర్ రెడ్డి తో పాటు కాలనీ వాసులందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. వినాయక నిమజ్జనం శాంతియుత వాతావరణంలో, మత సామరస్యాన్ని చాటిచెప్పేలా జరిగింది. ఈ ఉత్సవాలను విజయవంతం చేసిన కమిటీ సభ్యులను, కాలనీ వాసులను పలువురు అభినందించారు

## రానున్న రోజుల్లో వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి - జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే




**భూపాలపల్లి ఆగస్టు 31 పల్లె వెలుగు ప్రతినిధి:** జిల్లా పోలీస్ విభాగంలో సుదీర్ఘకాలంగా సేవలందించి పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీస్ అధికారులను పోలీస్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కిరణ్ ఖరే ఐపీఎస్ రిటైర్ అయిన అధికారులను అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ ..పోలీసు సేవలు అత్యంత కఠినమైనవే. కుటుంబ క్షేమం కన్నా సమాజ క్షేమం కోసం మీరు నిరంతరం శ్రమించి, ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ విధులను విజయవంతంగా నిర్వహించారు. పదవీ విరమణ తర్వాత మీ ఆరోగ్యం పట్ల మరింత శ్రద్ధ వహించాలి. ఇకపై కుటుంబ సభ్యుల అభివ ృద్ధి కోసం సమయాన్ని కేటాయించండి అని సూచించారు.ఈ కార్యక్రమంలో వి.సురేందర్ రెడ్డి ఆర్ఎస్ఐ ఎ. మహేందర్ ఏఎస్ఐ అడవిముత్తారం పోలీస్ స్టేషన్ ఎం.డి. తాజుద్దీన్ ఏఆర్ హెచ్ సి లను ఘనంగా సన్మానించి, వారికి మరియు వారి కుటుంబ సభ్యులకు జ్ఞాపికలను అందజేశారు.కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్,అడ్మిన్ ఆర్ఐ రత్నం,ఆపరేషన్ ఆర్ఐ నగేష్,పోలీస్ సంఘం ప్రతినిధి మర్కాల యాదిరెడ్డి,రిటైర్డ్ సిబ్బంది కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు పాల్గొన్నారు.





## బాలుడి వైద్యానికి ఆర్థిక సహాయం అందజేసిన చైర్మన్ అయిలి మారుతి



**భూపాలపల్లి ఆగస్టు 31 పల్లె వెలుగు ప్రతినిధి:** జిల్లా కేంద్రంలోని 19 వార్డ్ బానోత్ వీదికి చెందిన మహమ్మద్ షఫీ కుమారుడు శ్వాసకోస వ్యాధితో బాధపడుతున్నాడని వారిది నిరుపేద కుటుంబమని మ బాబు వైద్యానికి దాతలు సహకారం అందించాలని వారి తల్లిదండ్రులు కోరగా విషయం తెలుసుకొని. ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి వారి ఇంటికి వెళ్లి వారి బాబు ఆరోగ్యం గురించి తెలుసుకొని వారికి మనోధైర్యం కల్పించి వారికి 3000,వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.అలాగే ఇంకా ఎవరైనా దాతలు ముందుకు వచ్చి ఈ నిరుపేద బాలుడి వైద్యానికి ఆర్థిక సహాయం చేయవలసిందిగా కోరారు.

## ఆకాశంలో వింత గణపతి రూపం లో మేఘాలు



**నాగర్ కర్నూల్ ఆగష్టు 31 పల్లె వెలుగు దినపత్రిక:** ఆకాశంలో అదుతేం కనిపించింది వినాయక చవితి పండుగ సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రజలు ఘనంగా వినాయక ఉత్సవాలు జరుపుకుంటున్న నేపథ్యంలో ఆకాశంలో వినాయకుడు మేఘాల రూపంలో దర్శనం ఇచ్చాడు. ఈ వింతను అదుతేాన్ని ప్రజలు వీక్షించి పరవశించిపోయారు. వినాయకుడు దేశ ప్రజలకు మేఘాల రూపంలో కనిపించడం పట్ల ప్రజలు వినాయకుని కళ్లారా చూసి దర్శనం చేసుకున్నారు. దైవభక్తిని ప్రజలు చాటుకున్నారు. గత కొన్ని రోజుల నుంచి దేశభక్తంగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల ఎక్కడ చూసినా వాగులు వంకలు ఏరులై పారుతున్న సందర్భంలో రైతుల కళ్ళలో ఆనందం అవధులు లేకుండా పోతున్న ఈ సందర్భంలో వినాయక చవితి పండుగ ముందు భారీ వర్షాలు కురవడంతో వినాయక నిమజ్జనానికి ఎక్కడ చూసినా చెరువులు. కుంటలు. వాగులు. ప్రాజెక్టులలో జలకళ సంతరించుకున్నది. ఈ సందర్భంలో ఈ వింత ఆకాశంలో దేవుడు రూపంలో మేఘాలు ప్రజలకు ప్రత్యక్షమయ్యాయి. ఈ అదుతే ఘటన పట్ల దేవుడు ప్రజల్లో ఉన్నాడని స్పష్టంగా బహిర్గతమైంది. దేవుని నమ్మని నాస్తికులకు ఈ ద ృశ్యం చెంపపెట్టు లాగా కనిపించింది.

## రాజాసాబ్ గజరాజ్ యూత్ ఆధ్వర్యంలో రక్తదానం...



**నంద్యాల ప్రతినిధి:: ఆగస్టు 31 (పల్లె వెలుగు)** నంద్యాల పట్టణం రామనాథ్ రెడ్డి నగర్ 36వ వార్డులో గజాసాబ్ గజరాజ్ యూత్ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వైసీపీ నాయకుడు జయప్రకాష్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ ఏపీయూడబ్ల్యూజే ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షుడు చల్లా మధు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. నంద్యాల బ్లడ్ బ్యాంక్ మేనేజర్ అచ్చు పర్యవేక్షణలో యువత రక్తదానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వినాయక చవితి సందర్భంగా రాజాసాబ్ గజరాజ్ యూత్ సభ్యులు ఆదర్శంగా నిలుస్తూ గర్భినీ స్త్రీలకు, తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వారికి రక్తం అవసరత ఉంటుందని అటువంటి వారిని ఆదుకోవడానికి యువత ముందుకు రావడం ఎంతో అభినందనీయం అన్నారు. అలాగే గణేష్ మండపంలో సంస్కృతి సాంప్రదాయాలను పాటిస్తూ ప్రత్యేక హెూమాలను నిర్వహించి అనంతరం సేవాకార్యక్రమాలను చేపట్టడం నేటి యువతకు ఆదర్శం అన్నారు. భవిషత్తులో మరిన్ని సేవాకార్యక్రమాలను చేపట్టాలని వారు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో రాజాసాబ్ గజరాజ్ యూత్ సభ్యులు యూనిస్, కాస వర్ధన్,క ృష?,మహేష్,రాజేష్, దేరంగుల చంద్రశేఖర్, సుమన్, గణేష్, బాలాజి, మధులోహిత్, నల్లగట్ల వంశీ, పవన్ కుమార్, నల్లగట్ల నరేంద్ర, భరత్ మనోజ్ కుమార్, మహేష్, అశోక్, పాల్గొన్నారు.



# తెలంగాణలో స్థానిక సమరానికి సర్వం సిద్ధం..

**రెండో వారంలోనే నోటిఫికేషన్**
**మొదట ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకే ఎన్నికలు**
**బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర?యం**
**సెప్టెంబరు 10 నాటికి తుది ఓటర్ల జాబితా ఖరారు**
**సెప్టెంబరు 30 లోపు ఎన్నికలు పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశం**
**అసెంబ్లీలో బిల్లుల ఆమోదం..**
**త్వరలో జీవో జారీ**

**నాగర్ కర్నూల్ ఆగస్టు 31 పల్లె వెలుగు దినపత్రిక:** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రంగం సిద్ధమవుతోంది. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో ప్రభుత్వం ఏర్పాట్లను వేగవంతం చేసింది. సెప్టెంబరు రెండో వారంలోనే ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 5.984 ఎంపీటీసీ స్థానాలకు 535 జడ్పిటిసి స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం కసరపప్పు పూర్తి చేసినట్టు తెలుస్తుంది. అయితే, ఎన్నికలను రెండు దశల్లో నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ముందుగా ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించి అనంతరం పంచాయతీ ఎన్నికలకు వెళ్లాలని భావిస్తున్నట్లు సమాచారం. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వం గట్టి పట్టుదలతో ఉంది. ఇందుకు సంబంధించిన రెండు కీలక బిల్లులను అసెంబ్లీలో ఆమోదించిన తర్వాత, సోమ లేదా మంగళవారం నాటికి జీవో జారీ చేయనుంది. ప్రభుత్వం రిజర్వేషన్ల ప్రక్రియను పూర్తి చేస్తే, బీసీ స్థానాల కేటాయింపునకు తమకు వారం రోజుల సమయం అవసరమని రాష్ట్ర ఎన్నికల సంఘం (ఈసీ) ప్రభుత్వానికి తెలియజేసినట్లు తెలిసింది. సెప్టెంబరు 30 లోపు ఎన్నికల ప్రక్రియను ముగించాలని హైకోర్టు ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. మరోవైపు, ఎన్నికల సంఘం కూడా తన పనిని ముమ్మరం చేసింది. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి తుది ఓటర్ల జాబితాను సెప్టెంబరు 10 నాటికి ప్రకటించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఇప్పటికే నోటిఫికేషన్ విడుదల చేశారు. దీని ప్రకారం, సెప్టెంబరు 6న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రదర్శించి, 8వ తేదీన రాజకీయ పార్టీలతో సమావేశమై అభ్యంతరాలను స్వీకరిస్తారు. అనంతరం అన్ని పరిశీలనల తర్వాత 10న తుది జాబితాను ప్రకటిస్తారు. రిజర్వేషన్ల ఖరారు, ఎన్నికల నిర్వహణ విషయంలో ఎలాంటి న్యాయపరమైన చిక్కులు రాకుండా ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంటోంది. అడ్వొకేట్ జనరల్‌తో చర్చించిన తర్వాతే 2018 పంచాయతీరాజ్ చట్టానికి సవరణలు చేసినట్లు మంత్రులు వెల్లడించారు. ఒకవేళ ఎవరైనా కోర్టుకు వెళ్లినా, తీర్పునకు లోబడే నడుచుకుంటామని వారు స్పష్టం చేశారు. ఏడాదిన్నరగా పాలక మండళ్లు లేకపోవడంతో నిలిచిపోయిన 15వ ఆర్థిక సంఘం నిధులను తిరిగి పొందేందుకు ఈ ఎన్నికలు కీలకం కానున్నాయి








## రైతులకు సరిపడా యూరియా అందించాలి

**పిఎసిఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి**



**భూపాలపల్లి ఆగస్టు 31 పల్లె వెలుగు ప్రతినిధి:** రాష్ట్రంలో,జిల్లాలో యూరియా లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియా అందించాలని గణపురం(ము) సోసైటీ మాజీ చైర్మన్, గండ్ర యువసేన ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు పోరెడ్డి పూర?చంద్రారెడ్డి అన్నారు.రైతులకు కనీసం యూరియా అందించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతులను అనేక ఇబ్బందులను గురించేస్తుందని, రైతుబంధు, రుణమాఫీ, రైతులకు గిట్టుబాటు ధర విషయంలో మాట తప్పిందని కనీసం రైతులకు వరద నష్టం జరిగిన పట్టించుకోలేదని, యూరియా కూడా ఇవ్వని పరిస్థితికి కారణం వహించి, ఇప్పటికైనా ప్రభుత్వం భాధ్యత తీసుకొని యూరియా అందించాలని కోరారు.ఇ విషయంలో స్థానిక జిల్లా మంత్రి,జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ జిల్లా యంత్రాంగం, మార్క్ ఫెడ్, అధికారులు స్పందించి సరఫరా వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం

**వెల్దండ మండల బిజెపి అధ్యక్షుడు : కురుమిద్దెయాదగిరి**



**నాగర్ కర్నూల్ ఆగస్టు 31 (పల్లె వెలుగు దినపత్రిక):** నాగర్ కర్నూల్ జిల్లా, వెల్దండ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నేత రాహూల్ గాంధీ దిష్టి బొమ్మ దగ్ధం...కాంగ్రెస్ పార్టీ అధినేత రాహూల్ గాంధీ గారు, మన ప్రియతమ మహానేత, భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి మాత ృమూర్తి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం జరిగింది. 100 సంవత్సరాల చరిత్ర అని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ, ఇదేనా నీకు కాంగ్రెస్ పార్టీ నేర్పిన సంస్క ృతి? ఇదేనా మీ సంప్రదాయం!?భారత దేశంలోనే ఉన్నావా!? ఉంటే దిగజారుడు రాజకీయాలు చేయటం ఏమిటీ? నేరుగా మోదీ గారిని ఎదుర్కోలేక భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి మాత ృమూర్తి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మీరు వెంటనే భారత దేశంలోనీ మాత ృమూర్తులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ.. రాహూల్ గాంధీ దిష్టి బొమ్మ దగ్ధం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజేపి మండల అధ్యక్షులు కురిమిద్ది యాదగిరి మండల ఇన్చార్జి బోడ నరసింహ సింగల్ విండో వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు శ్రీనివాస చారి, జంగయ్య, యాదవ్, గుద్దేటి రామస్వామి, సీనియర్ నాయకులు చక్రవర్తి గౌడ్, పరమేష్, మట్ట జూలూరి, బాలస్వామి, కంఠ శివప్రసాద్, సుబ్బయ్య గౌడ్, సురేష్ రెడ్డి, పరమేష్, అనిల్, శ్రీశైలం, సైదులు, ఈశ్వర్, సాయి, రాజు, కంఠం బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కడ్తాల్ పోలీసు హెడ్ కానిస్టేబుల్ దశరథం పదవి విరమణ సందర్భంగా ఘన సత్కారం



**మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహా రెడ్డి**

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఆగష్టు 31 (పల్లె వెలుగు దినపత్రిక):** కల్వకుర్తి నియోజకవర్గంకడ్తాల్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న పోలీసు హెడ్ కానిస్టేబుల్ శ్రీ దశరథం గారు ఆదివారం పదవి విరమణ సందరరేగా ఘన సత్కారం జరిగింది. ఈ సందరరేగా స్థానిక మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి(%చీ% రెడ్డి) ఇతర నేతలతో కలిసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందరరేగా గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు ఆయన సేవలను కొనియాడారు.మాజీ సర్పంచ్ మాట్లాడుతూ దశరథం గారి పోలీస్ సేవలను ప్రశంసించారు. 2016 సంవత్సరంలో కడ్తాల్ మండలం ఏర్పాటు నుండి పదవీ విరమణ వరకు కడ్తాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో, విధుల నిర్వహణలో ఆయన నిష‘, నిబద్ధత, సమయపాలన ప్రజలకు ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు.దశరథం గారి ప్రజాభిమానాన్ని గెలుచుకున్న విధానం, నేర నివారణలో ఆయన పాత్రను కొనియాడారు.అందరితో కలుపుగోలుతనం,నేటి తరానికి ఆదర్శప్రాయమని అన్నారు. కడ్తాల్ పోలీస్ స్టేషన్ నిర్మాణంలో,కరోనా సమయంలో,గ్రామాల పండుగల ఉత్సవాలలో ఆయన తోడ్పాటు వెలకట్టలేనిదని అన్నారు.పోలీసు శాఖలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలుస్తాయని,తదుపరి జీవితంలో ఆయురారోగ్యాలతో ఉండాలని పదవీవిరమణ శుభాకాంక్షలు తెలియజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ సిహెచ్ గంగాధర్,ఎస్సైలు బిఎస్ఎస్ వరప్రసాద్, చంద్రశేఖర్,ఏఎస్ఐ బాల్ రెడ్డి, నాయకులు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లాయక్ అలీ,సిద్ధిగారి వెంకటేష్, కొప్పు క ృష?,గూడెపు మహేష్, కంబాల అంజి, సిద్ది గారి సురేష్,కరుణాకర్,రాఘవ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ అభివృద్ధికి ఠాగూర్ బాలాజీ సింగ్ 25వేల విరాళం...



**నాగర్ కర్నూల్ జిల్లా ఆగష్టు 31 (పల్లె వెలుగు దినపత్రిక):** నాగర్ కర్నూల్ జిల్లాచారకొండ మండలం జేపల్లి గ్రామంలో శ్రీరేణుక ఎల్లమ్మ దేవాలయ పునర్నిర్మాణం మరియు విగ్రహ ప్రతిష్ట

అభివ ృద్ధికి రాష్ట్ర పొల్యూషన్ బోర్డుసభ్యులు,జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్ గారు 25వేల విరాళం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, నాయకులు గ్రామ ప్రజలుతదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీలో చేరిక



**నాగర్ కర్నూల్, ఆగష్టు 31 (పల్లెవెలుగు దినపత్రిక):** కల్వకుర్తి నియోజకవర్గం లోని వెల్దండ మండలం రాచూరు గ్రామానికి చెందిన బండ శ్రీశైలం,గ్రామ సీనియర్ నాయకులు సురేష్ రెడ్డి గారి ఆధ్వర్యంలో మండల ఇన్చార్జి బోడ నరసింహ నాయకత్వంలో మండలాధ్యక్షులు యాదగిరి, నాగర్ కర్నూల్ జిల్లా కౌన్సిల్ సభ్యులు శ్రీనివాస్ చారి సీనియర్ నాయకులు జంగయ్య యాదవ్,బాలస్వామి,పరమేష్, పబ్బుచక్రవర్తి,రామస్వామి,రవి.పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో మరణించిన స్నేహితుడి కుటుంబానికి భరోసా



**కల్వకుర్తి ఆగస్టు 31(పల్లె వెలుగు దినపత్రిక)** కల్వకుర్తిమండలం తాండ్ర గ్రామానికి చెందిన ఇటీవల మరణించిన లస్కర్ శ్రీనివాస్ కుటుంబానికి 2004-05 విద్యా సంవత్సరానికి చెందిన తోటి పదవ తరగతి విద్యార్థులు స్పందించి 60 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు. మ ృతుని భార్య పిల్లలను అన్ని ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తోటి విద్యార్థులు బండి. సుదర్శన్, ఎట్టి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడిలో పంతుల కొరత అనే శీర్షికకు స్పందించిన విద్యాధికారులకు వందనం

**వెల్దండ 31 పల్లె వెలుగు దినపత్రిక :** నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండల పరిధిలోని అజిలాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత అనే శీర్షికపై, వివిధన్యూస్ పేపర్లలోవార్త కథనాలపై మండల విద్యాధికారి చంద్రుడు గారు స్పందిస్తూ జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు అమ్రాబాద్ మండల హైస్కూల్ ఉర్దూ మీడియం నుండి భాస్కర్ రావు స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్, వెల్దండ మండల ఉన్నత పాఠశాల నుండి అశోక్ స్కూల్ అసిస్టెంట్ బయోసైన్స్ మరియు సాజీదా స్కూల్ అసిస్టెంట్ హిందీ అజిలాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలకు కేటాయించడం జరిగిందని విద్యాధికారి చంద్రుడు పత్రికా ప్రకటనలో తెలియజేశారు.



## పోచమ్మ తండా యూత్ లడ్డు వేలం రూ .55 వేలు.. ధూంధాం గా గణపతి నిమజ్జనం.

**వెల్దండ ఆగష్టు 31 (పల్లె వెలుగు దినపత్రిక):** వెల్దండ మండల పరిధిలోని సిలోని బండ తాండ జీపీ పోచమ్మ తండా లో పోచమ్మ తండా సంజీవ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాధుని నిమజ్జనం ఆదివారం ధూమ్ ధామ్ గా నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అనంతరం ఉట్లు కొట్టారు. లడ్డు వేలంపాట నిర్వహించగా రాట్లవత్ హంక దంపతులు, సాయితేజ దంపతులు రూ. 51 వేలకు లడ్లు దక్కించుకోగా , గణపయ్య మెడలో ఉన్న టవాలు ను హిర్యా దంపతులు వేలం పాటలో రూ.3500 వేల కు దక్కించుకున్నారు... ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అలీ, కడురం ,శంకర్, రాము యూత్ మెంబర్స్ అజిత్ కుమార్, రవి, గోపి, వల్య, లాలు, కిషన్, రాము, కుమార్, రమేష్, సీతారాం, లక్ష్మణ్ ప్రజలు పాల్గొన్నారు.

# గణనాధుడి ఆశీస్సులు అందరికీ ఉండాలి.











## భవనాశి జ్యూవెలరీ ఆధ్వర్యంలో ప్రసాద వితరణ.

**నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 01 . పల్లె వెలుగు ):** నంద్యాల ప్రజలందరి కి గణనాధుడు ఆసీసులు కలగాలని భవనాశి జ్యూవెలరీ అధినేత నాగమహేశ్ పేర్కొన్నారు.గణేష్ నిమజ్జనం సందరరేగా భవనాశి జ్యూవెలరీ దుకాణం వద్ద భక్తులకు ప్రసాద వితరణ చేశారు.ఈ సందరరేగా మున్సిపల్ వైస్ ఛైర్మన్ గంగిశెట్టి శ్రీధర్,భవనాశి నాగ మహేష్ మాట్లాడుతూ గత మూడేళ్లుగా గణేష్ నిమజ్జనం సందరరేగా భక్తులకు ప్రసాద వితరణ చేస్తున్నట్టు తెలిపారు.వినాయక చవితి పండుగను కుల మతాలకు అతీతంగా ఘనంగా చేశారన్నారు.భక్తి శ్రద్ధలతో అయిదు రోజులు విఘ్నేశ్వర స్వామికి పూజలు నిర్వహించాలన్నారు.పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో భక్తులు ఎంతో విశ్వాసంతో ప్రతి రోజు పూజలు చేశారన్నారు.నిమజ్జనం ప్రశాంతంగా జరుగుతుం దని,చిన్నారుల కేరింతలతో నిమజ్జనం జరుగుతుందని అన్నారు.ప్రసాద వితరణలో మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి,తెలుగుదేశం యువనాయకులు ఎన్. ఎం.డి.ఫిరోజ్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బిల్లు ఆమోదం పట్ల హర్షం



**భూపాలపల్లి ఆగస్టు 31** : అసెంబ్లీలో రిజర్వేషన్ల కాప్ ఎత్తివేస్తూ బిసి లకు 42శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేసినందుకు బిల్లు ఆమోదించిన సందర్భంగా జయశంకర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ జోడు ప్రదీప్ ముదిరాజ్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం 50 శాతం పరిమితి రిజర్వేషన్లు అమలు చేసి బీసీలకు అన్యాయం చేశారని.కామారెడ్డి డిక్లరేషన్ లో లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఎలక్షన్ సందర్భంగా ఇచ్చిన వాగ్దానం నెరవేరుస్తున్నందుకు, అమలు పిలుస్తున్నాందుకు క ృతజ్ఞతలు తెలిపారు.ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే లోక్ సభ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ,భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు,డిసిసిఅధ్యక్షులు అయిత ప్రకాష్ రెడ్డి లకు ధన్యవాదాలు తెలుపుతూ బిసి సమాజం తరపున హర్షం వ్యక్తం చేశారు.

## ప్రధానిపై అనుచిత వ్యాఖ్యల పట్ల బిజెపి ఆధ్వర్యంలో దిష్టిబొమ్మల దహనం.

భారత ప్రధాని మోదీ, అతని తల్లి హీరాబెన్ పై బీహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఆదివారం కేసముద్రం బిజెపి మండల అధ్యక్షుడు ఉప్పునూతుల రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ, తేజశ్వి యాదవ్ ల దిష్టి బొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు ఉప్పునూతుల రమేష్ మాట్లాడుతూ దర్భంగాలో 'ఓటర్ అధికార్ యాత్ర' సందర్భంగా విపక్ష పార్టీల బహిరంగ సభ వేదిక పై నుండి ప్రధాని మోడీ, దివంగత తల్లిపై కాంగ్రెస్ నాయకులు చేసిన అభ్యంతరకరమైన, అనుచిత వ్యాఖ్యలను బీజేపి కేసముద్రం మండల శాఖ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. మండల ప్రధాన కార్యదర్శి బోగోజు నాగేశ్వరాచారి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ, ఆయన దివంగత తల్లి హీరాబెన్ మోడీపై ఉపయోగించిన అగౌరవ భాష అత్యంత అనుచితమైనదని, ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయడం ద్వారా కాంగ్రెస్ నాయకత్వం భారత దేశ మహిళల, ప్రజల భావోద్వేగాలను కించపరచే విధంగా దెబ్బతీస్తోందని తీవ్రంగా విమర్శించారు. రాహుల్ గాంధీ, తేజశ్వి యాదవ్ లు దేశ ప్రజలకు, మాత ృమూర్తుల తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా కోశాధికారి ఓలం శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి రామడుగు వెంకటాచారి, మండల ఉపాధ్యక్షులు నాగనబోయిన చంద్రకళ, చెలగోల వెంకటేష్, మండల నాయకులు బొల్లోజు వీరన్న, సింగంశెట్టి మధుకర్, పూర?కంటి భాస్కర్, మల్యాల రాములు, వాంకుడోత్ నరేష్, బెజ్జం యాకాంబ్రం, పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రములో బిజెపి ఆధ్వర్యంలో...రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ దహనం...



**నాగర్ కర్నూల్ జిల్లా ఆగష్టు 31 పల్లె వెలుగు దినపత్రిక:** భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి మాత ృమూర్తి పై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తు, వెంటనే క్షమాపణ చెప్పాలని నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తా దగ్గర బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి దిలీపాచారి గారి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ గారి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దిలీపాచారి గారు రావడం జరిగిందిబి వారితోపాటు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేందర్ గౌడ్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు అతినారపు తిరుపతయ్య గారు, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజవర్ధన్ రెడ్డి గారు, సీనియర్ నాయకులు జిల్లా ఎన్నికల కన్వీనర్ బూసిరెడ్డి సుధాకర్ రెడ్డి గారు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ శ్రీశైలం గారు, నాగర్ కర్నూల్ టౌన్ అధ్యక్షులు చెవ్వ ప్రమోద్ గారు, మాజీ టౌన్ అధ్యక్షుడు ఎలిమే రాము గారు, యువమోర్చా జిల్లా కార్యదర్శి దన్నోజు నరేష్ చారి గారు, టౌన్ జర్నల్ సెక్రెటరీలు జగదీశ్వర్ రెడ్డి, వారది శ్రీను, దళిత మోర్చా అధ్యక్షులు పెద్దబాబు, బిజెపి సీనియర్ నాయకులు వెంకట రాములు, యాదగిరి, ఆఫీస్ సెక్రటరీ చందు,మీడియా కన్వీనర్ భీమేష్ రెడ్డి, యాదగిరిరావు, మేరే ఆంజనేయులు, బాలరాజ్, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు...

# ఎస్సీ సంక్షేమ సంఘాన్ని బలోపేతం చేద్దాం.





## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుంజిపల్లి నర్సింగ్.

**మంచిర్యాల బ్యూరో ఆగస్టు 31, పల్లె వెలుగు** ఆదివారం రోజున శ్రీరాంపూర్ 6 గుడిసెలు ఏరియా స్కూల్ లో సంక్షేమ సంఘం ముఖ్య నాయకుల సమావేశం నియోజకవర్గ అధ్యక్షులు గుమ్మడి శ్రీనివాస్, యూత్ జిల్లా అధ్యక్షులు బింగి సదానందం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా %ాజ% సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె నర్సింగ్ పాల్గొని ప్రసంగిస్తూ.... జిల్లాలోని అన్ని ఏరియాలలో ఎస్సీ సంక్షేమ సంఘం కమిటీలు వేస్తూ సంఘని మరింత బలోపేతం చేయాలని వారు పిలుపునిచ్చారు. రోజు రోజు కేంద్రంలోని మతోన్మాద బిజెపి ప్రభుత్వం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని మార్చాలనే కుట్రలు చేస్తుంది. వారి కుట్రలను, కుతంత్రాలను కుకిటివేళ్ళతో పెకిలించేందుకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వాదులు సిద్ధం కావాలని తెలియజేశారు. ఈ సమావేశం సందర్భంగా సంఘం నిర్మాణం బలోపేతం కోసం జిల్లా వ్యాప్తంగా కమిటీలను నియమిస్తున్నాము అన్నారు. అందులో భాగంగానే విద్యార్థి యువజన ప్రజా ఉద్యమాలలో కీలక పాత్ర పోషించి అంబేద్కర్ సిద్ధాంతం ఆశయవాదిగా నేటికీ ఉద్యమాలలో చురుకుగా పాల్గొంటున్న శ్రీరాంపూర్ ప్రాంతంలోని ఆర్ కె 6 సాయి నగరు కు చెందిన మామిడి నాగరాజు ను జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఈ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వారికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె నర్సింగ్ కండువాకప్పి నియామక పత్రాన్ని మామిడి నాగరాజుకు అందించారు. అలాగే విద్యార్థి సంఘంలో పనిచేసి సామాజిక సేవ భావంతో ఎన్నో సామాజిక ప్రజా ఉద్యమాలలో కీలకపాత్ర పోషించిన శ్రీరాంపూర్ బస్టాండ్ వాటర్ ట్యాంక్ ఏరియా కు చెందిన కాల్వ సురేష్ ను నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా ప్రకటించారు.ఈ కార్యక్రమంలో %ాజ% సంక్షేమ సంఘం నస్పూర్ మున్సిపాలిటీ పరిధి అధ్యక్షులు పార్వతల్లి సారయ్య, ఏరియా అధ్యక్షులు పుట్ట రవి నాయకులు పి కుమార్, బి శంకర్, డి. వెంకన్న, ఇన్చార్జి కొటం క ృష్ణ దొంత మురళి శ్యామల్, మహిళ నాయకురాలు వేముల మల్లమ్మ ,కొటం లక్ష్మి, సుభాసి కమలమ్మ, తదితరులు పాల్గొన్నారు.





## భారతీయ జనతా పార్టీలో చేరికలు



**నాగర్ కర్నూల్ జిల్లా , ఆగష్టు 31 పల్లె వెలుగు దినపత్రిక:** అచ్చంపేటనియోజకవర్గం :ఉప్పునుంతల మండల పరిధి లోని రాయిచెడు గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు సంబంధించినా కార్యకర్తలు అచ్చంపేట మాజీ శాసన సభ్యులు డా..గువ్వల బాలరాజు గారి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది.వారికీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో అచ్చంపేట గడ్డపై భారతీయ జనతా పార్టీ జెండా ఎగరాబోతుంది కావున ప్రతి ఒక్కరు కూడా పార్టీ కోసం కష్టపడాలి ఎల్లప్పుడూ మీకు తోడుగా నేనుంటా అని భరోసా ఇవ్వడం జరిగింది.

**పార్టీలో చేరిన వారు :** ఇంజమూరి తిరుపతి, ఎత్తపు మధు, సొంట తిరుపతయ్య, చందన్ సింగ్, అభిషేక్ సింగ్ ,జూలూరి మహేష్,గొడుగు అశోక్, బాలరాజు, నాగరాజు, విగ్నేశ్వర్, కృష్ణ చింటూ, సొంట బాలు యాదవ్ మరియు తదితరులు పార్టీలో చేరడం జరిగింది.ఈ కార్యక్రమానికి గ్రామ అధ్యక్షులు సొంట రవి,శ్రీకాంత్ సింగ్, ఆనంద్, మండల ప్రధాన కార్యదర్శి మొగిలి అంజి, జగదీశ్ యాదవ్, దామెర్ల రవి, దుర్గ సింగ్, దామెర్ల చంద్రమౌళి,సంజయ్, జజాల అంజి,శ్రీను,మల్లేష్, రాము,కొట్ర అంజి,అనిల్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో ఇద్దరు మృతురాల కుటుంబాలకు ఆర్థిక సహాయం:



**కల్వకుర్తి ఆగస్టు 31(పల్లె వెలుగు దినపత్రిక)** ఆదివారం కల్వకుర్తి నియోజకవర్గం, కల్వకుర్తి మండలంలోని జిల్లెళ్ళ గ్రామానికి చెందిన ఇద్దరు నాప రాములమ్మ గారు మరియు చిక్కండ పద్మ గారు అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయాన్ని జిల్లెళ్ళ గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు %ెద% మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గారు ఇద్దరు మ ృతురాల కుటుంబాలకు తక్షణ ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంఘం మండల అధ్యక్షులు ఎముక జంగయ్య, మాజీ ఉప సర్పంచ్ %ెద%గౌడ సంఘం అధ్యక్షుడు పీ. పండు గౌడ్, మాజీ వార్డ్ మెంబర్ సి. ఆంజనేయులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్యాల రమేష్, స్కూల్ కమిటీ మాజీ చైర్మన్ జి. ఆనంద్, నరేష్, విష?,మల్లయ్య, వెంకటయ్య,సి .ఆంజనేయులు, యాదయ్య, ఈదమయ్య , స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## రాయల్ ఫోర్ట్ కల్చర్అసోసియేషన్ కాలనీలో కీసర సీఐ ఆంజనేయులు చేతుల మీదుగా అన్నప్రసాద వితారణ.



**ఆగస్ట్ 31 పల్లె వెలుగు దినపత్రిక** కీసర మండలం, నాగారం మున్సిపల్ సమీపంలో ఉన్నా రాంపల్లి ఒకటో వార్డు రాయల్ ఫోర్ట్ కల్చర్ అసోసియేషన్ కాలనీలో వినాయకచవితి 5వ రోజు సందర్భంగా రాయల్ ఫోర్ట్ కల్చర్ అసోసియేషన్ కమిటీ హాల్లో మధ్యాహ్నం అన్నప్రసాద కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి కీసర సీఐ ఆంజనేయులు, ఎస్సై హరిప్రసాద్, లక్ష్మణ్ ఆహ్వానించి సాలువాతో సత్కరించారు. అనంతరం తమ చేతులు మీదుగా భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఈ దైవ కార్యక్రమానికి ముఖ్యముగా డాక్టర్ ప్రదీప్ తమకు ఆహ్వానించినందుకు కమిటీ వాసులకు, కాలనీ వాసులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయల్ ఫోర్ట్ కల్చర్ అసోసియేషన్ కాలనీ మెంబర్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి, ప్రెసిడెంట్ ప్రవీణ్ రాజు, జనరల్ సెక్రెటరీ డాక్టర్ పరమేశ్వర్, స్పోర్ట్స్ కల్చర్ సెక్రటరీ డాక్టర్ ప్రదీప్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గణేష్ కమిటీ ఇంచార్జ్ సురేష్, జయప్రకాష్ శర్మ , ట్రెజరర్ నాగార్జున రెడ్డి, సెక్రటరీ రామక ృష్ణ చారి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ప్రసన్నకుమార్, ఎస్ దినేష్ కుమార్, మహేందర్ రెడ్డి, కిషోర్, నాగేంద్ర రెడ్డి, చంద్రశేఖర్, చంద్రారెడ్డి, మహిళలు, కాలనీవాసులు, పాల్గొన్నారు.



## వందే భారత్ ట్రైన్ మంచిర్యాలలో ఆగడం పట్ల హర్ష వ్యక్తం చేసిన ఎస్సీ సంక్షేమ సంఘం నాయకులు.



**మంచిర్యాల బ్యూరో ఆగస్టు 31, పల్లె వెలుగు** వందేభారత్ ట్రైన్ మంచిర్యాల రైల్వే స్టేషన్ లో ఆపడం పట్ల ఎస్సీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుంజిపల్లి నర్సింగ్, పలువురు జిల్లా నాయకులు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....

పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీక ృష్ణ చొరవతో వందే భారత ట్రైను మంచిర్యాలలో నిలపడానికి క ృషి చేసినందుకు వారికి ప్రత్యేక క ృతజ్ఞతలు తెలియజేశారు. నాయకులే కాకుండా జిల్లా వాసులు కూడా వారి క ృషి పట్ల ఆనందం వ్యక్తం చేశారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో ఎలాంటి సమస్యలు ఉన్న దగ్గరుండి పరిష్కరిస్తున్న ఎంపీ వంశీక ృష్ణ? వారి తాతగారైన కాక వెంకటస్వామి%అఆ% గుర్తు చేస్తూ, వారి బాటలో పయనిస్తున్నారని పలువురు అభినందిస్తున్నారు. వందే భారత్ ట్రైన్ మంచిర్యాలలో ఆపడం వలన చుట్టుప్రక్కల ప్రజలకు ప్రయాణం చాలా సులభదాయకమవుతుందని, అదేవిధంగా మంచిర్యాల వ్యాపారస్తులకు నిత్యం హైదరాబాద్ వెళ్లి రావడానికి ఈ యొక్క ట్రైన్ సౌకర్యం ఎంతో మేలు చేస్తుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ సంఘం యూత్ జిల్లా అధ్యక్షులు బింగి సదానందం, జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి నాగరాజు, నియోజకవర్గ అధ్యక్షులు గుమ్మడి శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణితోనే అందని యూరియా.?.

### ఆదివాసి కాంగ్రెస్ నిర్మల్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద నాయక్..



**ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 31, పల్లె వెలుగు** కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం ధోరణి కారణంగా రాష్ట్రంలో ప్రస్తుతం యూరియా కొరత ఏర్పడిందని ఆదివాసి కాంగ్రెస్ నిర్మల్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద నాయక్ అన్నారు. ఆదివారం వారు మీడియాతో మాట్లాడుతూ..... రాష్ట్రానికి రావాల్సిన యూరియా సరఫరా చేయడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. బిఆర్ఎస్ నాయకులు కేంద్ర అసమర్థను ప్రశ్నించకుండా రైతులను రెచ్చగొట్టేలా బిజెపితో కుమ్మక్కై అవగాహన లేకుండా కాంగ్రెస్ పార్టీని నిందించడం సరైంది కాదన్నారు. కేంద్రం వైఫల్యాన్ని రాష్ట్రంపై వేయడం సరికాదన్నారు కేంద్రం రాష్ట్రానికి సరిపడా యూరియా పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కేంద్ర ప్రభుత్వంపై పలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.

## వందే భారత్ ట్రైన్ మంచిర్యాలలో ఆగడం పట్ల హర్ష వ్యక్తం చేసిన పలు సంఘ నాయకులు.

### బహుజన విద్యార్థి సమాఖ్య (టీ. బి.ఎస్.ఎఫ్), ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, యూత్ కాంగ్రెస్.



**మంచిర్యాల బ్యూరో ఆగస్టు 31, పల్లె వెలుగు** వందేభారత్ ట్రైన్ మంచిర్యాల రైల్వేస్టేషన్ లో హాల్టింగ్ పట్ల హర్ష%ెర% వ్యక్తం చేసిన బహుజన విద్యార్థి సమాఖ్య (టీబీఎస్ఎఫ్) జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సాయికుమార్, ప్రధాన కార్యదర్శి తోకల సురేష్ యాదవ్,ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం శ్రీరాంపూర్ అధ్యక్షులు జిల్లి సతీష్ లు, మాట్లాడుతూ..... పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీక ృష్ణ చొరవతో వందే భారత ట్రైను మంచిర్యాలలో నిలపడానికి క ృషి చేసినందుకు వారికి ప్రత్యేక క ృతజ్ఞతలు తెలియజేశారు. నాయకులే కాకుండా జిల్లా వాసులు కూడా వారి క ృషి పట్ల ఆనందం వ్యక్తం చేశారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో ఎలాంటి సమస్యలు ఉన్న దగ్గరుండి పరిష్కరిస్తున్న ఎంపీ వంశీక ృష్ణ? వారి తాతగారైన కాక వెంకటస్వామి బాటలో పయనిస్తున్నారని పలువురు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మంచిర్యాల నాయకులు మారుతీ, %ాజ% సోషల్ మీడియా మంచిర్యాల జిల్లా కోఆర్డినేటర్ కె తిరుపతి,కాంగ్రెస్ నాయకులు ఇండ్ల కిరణ్, అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి మామిడి నాగరాజు, కార్యదర్శులు స్వామి, శ్రీనివాస్, పాషా,యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, సంపత్, రమేష్, వంశీ, అజయ్, లచ్చన,శివ కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం చేసిన ఓటు ఓటు చోర్ గద్ది చోడ్ పార్టీ ధర్నా




హైదరాబాద్ పల్లె వెలుగు 31: తెలంగాణ ప్రదేశ్ గాంధీ భవన్ లో కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా అధ్యక్షురాలు ఆల్కలాంబ గారి ఆదేశాల మేరకు తెలంగాణ టీపీసీసీ అధ్యక్షులు మరియు శాసనమండలి సభ్యులు మహేష్ కుమార్ ఆదేశాలతో తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ సభ్యులు ఓటు చోర్ గద్ది చోడ్ అనే ధర్నా కార్యక్రమం కి పిలుపునిస్తు తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి మొగలి సునీత రావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.. ఈ ఓటు చోర్ గద్ది చోడ్ కార్యక్రమాని పిలుపునిచ్చిన నేపద్యం లో తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చింతల నిర్మల రెడ్డి మరియు ముఖ్య మహిళ నాయకురాలను అడుగు అడుగున అడ్డుకొని హౌస్ అరెస్ట్ లు చేయడం జరిగింది.. ఈ సందరరేగా నిర్మల మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం చేసిన ఓటు చోర్ లో భాగంగా ఎక్కడ వాళ్ళ భాగవతం బయట పడుతుందో అని అడుగు అడుగున మహిళలని అడ్డుకోవటం ఎంత వరకు కరెక్ట్ అని అన్నారు.. మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పై ప్రజలు ఆదరిస్తున్న ప్రశంసలను అలాగే అభివ ృధి నీ చూసి ఓర్వలేక ఇలాంటి తప్పుడు కేసులు పెట్టి మహిళలను అడ్డుకోవడం ఎంత వరకు సమన్యాయమని కేంద్ర ప్రభుత్వాన్ని ఈ సందరరేగా ప్రశ్నిస్తున్నాను.. మీరు ఎలాంటి కేసులు అయిన పెట్టుకోండి.మీ తప్పుడు కేసులకి భయపడేది లేదు అని తప్పించుకొని ఓటు చోర్ గద్ది చోడ్ కార్యక్రమానీ గాంధీ భవన్ లో కేంద్ర ప్రభుత్వం కి వ్యతిరేకంగా నిరసన తమ తెలియ జేసి మోడీ , దిష్టి బొమ్మ దగ్ధం చేసి తెలంగాణ రాష్ట్ర మహిళ నాయకురాల అంటే ఏంటో కేంద్ర ప్రభుత్వం కి తెలియజేసాము.. ఈ ధర్నా కార్యక్రమం కి భయపడకుండా ఎదురు నిలబడి తమ మద్దతును తెలిపి సహరించిన తెలంగాణ రాష్ట్ర నలు మూలాల నుంచి వచ్చి తమ సంఘీభావాన్ని తెలియజేసిన ప్రతి ఒక్కరికీ హ ృదయ పూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నాను..

## రేగడ గూడూరులో లడ్డూప్రసాదం వేలంపాట రు.1,06,000



వెలుగోడు, ఆగస్టు 31 పల్లె వెలుగు వెలుగోడు వేడుక రేగడ గూడూరు గ్రామంలో వినాయకుడి నిమజ్జనోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. మండపాలలో ప్రతిషి'ంచిన గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఊరేగింపుగా గ్రామ ప్రధాన వీధుల గుండ నిమజ్జన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా లింగయ్య స్వామి ఆలయం వద్ద నిర్వహించిన లడ్డూ ప్రసాదం వేలంపాట హర్షాతిరేకంగా జరిగింది. ఈ వేలంలో బుడ్డా పవన్ రెడ్డి అత్యధికంగా రూ. 1,06,000 (లక్ష ఆరు వేల రూపాయలు) పలికి లడ్డూ ప్రసాదాన్ని స్వంతం చేసుకున్నారు.లింగమయ్య స్వామి దేవాలయ కమిటీ యువత ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ వేలం వెలుగోడు మండలంలో ఇప్పటివరకు నిర్వహించిన వేలంపాటల్లోనే అత్యధికంగా నిలవడం విశేషం.

## ఇంత చిన్న వయస్సులో అందరినీ వదిలి ఎలా వెళ్లావురా?: నారా లోకేశ్

తెలుగుదేశం పార్టీలో విషాదం నెలకొంది. పర్చూరు నియోజకవర్గానికి చెందిన టీడీపీ యువ నేత, నియోజకవర్గ తెలుగు ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షుడు వేంపరాల జితేంద్ర పవన్ కుమార్ గుండెపోటుతో అకాల మరణం చెందారు. ఆయన మ ృతి పట్ల ఏపీ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జితేంద్రకు హృదయపూర్వక నివాళులు అర్పిస్తూ భావోద్వేగభరితమైన ప్రకటన విడుదల చేశారు. "తెలుగుదేశం పార్టీ అంటే ప్రాణం పెడతావు. టీడీపీ జెండా పట్టుకుని సైనికుడిలా ముందుండి నడిచావు. ఇంత చిన్న వయస్సులో అందరినీ వదిలి ఎలా వెళ్లావురా? పర్చూరు నియోజకవర్గ తెలుగు ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షుడిగా నీ పోరాటం.. పార్టీ నాయకులు చెబుతుంటే ఎంత గొప్ప పసుపు సైనికుడిని కోల్పోయామో అర్థమవుతోంది. %షవ ఎఱంం వేంపరాల జితేంద్ర పవన్ కుమార్. గుండెపోటుతో మ ృతి చెందిన నీకు హ ృదయపూర్వక నివాళులు. నువ్వు లేని విషాదాన్ని మోస్తున్న తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు ఆ దేవుడు మనోధైర్యాన్ని కల్పించాలని ప్రార్థిస్తున్నాను" అంటూ నారా లోకేశ్ సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు.

# ఆళ్లగడ్డ పట్టణంలో ఘనంగా గణేష్ నిమజ్జనం




ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 31 పల్లె వెలుగు ఆళ్లగడ్డ పట్టణంలో ఆదివారం సాయంత్రం ఘనంగా గణేష్ నిమజ్జన శోభాయాత్ర కన్నుల పండుగగా జరిగింది. గణేష్ కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక నాలుగు రోడ్ల సెంటర్లో వినాయక విగ్రహాలకు విశేష పూజలు చేశారు. పట్టణంలోని వినాయక విగ్రహాలన్నీ నాలుగు రోడ్లు సెంటర్ కు చేరుకున్నాయి. ఈ సందరరేగా అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేంద్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు. పట్టణ సీఐ యుగంధర్ మాట్లాడుతూ నంద్యాల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆళ్లగడ్డ డిఎస్పి కె ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనానికిపూర్తి ఏర్పాట్లు చేశామని తెలిపారు. అలాగే మన సంస్కృతిలో భాగంగా వినాయకునికి మొదటి పూజ చేస్తామని పట్టణంలో ఐదు రోజులు పాటు గణేష్ మండపాలు ఏర్పాటుచేసి భక్తులు పూజలు చేశారని. నేడు నిమజ్జనం సందరరేగా వక్కులా నది దగ్గర నిమజ్జనానికి అన్ని ఏర్పాటు చేశామని గణేష్ కేంద్ర కమిటీ అలాగే భక్తులందరూ సహకరించి వినాయకుడి నిమజ్జనానికి ఎలాంటి విఘాతాలు జరగకుండా జరగాలని ఆయన కోరారు. ప్రముఖ పారిశ్రామికవేత్త టీఎంసీ వేణుగోపాల్, గణేష్ కమిటీ అధ్యక్షులు ఆవుల భాస్కర్ రెడ్డి తదితరులు ప్రసంగించారు. అనంతరం నాలుగు రోడ్ల సెంటర్ చేరుకున్న వినాయక విగ్రహాలకు గణేష్ కమిటీ నాయకులు, సీఐ యుగంధర్ జెండా ఊపి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రారంభించారు. గణేష్ నిమజ్జనానికి భక్తుల ఆనందోత్సవాల మధ్య,మేళ తాళాలు మంగళ వాయిద్యాలు కోలాటం న ృత్యాల నడుమ గణనాథులు ముందుకు సాగారు. నది సమీపంలో నిమజ్జనానికి ఏర్పాటు చేసిన క్రేన్లు సహాయంతో పలు గణపయ్యలను నిమజ్జనం చేయడం జరిగింది. నిమజ్జనందగ్గర ప్రజలకు భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేశారు. నిమజ్జనం సందరరేగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా, సిఐ దస్తగిరి బాబు, సీఐ రమేష్ బాబు, ఎస్సైలు జయప్ప నగిన పోలీస్ సిబ్బంది, ఈ నిమజ్జన కార్యక్రమంలో ఇతర అధికారులు కూడా పాల్గొన్నారు.




## తాడిపత్రి గణేశ్ శోభాయాత్రలో ఉద్రిక్తత... జేసీ, కాకర్ల వర్గాల మధ్య రాళ్ల దాడి




అనంతపురం జిల్లా తాడిపత్రిలో గణేశ్ శోభాయాత్ర సందరరేగా టీడీపీ నేతలు జేసీ ప్రభాకర్‌రెడ్డి, కాకర్ల రంగనాథ్ అనుచరుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఇరు వర్గాలు పరస్పరం రాళ్లదాడి చేసుకోగా, పోలీసులు రంగంలోకి దిగి రెండు వర్గాలను చెదరగొట్టారు. ఘటన వివరాల ప్రకారం, ఆసుపత్రిపాలెం వద్ద కాకర్ల రంగనాథ్ వర్గీయులకు చెందిన గణేశ విగ్రహం నిదానంగా వెళుతుండగా, జేసీ ప్రభాకర్‌రెడ్డి వేగంగా వెళ్లాలని సూచించారు. ఈ విషయంపై కాకర్ల రంగనాథ్ ఆగ్రహించి, ప్రభాకర్‌రెడ్డిని దూషించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఇరు వర్గాల మధ్య వాగ్వాదం రాళ్లదాడిగా మారింది. ఈ ఘర్షణలో కాకర్ల రంగనాథ్‌కు చెందిన ఐషర్ వాహనం, లారీ అద్దాలు ధ్వంసమయ్యాయి. పోలీసులు పరిస్థితిని అదుపులోకి తెచ్చిన అనంతరం శోభాయాత్రను తిరిగి కొనసాగించారు. గత ఎన్నికల ముందు కాకర్ల రంగనాథ్ వైసీపీ నుంచి టీడీపీలో చేరిన సంగతి తెలిసిందే. ఎన్నికల తర్వాత జేసీ ప్రభాకర్‌రెడ్డి, కాకర్ల రంగనాథ్ వర్గాల మధ్య వివాదాలు తలెత్తాయి.

## గంగమ్మ ఒడిలో గణనాధులు



జూపాడుబంగ్లా ఆగస్టు 31 పల్లె వెలుగు మండల కేంద్రంలోని కేసీ కెనాల్ లో ఆదివారం గణనాథుని నిమజ్జన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. తదియ రోజు నుంచి కొలువుదీరిన గణనాథుడు ఐదు రోజులపాటు భక్తుల పూజలు అందుకొని ఆదివారం నాడు ఆదివారం నాడు గంగమ్మ ఒడిలోకి చేరుకున్నాడు. నందికొట్కూర్ నుండి జూపాడుబంగ్లా మండలంలోని కేసీ కెనాల్ లో గణనాధుల పతిమలు ఉంచడంతో నిమజ్జన కార్యక్రమానికి భక్తులు భారీ ఎత్తున కదిలి వచ్చారు. ఈ కార్యక్రమంలో యువకులు భారీ ఎత్తున పాల్గొని రంగులు చల్లుకుంటూ టపాసులు పేలుస్తూ నిమజ్జన కార్యక్రమం కొనసాగించారు. బోలో గణేష్ మహారాజ్ కు జై అంటూ పెద్ద ఎత్తున నినాదాలతో ఊరేగింపుతో కేసి కెనాల్ వద్దకు నిమజ్జనానికి గణపయ్యను తరలించారు. కేసీ కెనాల్ వద్దకు నిమజ్జనానికి ఏర్పాటు చేసిన క్రేన్ సహాయంతో పలు గణపయ్యలను నిమజ్జనం చేయడం జరిగింది. నిమజ్జనం వద్ద ఏర్పాట్లు గాని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పూర్తిస్థాయిలో కట్టదిట్టమైన ఏర్పాటు చేశామని జూపాడుబంగ్లా ఎస్సై కె మల్లికార్జున తెలిపారు. తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్, ఎంపీడీవో గోపిక ృష్ణ ఈ ఓ ఆర్ డి పద్మావతమ్మ, వీఆర్వోలు, వీఆర్ఏలు, పంచాయతీ కార్యదర్శులు, రెవిన్యూ సిబ్బంది ప్రజలు ఉన్నారు.

## అబ్బీపురంలో లడ్డూ ప్రసాదం వేలం పాట రూ.50,000



మహానంది ఆగస్టు 31పల్లె వెలుగు :- మహానంది మండలం అబ్బీపురం గ్రామంలో వినాయకుని నిమజ్జనం వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.మండపాలలో కొలువైన గణనాథులకు విశేష పూజలు నిర్వహించి గ్రామ పురవీధుల గుండా ఊరేగింపుగా నిమజ్జనానికి తరలించారు.సురేష్ హొటల్ దగ్గర లడ్డూ ప్రసాదం వేలం పాటలో బండారు రవికుమార్ రూ.50,000,శివాలయం వద్ద బంగారయ్య గారి నాగేశ్వర్ రెడ్డి రూ.28,000 దక్కించుకున్నారు.

## దన్నవాడలో ఓ మైనర్ బాలికపై అత్యాచారయత్నం

మైలవరం ఆగస్టు 31 పల్లె వెలుగు మైలవరం మండలం దన్నవాడ గ్రామంలో ఓ మైనర్ బాలికపై ఓ వ్యక్తి అత్యాచార యత్నానికి ప్రయత్నించాడని,అతనిపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.డీఎస్పీ వెంకటేశ్వరరావు నేత ృత్వంలో మైనర్ బాలిక కేసును విచారిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# పల్లకీ ఉత్సవం



శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం ఆగస్టు 31(పల్లె వెలుగు ) లోకకల్యాణంకోసం దేవస్థానం ఈ రోజు (31.08.2025) రాత్రి శ్రీ స్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహిస్తోంది.ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర?మి మరియు మూలా నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా (సర్కారి సేవగా) జరిపించబడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవాసంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది.. అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడుతాయి.

## మార్కెఫెడ్ ద్వారా కిలో 12 రూపాయలు చొప్పున ఉల్లిగడ్డలను కొనడం జరుగుతుంది

### జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి. నవ్య



కర్నూలు పల్లె వెలుగు ....పార్శ్వర్నూలు మార్కెట్ యార్డును జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి. నవ్య సందర్శించి వచ్చిన ఉల్లిగడ్డలను పరిశీలించి కిలో 12 రూపాయలు (క్వింటాలకు రూ1200 )చొప్పున మార్కొడే కొంటుందని రైతులకు తెలియజేశారు. ఆదివారం రాత్రి జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య కర్నూలు మార్కెట్ యార్డును సందర్శించి అక్కడ వచ్చిన ఉల్లిగడ్డలను పరిశీలించారు మారెళ్ళ గ్రామం,పెండేకల్లు రెవిన్యూ గ్రామం చెందిన రంగస్వామి 240 సంచులు, సంచి 50 కేజీల చొప్పున తీసుకుని వచ్చారు.అలాగే గూడూరు కి చెందిన నాగరాజు 150 సంచులు 50 కేజీల చొప్పున మార్కెట్ యార్డులో అమ్మకానికి పెట్టారు. జాయింట్ కలెక్టర్ వీరిద్దరితో మాట్లాడుతూ కిలో 12 రూపాయలు క్వింటాలకు 1200 రూపాయలు చొప్పున రాష్ట్ర ప్రభుత్వం తరఫున మార్కొడే ఉల్లిగడ్డలను కొంటుందని వారిద్దరికీ తెలియజేశారు. అందుకు వారిద్దరూ అంగీకరించారు సంచుల్లో మెత్తబడిన ఉల్లిగడ్డలను తీసివేయాలని రైతులకు జాయింట్ కలెక్టర్ సూచించారు.ఈ సందరరేగా జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశిస్తూ కర్నూలు మరియు పత్తికొండలలో మూడు కమిటీలు ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశించారు అందులో రెవెన్యూ, హార్టికల్చర్ మరియు మార్కెట్ యార్డ్ తరఫున సిబ్బంది ఉండాలని వీరు రైతుల నుండి వచ్చిన ఉల్లిగడ్డలను పరిశీలించడం, గ్రేడింగ్ చేయడము మరియు లోడింగ్ అన్ లోడింగ్ కార్యక్రమాలు చూసుకోవాల్సిందని ఆదేశించారు.మార్కెట్ యార్డ్ సెక్రటరీ జయలక్ష్మి మరియు మార్కొడే డిడి గద్వాల్ రాజు ఈ సందరరేగా మాట్లాడుతూ...ఈరోజు వచ్చిన 20 టన్నులు ఉల్లిగడ్డలను విశాఖపట్నం మార్కెట్కు రేపు ఉదయం తరలిస్తామని తెలియజేశారు. ఈ మార్కెట్ యార్డ్ సందర్శనకు మార్కెట్ యార్డ్ సెక్రటరీ జయలక్ష్మి,ఏడి మార్కెటింగ్ నారాయణమూర్తి, మార్కొడే డిడి గద్వాల్ రాజు పాల్గొన్నారు.



# ఘనంగా నిమజ్జనం.. దగ్గరుండి పరిశీలించిన కమిషనర్ ఎన్.మౌర్య





## వేలంలో 3.55 లక్షల రూపాయలు పలికిన లడ్డు

**తిరుపతి చీఫ్ బ్యూరో ఆగస్టు 31 పల్లె వెలుగు** వినాయక నిమజ్జన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. నగరపాలక సంస్థలో ఏర్పాటు చేసిన వినాయకుడికి మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ ఎన్.మౌర్య ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అనంతరం వినాయక సాగర్ వరకు ర్యాలీ గా వినాయక సాగర్ కు చేరుకుని నిమజ్జనం చేశారు. నగరపాలక సంస్థ నుండి విగ్రహా ఊరేగింపులో ఉద్యోగులు చేసిన న ృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య, ఎస్పీ హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ నగరపాలక ఆధ్వర్యంలో, పోలీస్, తుడా, ఫైర్, తదితర విభాగాల ఆధ్వర్యంలో వినాయక సాగర్ లో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేశామని అన్నారు. నిమజ్జనకు వచ్చేవారు కూడా చాలా జాగ్రత్తగా వచ్చి నిమజ్జనం చేయాలని అన్నారు. నలుమూలలా సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, అందరూ జాగ్రత్తగా ఉండాలని అన్నారు.

**3.55 లక్షల రూపాయలు పలికిన లడ్డు.** తిరుపతి నగరపాలక సంస్థలో నిర్వహించిన వినాయక చవితి వేడుకల్లో ఏర్పాటు చేసిన లడ్డును 3.55 లక్షల రూపాయలు పలికింది. నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన.లడ్డును ప్రతి ఏడాది వేలం పాట నిర్వహిస్తారు. ఈ ఏడాది నిర్వహించిన వేలం పాట పోటాపోటీగా జరిగింది. ఇందులో ఇంజినీరింగ్ అధికారులు 3.55 లక్షల రూపాయలకు పాడి దక్కించుకున్నారు. వేలం పాటలో దక్కించుకున్న లడ్డు ను నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ ఎన్.మౌర్య లు సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్ కు లడ్డు ను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునిక ృష?, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్లు సేతుమాధవ్, రవి, ఏసిపి మూర్తి, మధు, తదితరులు పాల్గొన్నారు.

# ఆకతాయిల భరతం పట్టేందుకు ప్రత్యేకంగా 'శక్తి టీమ్స్'

**- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్**

**ఆరుగురు సభ్యులతో ఐదు బ ృందాలుగా 30మందితో శక్తి టీమ్స్ ఏర్పాటు చేసామన్న జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,**

**ఒక్కొక్క బ ృందానికి ఎస్ఐ నాయకత్వం వహిస్తున్నారన్న జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,**

**శక్తి టీమ్స్ ను పర్యవేక్షణాధికారిగా అదనపు ఎస్పీ (పరిపాలన) నియమించామన్న జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,**

**విజయనగరం చీఫ్ బ్యూరో ఆగస్టు 31 పల్లె వెలుగు** జిల్లాలో మహిళలపై జరుగుతున్న దాడులు, ఆకతాయిల వేధింపులను నియంత్రించేందుకు, మహిళలకు రక్షణగా నిలిచే చట్టాలు, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'శక్తి' యాప్ పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు శక్తి టీమ్స్ ను ఏర్పాటు చేసామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆగస్టు 31న తెలిపారు.జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ – రాష్ట్రంలో మహిళలపట్ల ఎటువంటి దాడులు, అఘాయిత్యాలు, వేధింపులు లేకుండా చేసేందుకుగాను ప్రత్యేకంగా ప్రభుత్వ ఆదేశాలతో 'శక్తి టీమ్స్'ను జిల్లాలో ఏర్పాటు చేసామన్నారు. ఈ శక్తి టీమ్స్ జిల్లాలోని కళాశాలలు, ముఖ్య కూడళ్ళను మఫ్టీలో సందర్శించి, మహిళలను వేధించే ఆకతాయిలను గుర్తించి, వారిపై చట్టపరమైన చర్యలు చేపడుతున్నామన్నారు. జిల్లాలో విజయనగరం, బొబ్బిలి మరియు రాజాం పట్టణాలలో ఆరుగురు పోలీసు సిబ్బందితో ఐదు బ ృందాలుగా 30మందితో శక్తి టీమ్స్ ఏర్పాటు చేసామని, ఒక్కొక్క బ ృందానికి ఎస్ఐ నాయకత్వం వహిస్తున్నారన్నారు. ఈ బ ృందాలు మఫ్టీలో విధులు నిర్వహిస్తారని జిల్లా తెలిపారు. శక్తి ఎస్.ఓ.ఎస్.కాల్స్ వచ్చిన వెంటనే శక్తి బ ృందాలు అప్రమత్తమై సకాలంలో సంఘటనా స్థలంకు చేరుకొని సమస్యలను చట్టబద్ధంగా పరిష్కారమయ్యేలా చర్యలు చేపడుతున్నామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. మహిళలకు రక్షణగా ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన శక్తి మొబైల్ యాప్ పట్ల ప్రజల్లో విస్త ృతంగా ప్రచారం కల్పించడంతోపాటు, మహిళల మొబైల్స్ ఫోన్లలో శక్తి (ఎస్.ఓ.ఎస్) యాప్ను నిక్షిప్తం చేయడం, రిజిస్ట్రేషను చేయిస్తున్నామన్నారు. ఆపద సమయాల్లో శక్తి యాప్ ఏవిధంగా పని చేస్తుందన్న విషయాన్ని మహిళలకు వివరిస్తున్నామన్నారు. ఈ బ ృందాల పని తీరును అదనపు ఎస్పీ పి.సౌమ్యలత ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, దిశా నిర్ధేశం చేస్తున్నారన్నారు. ఈ బ ృందాలు స్కూల్స్, కళాశాలలను సందర్శించి విద్యార్థినులు, ఉపాధ్యాయులతో శక్తి వారియర్స్ కొన్ని బ ృందాలను నియమిస్తున్నామన్నారు. ఈ బ ృందాల్లో యాక్టివ్గా ఉండే విద్యార్థినులను లీడ్ వారియర్ గా నియమిస్తున్నా మన్నారు. అంతేకాకుండా, విద్యార్థినుల్లో ఆత్మస్థైర్యం, విశ్వాసం పెంపొందించి, ఆపద సమయంలో తమను తాము రక్షించు కొనేందుకు సెల్ఫ్ డిఫెన్సు టెక్నిక్స్ ను కూడా కళాశాలలు, పాఠశాలలో నేర్పిస్తున్నామన్నారు. ఇందుకుగాను ప్రత్యేకంగా మహిళా ట్రైనర్ను నియమించి, పిఈటిలకు కొన్ని మెళుకువలను నేర్పించి, వారి సహకారంతో విద్యార్థినులు చైతన్యపరుస్తున్నట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.



# నాటి పరిస్థితులను ధీటుగా ఎదుర్కొని పోలీస్ శాఖకు మీరు అందించిన సేవలు చిరస్మరణీయం

**పదవీ విరమణ తర్వాత ఆరోగ్యంపై ద ృష్టి సారించాలి ఆగస్టు నెలాఖరున పదవీ విరమణ పొందిన వారిని ఘనంగా సన్మానించి ఆత్మీయ వీడ్కోలు పలికిన జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్**

**కడప చీఫ్ బ్యూరో ఆగస్టు 31:పల్లె వెలుగు** దాదాపు 40 ఏళ్ళ క్రితం ఉన్నప్పటి పరిస్థితులను ధీటుగా ఎదుర్కొంటూ, క్రమశిక్షణ, అంకితభావంతో నాలుగు దశాబ్దాలపాటు నిర్విరామంగా సేవలందించి పదవీ విరమణ పొందడం అభినందనీయమని జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ పేర్కొన్నారు. ఆగస్టు నెలాఖరున పదవీ విరమణ పొందిన సిబ్బందిని ఆదివారం స్థానిక పెన్నార్ పోలీస్ కానారేన్స్ హాలులో ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందచేసి ఆత్మీయ వీడ్కోలు పలికారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్.పి గారు మాట్లాడుతూ రాష్ట్ర పోలీస్ శాఖ దేశంలో ప్రత్యేక స్థానంలో ఉండడానికి మీలాంటి సిబ్బంది సేవలు కీలకమన్నారు. ఎలాంటి సెల్ ఫోన్లు, కమ్యూనికేషన్ లేని రోజుల్లో కుటుంబాలకు దూరంగా విధులు నిర్వహించడం మామూలు విషయం కాదని, ఎన్ని ఇబ్బందులున్నా, సమస్యలున్నా బాధ్యత అనేది పోలీస్ శాఖలో సమస్యలను అధిగమించేలా చేస్తుందన్నారు. పోలీస్ శాఖలో సమాజానికి అత్యంత సన్నిహితంగా మెలిగే వ్యక్తి కానిస్టేబుల్ అని, కానిస్టేబుల్ పోలీస్ శాఖకు వెన్నెముక లాంటి వారని అభివరి?ంచారు. వ్యక్తిగత జీవితాన్ని, వ ృత్తిగత జీవితాన్ని సంతులనం చేసుకుంటూ పిల్లలను ఉన్నతస్థాయిలో తీర్చిదిద్దడం సంతోషంగా ఉందన్నారు. పదవీ విరమణ తర్వాత కుటుంబ సభ్యులతో గడుపుతూ ఆరోగ్యంపై ప్రత్యేక ద ృష్టి సారించాలని జిల్లా ఎస్.పి గారు సూచించారు. పదవీ విరమణ సందర్భంగా పదవీ విరమణ పొందుతున్న వారి జీవిత ఘట్టంలోని విశేషాలు, విధి నిర్వహణలో సాధించిన ఘనతలు, పొందిన అభినందనలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ప్రదర్శించిన ఆడియో విజువల్ ప్రదర్శన ఆహుతులను విశేషం గా అలరించింది. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిం చడంలో క ృషి చేసిన పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్ లను జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినం దించారు. కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్.పి బి.రమ ణయ్య , ఏ.ఆర్ డి.ఎస్.పి కె.శ్రీనివాసరావు , ఆర్.ఐ లు వీరేష్, టైటస్, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ ఈశ్వర్ రెడ్డి, పోలీస్ అది.కారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపా ధ్యక్షుడు ఉప్పు శంకర్, ఈ.సి మెంబర్ ఏప్రిన్, పదవీ విరమణ పొందిన వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

**పదవీ విరమణ సన్మానం పొందిన వారు:**

1. ఎ.శివనాగేంద్ర కుమార్ , ఎస్.ఐ, డి.సి.ఆర్.బి, కడప.
2. ఎ.వి రమణయ్య, ఎ.ఎస్.ఐ, కమలాపురం పి.ఎస్
3. బి.శ్రీనివాసులు,ఎ.ఆర్.హెచ్.సి 1065, డి.ఎ.ఆర్, కడప.

# వైయస్ జగన్‌కు ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఫోన్

**- ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో మద్దతివ్వాలని కోరిన జస్టిస్ సుదర్శన్‌రెడ్డి**

**- ఇండియా కూటమి అభ్యర్థి ప్రకటనకు ముందే ఎన్డీఏ నేతలు తమతో మాట్లాడారన్న వైయస్ జగన్**

**- ఎన్డీఏ అభ్యర్థన మేరకు ముందుగానే వారికి మాట ఇచ్చినట్లు వైయస్ జగన్ వెల్లడి**

**- వ్యక్తిగతంగా సుదర్శన్‌రెడ్డి అంటే ఎంతో గౌరవం ఉందన్న వైయస్ జగన్**

**- న్యాయ వ్యవస్థ ద్వారా ప్రజలకు అపారమైన సేవలు అందించారని కితాబు**

**- ఉప రాష్ట్రపతి ఎన్నికలో మద్దతు ఇవ్వలేకపోతున్నందుకు అన్యథా భావించవద్దని విజ్ఞప్తి**

**తాడేపల్లిచీఫ్ బ్యూరో ఆగస్టు 31పల్లె వెలుగు** ఇండియా కూటమి తరుపున ఉపరాష్ట్రప్రతి పదవికి పోటీ చేస్తున్న రిటైర్డ్ సుప్రీంకోర్ట్ న్యాయమూర్తి జస్టీస్ సుదర్శన్‌రెడ్డి ఆదివారం వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైయస జగన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఉపరాష్ట్రపతి ఎన్నికలో తనకు మద్దతు ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. దీనిపై వైయస్ జగన్ స్పందిస్తూ ఇండియా కూటమి అభ్యర్థిని ప్రకటించడానికి ముందే తమ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని ఎన్డీఏ కోరిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ మేరకు వారికి మద్దతిస్తానని మాట కూడా ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు. వ్యక్తిగతంగా జస్డీస్ సుదర్శన్‌రెడ్డి పట్ల అపారమైన గౌరవం ఉందని, ఆయన సేవలు దేశానికి అవసరమని వైయస్ జగన్ అన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు, ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడేందుకు ఆయన విశేష క ృషి చేశారని కొనియాడారు. అయితే ఈ ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థిగా ఆయనకు మద్దతు ఇవ్వలేకపోతున్నామని తెలిపారు.

# ఘనంగా శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి రథోత్సవం



**కడప చీఫ్ బ్యూరో ఆగస్టు 31పల్లె వెలుగు** ప్రముఖ పుణ్యక్షేత్రమైన జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారికి నిప్పు తెచ్చిన శ్రీ కనుమ పోలేరమ్మ ఆలయం వద్ద ప్రతి ఆదివారం, శుక్రవారం, మంగ్లవారం రోజున శ్రీ అమ్మవారి గుడి చుట్టూ శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారిని ఊరేగింపుగా రథోత్సవంను దేవాదాయ శాఖ కమిషనర్ రామ చంద్రమోహన్ ఆదేశాల మేరకు రథోత్సవాన్ని నిర్వహిస్తున్నామని మేనేజర్ ఈశ్వరయ్య చారి అన్నారు. ఆదివారం ఉభయ దాతలు లేక అమ్మవారి భక్తులచే రథోత్సవంను నిర్వహించాము,దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకే మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి అమ్మవారి రథోత్సమును నిర్వహిస్తూన్నమని ఈ అవకాశాన్ని భక్తులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి ఆశీస్సులు పొందగలరని వారన్నారు. ఈ కార్యక్రమం లో ప్రసాద్ పూజారి,మిథున్ పూజారి,సిబ్బంది చిన్న సుబ్బారాయుడు, శ్రీనివాసులు,భక్తులు తది తరులు పాల్గొన్ని రథోత్సవంను జయపదం చేశారు.

# మాజీ క్రికెటర్ అజారుద్దీన్ కు మంత్రి పదవి?

భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ అజారుద్దీన్‌కు రాష్ట్ర రాజకీయాల్లో కీలకమైన అవకాశం దక్కబోతోంది. ఆయన్ను గవర్నర్ కోటాలో శాసనమండలి సభ్యుడిగా (ఎమ్మెల్సీ) నామినేట్ చేస్తూ రాష్ట్ర కేబినెట్ కీలక నిర?యం తీసుకుంది. ఈ పరిణామంతో, త్వరలో జరగనున్న మంత్రివర్గ విస్తరణలో అజారుద్దీన్‌కు చోటు కల్పించడం దాదాపు ఖాయమని రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి జరగనున్న ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా తానే బరిలో ఉంటానని కొద్ది వారాల క్రితం అజారుద్దీన్ ప్రకటించిన నేపథ్యంలో, తాజా కేబినెట్ నిర?యం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. అయితే, పార్టీ నాయకత్వం ఆయన్ను ఒప్పించి ఎమ్మెల్సీ పదవికి అంగీకరింపజేసినట్లు తెలుస్తోంది. కేబినెట్ నిర?యంపై అజారుద్దీన్ కూడా స్పందించారు. "గవర్నర్ కోటాలో నన్ను ఎమ్మెల్సీగా నామినేట్ చేయాలని కేబినెట్ నిర?యించడం చాలా గౌరవంగా భావిస్తున్నాను. రాష్ట్రానికి చిత్తశుద్ధితో సేవ చేసేందుకు నేను కట్టుబడి ఉన్నాను" అని ఆయన 'ఎక్స్' వేదికగా కాంగ్రెస్ అధిషా'నానికి క ృతజ్ఞతలు తెలిపారు. **ముస్లిం ప్రాతినిధ్యం కోసమేనా?** రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు కావస్తున్నా మంత్రివర్గంలో ముస్లింలకు ప్రాతినిధ్యం కల్పించకపోవడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి.

# గణనాధుడి ఆశీస్సులు అందరికీ ఉండాలి.











## భవనాశి జ్యూవెలరీ ఆధ్వర్యంలో ప్రసాద వితరణ.

**నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 01 .పల్లె వెలుగు ):**నంద్యాల ప్రజలందరి కి గణనాధుడు ఆసీసులు కలగాలని భవనాశి జ్యూవెలరీ అధినేత నాగమహేశ్ పేర్కొన్నారు.గణేష్ నిమజ్జనం సందరరేగా భవనాశి జ్యూవెలరీ దుకాణం వద్ద భక్తులకు ప్రసాద వితరణ చేశారు.ఈ సందరరేగా మున్సిపల్ వైస్ ఛైర్మన్ గంగిశెట్టి శ్రీధర్,భవనాశి నాగ మహేష్ మాట్లాడుతూ గత మూడేళ్లుగా గణేష్ నిమజ్జనం సందరరేగా భక్తులకు ప్రసాద వితరణ చేస్తున్నట్టు తెలిపారు.వినాయక చవితి పండుగను కుల మతాలకు అతీతంగా ఘనంగా చేశారన్నారు.భక్తి శ్రద్ధలతో అయిదు రోజులు విఘ్నేశ్వర స్వామికి పూజలు నిర్వహించాలన్నారు.పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో భక్తులు ఎంతో విశ్వాసంతో ప్రతి రోజు పూజలు చేశారన్నారు.నిమజ్జనం ప్రశాంతంగా జరుగుతుం దని,చిన్నారుల కేరింతలతో నిమజ్జనం జరుగుతుందని అన్నారు.ప్రసాద వితరణలో మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి,తెలుగుదేశం యువనాయకులు ఎన్.ఎం.డి.ఫిరోజ్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ గంగిశెట్టి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠ్యపుస్తకాల్లో ట్రాన్స్‌జెండర్ల అంశాలు... సుప్రీంకోర్టును ఆశ్రయించిన విద్యార్థిని

**పాఠశాల సిలబస్‌లో ట్రాన్స్‌జెండర్ల అంశాలు చేర్చాలని సుప్రీంకోర్టులో పిల్**

**12వ తరగతి విద్యార్థిని కావ్య ముఖర్జీ దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యం**

**ప్రస్తుత పాఠ్యాంశాలు రాజ్యాంగ హక్కులను ఉల్లంఘిస్తున్నాయని పిటిషన్‌లో వాదన**

**ట్రాన్స్‌జెండర్ల అక్షరాస్యత జాతీయ సగటు కన్నా చాలా తక్కువని ప్రస్తావన**

**ఎన్‌సీఈఆర్‌టీ, ఎస్‌సీఈఆర్‌టీలకు ఆదేశాలివ్వాలని కోర్టుకు విజ్ఞప్తి**

**సోమవారం విచారణ చేపట్టనున్న సీజేఐ ధర్మాసనం**




దేశవ్యాప్తంగా పాఠశాల విద్యార్థులకు బోధించే పాఠ్యాంశాల్లో ట్రాన్స్‌జెండర్ల హక్కులు, లింగ గుర్తింపు, లింగ సమానత్వం వంటి అంశాలను చేర్చాలని కోరుతూ సుప్రీంకోర్టులో ఒక ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలైంది. 12వ తరగతి చదువుతున్న కావ్య ముఖర్జీ అనే విద్యార్థిని ఈ వ్యాజ్యాన్ని దాఖలు చేయడం గమనార్హం.న్యాయవాది అనిల్ కుమార్ ద్వారా దాఖలు చేసిన ఈ పిటిషన్‌లో పలు కీలక అంశాలను ప్రస్తావించారు. ప్రస్తుతం ఎన్‌సీఈఆర్‌టీ, రాష్ట్రాల ఎస్‌సీఈఆర్‌టీలు రూపొందిస్తున్న పాఠ్యపుస్తకాల్లో లింగ గుర్తింపు, లింగ వైవిధ్యం వంటి సున్నితమైన అంశాలపై ఎలాంటి సమాచారం లేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇది 2019 నాటి ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల (హక్కుల పరిరక్షణ) చట్టానికి, గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలకు పూర్తిగా విరుద్ధమని వాదించారు.ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, కరా?టక, పంజాబ్, తమిళనాడు సహా పలు రాష్ట్రాల పాఠ్యపుస్తకాలను సమీక్షించామని, కేరళ మినహా మిగతా అన్ని రాష్ట్రాల్లోనూ ఈ అంశాలను వ్యవస్థాగతంగా విస్మరించారని పిటిషన్‌లో తెలిపారు. ఇలాంటి సిలబస్ కారణంగా విద్యార్థుల్లో ట్రాన్స్‌జెండర్లపై అవగాహన లోపించి, వివక్ష, చిన్నచూపు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత విధానం రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 14, 15, 19, 21, 21%ూ%లను ఉల్లంఘించడమేనని స్పష్టం చేశారు. దేశంలో జాతీయ అక్షరాస్యత సగటు 74 శాతంగా ఉంటే, ట్రాన్స్‌జెండర్లలో ఇది కేవలం 57.06 శాతంగానే ఉందని గణాంకాలను ఉటంకించారు. సామాజిక వివక్ష, విధానపరమైన నిర్లక్ష్యం వల్లే ఈ దుస్థితి నెలకొందని పేర్కొన్నారు. దేశంలోని 23 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఎన్‌సీఈఆర్‌టీ పాఠ్యపుస్తకాలనే అనుసరిస్తున్నందున, ఈ అంశాలను సిలబస్‌లో చేర్చడం ద్వారా సామాజిక న్యాయం జరుగుతుందని వివరించారు. వయసుకు తగినట్లుగా, శాస్త్రీయబద్ధమైన సమాచారంతో ట్రాన్స్‌జెండర్ల అంశాలను పాఠ్యాంశాల్లో చేర్చేలా ఎన్‌సీఈఆర్‌టీ, ఎస్‌సీఈఆర్‌టీలను ఆదేశించాలని పిటిషనర్ కోరారు. ఈ వ్యాజ్యంపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కె. వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టనుంది.

## తూర్పు తాళ్ల వద్ద గణేష్ నిమజ్జనం సందర్భంగా ట్రాక్టర్ ప్రమాదంలో నలుగురు మృతి - వ్యక్తి గాయాలు







**నర్సాపురం చీఫ్ బ్యూరో ఆగస్టు 31 .పల్లె వెలుగు** నరసాపురం తూర్పు తాళ్ల వద్ద గణేష్ ఊరేగింపు సందర్భంగా దుర్ఘటన ఆదివారం రాత్రి 9.00 గంటల సమయంలో గణేష్ నిమజ్జనం ఊరేగింపు సందఠరేగా జరిగిన దురెటనపై దిగ్రారేతిని వ్యక్తం చేసిన పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి హుటాహుటిన నరసాపురం ప్రభుత్వ ఆసుపత్రికి బయలుదేరి వెళ్లిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిలి. గణేష్ నిమజ్జనం సందఠరేగా జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో 4 మంది మరణించగా, 1 వ్యక్తి గాయపడ్డారు ట్రాక్టర్ డ్రైవర్ మంచినీళ్లు తాగడానికి కిందికి దిగడంతో ఇంతలో ట్రాక్టర్ లో ఉన్న ఒక వ్యక్తి డాక్టర్ నడపడంతో చోటు వేసుకున్న దురెటన ఐదు మంది ఢీ కొట్టిన ట్రాక్టర్ ట్రాక్టర్ ఢీకొన్న దురెటంలో మరణించిన వారి వివరాలు సూర్యనారాయణ 58 సంవత్సరాలు గురుజు మురళి 38 తిరుమల నరసింహమూర్తి 35 కడియం దినేష్, వివరాలను తెలుసుకొని. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి నరసాపురం ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆదేశించిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మరణించిన కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు.

## శిల్పా నేచర్ హెూమ్స్ లో గణేష ఉత్సవాలు



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 31 .పల్లె వెలుగు** గణేష్ ఉత్సవాలు సందర్భంగా ఈనెల 27 నుండి. 30 వరకు రోజు సభ్యులకు వివిధ ఆటల పోటీలు జరిగాయి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఆదివారం నాడు ఘనంగా నిమజ్జన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అహెూబిలా ప్రైమ్ నేచర్ హెూమ్స్ వెలేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగాయి. అధ్యక్షులు డాక్టర్ రామగోపాల్ రెడ్డి, నాగప్రసాద్, ఆది శేఖర్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, ఎస్బిఐ మేనేజర్ ఇమ్రాన్, టెంట్ హౌస్ కుమార్,ప్రసాద్ రెడ్డి మాధురి, సుధ, ప్రసన్న పాల్గొన్నారు.

# కొత్త మునిసిపాలిటీలుగా ఇంద్రేశం, జిన్నారం

**ఇస్నాపూర్‌లోకి రెండు పంచాయతీల విలీనం బిల్లుకు ఆమోదం తెలిపిన సభ**




సంగారెడ్డి జిల్లాలోని ఇస్నాపూర్ పురపాలికలో రెండు గ్రామాలను విలీనం చేస్తూ దాని అధికార పరిధిని విస్తరించనున్నారు. అలాగే ఇంద్రేశం, జిన్నారం కొత్త మునిసిపాలిటీలుగా మారనున్నాయి. ఇందుకు సంబంధించి ఆదివారం శాసనసభలో ప్రవేశపెట్టిన మునిసిపాలిటీల చట్టం-2025కు సభ ఆమోదం తెలిపింది. ఈ బిల్లులను సీఎం రేవంత్ తరఫున మంత్రి శ్రీధర్‌బాబు సభలో ప్రవేశపెట్టారు. కాగా ఈ బిల్లుపై చర్చ సందఠరేగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక మునిసిపాలిటీలకు నిధులివ్వలేదని, కనీసం ఫాగింగ్‌కూ నిధులివ్వడంలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఎల్ఆర్ఎసల కోసం వసూలు చేసిన ఫీజులు, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ నుంచి అందాల్సిన నిధులనూ ఇవ్వకపోవడం దారుణమని పేర్కొన్నారు. ఇప్పటికైనా మునిసిపాలిటీలకు బిల్లులు చెల్లించాలని ఆయన కోరారు. మునిసిపాలిటీల్లో విలీనమైన గ్రామపంచాయతీల్లో ఉపాధి హామీ పనులు చేసుకునే వారికోసం ప్రభుత్వం ఏదైనా ఆలోచన చేయాలని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ విన్నవించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 22 నెలల్లో మునిసిపాలిటీలకు 22 రూపాయలు కూడా ఇవ్వలేదని బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ అన్నారు.

## పంట నష్టపోయిన రైతులకు పరిహారమివ్వాలి



వరదలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని బీజేపీ ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, రామారావు డిమాండ్ చేశారు. ఈ మేరకు శాసన సభలో ప్రకటన చేయాలన్నారు. లేదంటే రైతుల తరఫున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను ప్రవేశపెట్టాలని రేవంత్ సర్కారును మొదట్నుంచి డిమాండ్ చేస్తున్నామని.. బడ్జెట్‌లో పెట్టారు.. కానీ దానికి బీమా చెల్లించలేదని విమర్శించారు. 42% బీసీ రిజర్వేషన్లు కేవలం బీసీలకు మాత్రమే ఇవ్వాలని, ముస్లింలను ఆ జాబితా నుంచి తొలగించాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే సూర్యనారాయణ డిమాండ్ చేశారు. ఒకవేళ అందులోంచి 10% ముస్లింలకు ఇస్తే, మరి వక్ౌ బోర్డు ఆస్తులను కూడా హిందువులకు ఇస్తారా అని ప్రశ్నించారు. జీవో 49ను రద్దు చేయకపోతే బీఆర్ఎస్ సర్కారుకు పట్టిన గతే కాంగ్రెసకు పడుతుందని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు లో అవినీతికి పాల్పడ్డ వారికోసం ప్రత్యేకంగా జైలు నిర్మించాలని బీజేపీ మరో ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

## రైఫిల్ షూటింగ్ లో అదరగొడుతున్న తమిళ నిర్మాత కుమార్తె

ప్రముఖ తమిళ నటుడు సూర్యకు చెందిన '2డీ ఎంటర్‌టైన్‌మెంట్' నిర్మాణ సంస్థ సీఈఓ, నిర్మాత రాజశేఖర్ పాండ్యన్ కుమార్తె ఆంత్రా రాజశేఖర్ అంతర్జాతీయ షూటింగ్ లో ప్రకంపనలు స ృష్టిస్తోంది. కజకిస్థాన్‌లో జరిగిన 16వ ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఏకంగా రెండు పతకాలు సాధించి దేశం గర్వపడేలా చేసింది. ఈ పోటీల్లో ఆమె ఒక స్వర?ం, ఒక కాంస్యం గెలుచుకుంది. కజకిస్థాన్‌లోని షిమ్కెంట్ నగరంలో జరిగిన ఈ టోర్నమెంట్‌లో ఆంత్రా అదుతే ప్రదర్శన కనబరిచింది. 'ట్రాప్ ఉమెన్ యూత్' వ్యక్తిగత విభాగంలో పోటీపడిన ఆమె కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. విశేషమేమిటంటే, ఇదే విభాగంలో స్వర?ం, రజతం కూడా భారత క్రీడాకారిణులకే దక్కాయి. తనిష్కా సెంథిల్ కుమార్ స్వర?ం గెలవగా, నీలా రాజా బాలు రజత పతకం సాధించారు. ఈ ముగ్గురూ తమిళనాడుకు చెందిన వారు కావడం గమనార్హం. ఇక టీమ్ ఈవెంట్‌లోనూ భారత అమ్మాయిలు సత్తా చాటారు. ఆంత్రా, తనిష్కా, నీలా కలిసికట్టుగా పోటీపడి 'ట్రాప్ ఉమెన్ యూత్ టీమ్' విభాగంలో భారత్‌కు స్వర? పతకాన్ని అందించారు. ఈ విజయంపై ఆంత్రా తండ్రి రాజశేఖర్ పాండ్యన్ ఆనందం వ్యక్తం చేశారు. ఆరు దేశాల నుంచి వచ్చిన షూటర్లతో గట్టి పోటీని ఎదుర్కొని తమ కుమార్తె పతకాలు సాధించడం ఎంతో గర్వంగా ఉందని ఆయన అన్నారు.

## కాళేశ్వరంపై పీసీ ఘోష్ నివేదిక ఓ డొల్ల రిపోర్ట్: హరీశ్ రావు




కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ సమర్పించిన నివేదిక రాజకీయ ప్రేరేపితమని, అదో డొల్ల రిపోర్ట్ అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తీవ్రస్థాయిలో విమర్శించారు. ఈ నివేదిక న్యాయస్థానంలో నిలబడదని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం అసెంబ్లీలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన 660 పేజీల నివేదికపై చర్చించేందుకు కేవలం అరగంట సమయం ఇవ్వడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. "ఇంత పెద్ద నివేదికపై అరగంటలో ఏం మాట్లాడగలం? ప్రజలకు వాస్తవాలు తెలియకుండా చేసే కుట్ర ఇది" అని ఆయన అన్నారు. ఇంత కీలకమైన అంశంపై మాట్లాడేందుకు కనీసం రెండు గంటల సమయం ఇవ్వాలని, ఎలాంటి అంతరాయం కలిగించవద్దని ఆయన డిమాండ్ చేశారు. అవసరమైతే రాబోయే రెండు రోజులు కూడా చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ నిష్పాక్షికంగా సాగలేదని హరీశ్‌రావు ఆరోపించారు. విచారణ కమిషన్ల చట్టంలోని సెక్షన్ 8బి, 8సి ప్రకారం సంబంధిత వ్యక్తులకు నోటీసులు ఇవ్వాల్సి ఉన్నప్పటికీ, కమిషన్ ఆ నిబంధన పాటించలేదని గుర్తుచేశారు. గతంలో ఇలాంటి సందరాల్లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను ప్రస్తావిస్తూ, ఈ నివేదిక చట్టబద్ధంగా చెల్లదని పేర్కొన్నారు. ఇది కేవలం రాజకీయ కుట్రలో భాగమేనని, తమ రాజ్యాంగ హక్కును వినియోగించుకుని ఇప్పటికే ఈ నివేదికను రద్దు చేయాలని కోర్టును ఆశ్రయించినట్లు హరీశ్‌రావు వెల్లడించారు. ఆరోపణలు చేసి, మాట్లాడే అవకాశం ఇవ్వకపోవడం సరికాదని ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు.

**ఈ నివేదిక చట్టబద్ధం కాదు** కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ సమర్పించిన నివేదిక చట్టబద్ధం కాదని, అది కేవలం రాజకీయ కక్ష సాధింపులో భాగమేనని హరీశ్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. విచారణ కమిషన్ల చట్టం, 1952లోని సెక్షన్ 8బీ ప్రకారం తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా, తమ వాదన వినే అవకాశం కల్పించకుండా ఏకపక్షంగా నివేదిక రూపొందించారని ఆయన ఆరోపించారు. ఈ ప్రక్రియ రాజ్యాంగ ఉల్లంఘన కిందకే వస్తుందని, ఈ నివేదిక చెత్త కాగితంతో సమానమని ఆయన అభివరి?ంచారు. విచారణ కమిషన్ తన నివేదికలో ఎవరిపైనైనా ఆరోపణలు చేయాలనుకుంటే, ముందుగా వారికి సెక్షన్ 8బీ కింద నోటీసులు జారీ చేసి, వారి వివరణ తీసుకోవడంతో పాటు, క్రాస్ ఎగ్జామినేషన్ చేసుకునే అవకాశం కల్పించాలన్నది చట్టంలోని కీలక నిబంధన అని హరీశ్ రావు గుర్తుచేశారు. కానీ, జస్టిస్ ఘోష్ కమిటీ ఈ ప్రాథమిక సూత్రాన్ని పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు గానీ, తనకు గానీ, విచారణకు పిలిచిన ఇతర నేతలు, అధికారులకు గానీ ఈ నోటీసులు ఇవ్వలేదని, అందువల్ల ఈ విచారణ నిష్పక్షపాతంగా జరగలేదని ఆయన స్పష్టం చేశారు.

**ఇది రాజకీయ ప్రేరేపితమే!** కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పటి నుంచే కాళేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేస్తోందని హరీశ్ రావు ఆరోపించారు. ప్రాజెక్టు పూర్తయితే కేసీఆర్‌కు, బీఆర్ఎస్‌కు మంచి పేరు వస్తుందనే దురుద్దేశంతోనే కాంగ్రెస్ నేతలు కోర్టుల్లో కేసులు వేసి భూసేకరణను అడ్డుకున్నారని అన్నారు. అధికారంలోకి వస్తే సిట్టింగ్ జడ్జితో విచారణ చేయిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలోనే పెట్టారని, ఇప్పుడు ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేసి రాజకీయ కక్ష సాధింపునకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. విచారణ కమిషన్లను రాజకీయ అస్త్రంగా వాడుకోవద్దని 1958లోనే సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని గుర్తుచేశారు.

## అమెరికా ప్రయాణాలు తగ్గాయి: ఎన్టీటీవో

గత రెండు దశాబ్దాలుగా ఏటా పెరుగుతూ వస్తున్న అమెరికా ప్రయాణాల సంఖ్యకు ఈసారి బ్రేక్ పడింది. సుమారు 24 ఏళ్లలో (కరోనా మహమ్మారి సంవత్సరాలు మినహా) తొలిసారిగా, అమెరికాను సందర్శించే భారతీయుల సంఖ్యలో గణనీయమైన తగ్గుదల నమోదైంది. ఈ క్షీణత కేవలం భారత్‌కు మాత్రమే పరిమితం కాలేదని, ఇది ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తున్న ధోరణి అని నేషనల్ ట్రావెల్ అండ్ టూరిజం ఆఫీస్ (ఎన్టీటీవో) నివేదిక స్పష్టం చేస్తోంది. అమెరికాకు వచ్చే మొత్తం అంతర్జాతీయ ప్రయాణికుల సంఖ్య కూడా జూన్‌లో 6.2 శాతం, మే నెలలో 7 శాతం, మార్చిలో 8 శాతం మేర తగ్గింది.అమెరికా వాణిజ్య శాఖకు చెందిన ఎన్టీటీవో విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం, ఈ ఏడాది జూన్ నెలలో 2.1 లక్షల మంది భారతీయులు అమెరికాలో పర్యటించారు. గతేడాది ఇదే సమయానికి ఈ సంఖ్య 2.3 లక్షలుగా ఉండగా, ఈసారి ఏకంగా 8 శాతం క్షీణత కనిపించింది. ఈ తగ్గుదల ధోరణి జులైలో కూడా కొనసాగినట్లు ప్రాథమిక సమాచారం సూచిస్తోంది. జులై నెలలో గతేడాదితో పోలిస్తే 5.5 శాతం తక్కువ మంది ప్రయాణించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అమెరికాకు అత్యధికంగా సందర్శకులను పంపే దేశాల జాబితాలో భారత్ నాలుగో స్థానంలో ఉంది. అమెరికాతో భూ సరిహద్దులు పంచుకునే కెనడా, మెక్సికోలను పక్కన పెడితే, సముద్రం దాటి వచ్చే ప్రయాణికుల్లో యూకే తర్వాత భారత్ రెండో అతిపెద్ద మార్కెట్‌గా కొనసాగుతోంది. సాధారణంగా మన దేశం నుంచి విద్యార్థులు, వ్యాపారవేత్తలు, బంధువులు, స్నేహితులను కలిసేందుకే ఎక్కువ మంది అమెరికాకు వెళుతుంటారు. అయితే, ఈసారి ముఖ్యంగా విద్యార్థుల సంఖ్యలో తగ్గుదల ఎక్కువగా ఉన్నట్లు నిపుణులు విశ్లేషిస్తున్నారు. వీసా జారీ ప్రక్రియలో జాప్యం, ఇతర పరిమితులు ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో వ్యాపార, కుటుంబ పర్యటనలపై కూడా ప్రభావం పడొచ్చని వారు అంచనా వేస్తున్నారు.




# కాళేశ్వరంపై రగడ: అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేల వాకౌట్

**కాళేశ్వరం నివేదికపై చర్చలో తీవ్ర గందరగోళం**

**జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక ప్రతులను చించివేసిన బీఆర్ఎస్**

**మాట్లాడే అవకాశం ఇవ్వలేదంటూ సభ నుంచి వాకౌట్**

**బీఆర్ఎస్ సభ్యుల తీరుపై డిప్యూటీ సీఎం భట్టి ఫైర్**

**నివేదిక ప్రజల్లోకి వెళ్లకుండా అడ్డుకుంటున్నారని ఆరోపణ**




తెలంగాణ శాసనసభలో కాళేశ్వరం ప్రాజెక్టుపై జరిగిన చర్చ తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై చర్చ సందఠరేగా అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం చోటుచేసుకుంది. ప్రభుత్వ వైఖరికి నిరసనగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభ నుంచి వాకౌట్ చేశారు.కాళేశ్వరం నివేదికపై చర్చ జరుగుతున్న సమయంలో తమకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని బీఆర్ఎస్ సభ్యులు ఆరోపించారు. స్పీకర్ మైక్ ఇవ్వకపోవడంతో గంటన్నర పాటు వేచి చూశామని, అయినా అవకాశం రాలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే కొందరు సభ్యులు ఘోష్ కమిషన్ నివేదిక ప్రతులను చించివేసి నిరసన తెలిపారు. సభ లాబీల్లో భారీ సంఖ్యలో మార్షల్స్‌ను మోహరించడంపై కూడా వారు అభ్యంతరం వ్యక్తం చేశారు.అనంతరం ప్రతిపక్ష నేత ఛాంబర్‌లో సమావేశమైన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ప్రభుత్వ తీరును నిరసిస్తూ సభ నుంచి వాకౌట్ చేస్తున్నట్లు ప్రకటించారు. సభ నుంచి బయటకు వచ్చిన తర్వాత కూడా వారు తమ నిరసనను కొనసాగించారు. బీఆర్ఎస్ సభ్యుల తీరుపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీవ్రంగా స్పందించారు. సభలో కాగితాలు చించివేయడం సభా సంప్రదాయాలకు విరుద్ధమని అన్నారు. కాళేశ్వరం నివేదికలోని వాస్తవాలు ప్రజల్లోకి వెళ్లకుండా అడ్డుకునేందుకే బీఆర్ఎస్ ఇలా ప్రవర్తిస్తోందని ఆయన ఆరోపించారు. ప్రతిపక్ష సభ్యులు సభా నియమాలను గౌరవించాలని ఆయన సూచించారు.

## జగన్ కు జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి ఫోన్... నో చెప్పిన వైసీపీ అధినేత

**ఉపరాష్ట్రపతి ఎన్నికలు**

**మద్దతు కోరిన విపక్ష అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి**

**ఎన్డీయే నాయకులకు ముందే మాట ఇచ్చేశానన్న జగన్**




ఉపరాష్ట్రపతి ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పరిణామాలు వేగవంతమయ్యాయి. ఇండియా కూటమి తరఫున ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా బరిలో ఉన్న జస్టిస్ సుదర్శన్‌రెడ్డి, వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కు ఫోన్ చేశారు. ఈ ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని ఆయన జగన్‌ను కోరారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి అభ్యర్థనకు జగన్ సున్నితంగా బదులిచ్చారు. ఇండియా కూటమి తమ అభ్యర్థిని ప్రకటించకముందే ఎన్డీయే నాయకులు తనను సంప్రదించారని, వారికి మద్దతు ఇస్తామని మాట ఇచ్చామని జగన్ వివరించారు. ఈ కారణంగా ఇప్పుడు మీకు (సుదర్శన్ రెడ్డికి) మద్దతు ఇవ్వలేకపోతున్నామని స్పష్టం చేశారు. అయితే, న్యాయమూర్తిగా జస్టిస్ సుదర్శన్‌రెడ్డి దేశానికి, ప్రజలకు అందించిన సేవలు ఎనలేనివని, ఆయనపై తనకు వ్యక్తిగతంగా అపారమైన గౌరవం ఉందని జగన్ పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో తన నిర?యాన్ని మరోవిధంగా భావించవద్దని జగన్ విజ్ఞప్తి చేశారు.

# భారత ప్రస్థానం జాలువారిన జ్ఞాపకాలు

గోపాల్‌కృష్ణ గాంధీ జీవన యాత్ర అష్ట పదులలోకి ప్రవేశించనున్నది. 22 ఏప్రిల్ 2020న ట్విట్టర్‌పై (అప్పటికింకా అది %ఞ%గా మారలేదు) ఒక థ్రెడ్ (ట్వీట్‌ల పరంపర)ను పోస్ట్ చేశాను. 'మన మధ్య నడయాడుతున్న ఒక విశిష్ట....

**భారత ప్రస్థానం: జాలువారిన జ్ఞాపకాలు** గోపాల్‌కృష? గాంధీ జీవన యాత్ర అష్ట పదులలోకి ప్రవేశించనున్నది. 22 ఏప్రిల్ 2020న ట్విట్టర్‌పై (అప్పటికింకా అది %ఞ%గా మారలేదు) ఒక థ్రెడ్ (ట్వీట్‌ల పరంపర)ను పోస్ట్ చేశాను. 'మన మధ్య నడయాడుతున్న ఒక విశిష్ట భారతీయుని 75వ జన్మదినోత్సవ సందరమీది: ఆ ప్రముఖుడు ప్రజాసేవకుడు, దౌత్యవేత్త, రచయిత, విద్యజ్ఞుడు గోపాల్‌కృష? గాంధీ'. మాతృదేశానికి ఆయన అందించిన సేవలు, ఆకర్షణీయమైన వ్యక్తిత్వం, సౌహార్దపూర్వకమైన నడవడి గురించి ప్రస్తుతిస్తూ చివరకు ఆయనకు నేను వ్యక్తిగతంగా ఎలా రుణపడి ఉన్నదీ పేర్కొన్నాను. ఆధునిక భారతదేశ చరిత్ర, మహాత్మాగాంధీ గురించి మరెవ్వరి కంటే కూడా ఎక్కువగా ఆయన నాకు బోధించారు' ఐదు సంవత్సరాలు గడిచిపోయాయి. మరి మూడు రోజుల్లో గోపాల్ 80వ వసంతంలోకి వెళ్లనున్నారు. ఇప్పుడు ఆయన, తన సొంత జీవన ప్రస్థానంతో సమాంతరంగా సాగిన మన సమున్నత ప్రజాస్వామిక గణతంత్ర రాజ్య పురోగతి, తిరోగతిపై ఒక జ్ఞానదాయక గ్రంథాన్ని కానుకగా అందించడం ద్వారా నన్ను (ఇంకా ఎంతో మంది భారతీయులను) మరెంతగానో రుణగ్రస్తుడిని చేసుకున్నారు. తన విస్తృత అధ్యయనం, భారత్ గురించిన ప్రగాఢమైన అవగాహనతో చారిత్రక ఘటనల వృత్తాంతాలతో మేళవించిన వ్యక్తిగత జ్ఞాపకాల విలక్షణ చరిత్ర అది. ఆయన వచనం అదుతేమైనది. మన ఆలోచనాశీలతను సునిశితం చేసేది, రచయిత సూర్తిదాయక జీవిత గమనాన్ని, మన రిపబ్లిక్ సమున్నత, సంక్షోభ భరిత ప్రస్థానాన్ని, మునుపెన్నడూ చూడని చాలా అరుదైన ఛాయచిత్రాలతో సహా అక్షరీకరించిన గ్రంథమది. హిందీ, ఇంగ్లీష్, బెంగాలీ, తమిళ చలనచిత్రాల గురించిన ప్రేమపూర్వకమైన ప్రస్తావనలు ఎన్నో ఉన్నాయి. సాహిత్యం, వైదుష్యం, ప్రజాసేవతో పాటు సినిమాలు సైతం ఆయన జీవితాన్ని ప్రభావదాయకంగా తీర్చిదిద్దాయన్నది స్పష్టం. గోపాల్ తాజా గ్రంథం '%ఖఅఎఐఅస్త్ర గాఅస్త్రష్ట్ : ౹ాౡావతీంశీఖ్రీ ఎఱర్‌శీతీఎ శీట ×అఎవజూవఅఎవత్ ×అఎఖు%' స్వతంత్ర భారత తొలి సంవత్సరాలను, ప్రత్యేకించి మహాత్ముని చివరి నిరాహార దీక్షలు, ఆయన బలిదానం, నెహ్రూ%--%పటేల్ మధ్య విభేదాలు, దేశ హితానికై వారి సమన్వయ కృషి గురించి విశదమైన కథనాలతో ప్రారంభమవుతుంది. ఆ తరువాత కాలక్రమానుసారంగా ప్రతి సంవత్సరం గురించి క్లుప్త, ఉల్లాసకరమైన కథనాలతో కొనసాగి, చివరి దశాబ్దంన్నర కాలం గురించి ఒక ఏకీకృత అధ్యాయంతో ముగుస్తుంది. స్వాతంత్ర్య ఆగమనం, దేశ విభజన తరుణంలో జన్మించిన గోపాల్‌కృష? గాంధీ మన రిపబ్లిక్‌తో పాటు ఎదుగుతూ వచ్చారు. దేశభక్తి ప్రపూరితులైన తల్లిదండ్రులు దేవదాస్ (మహాత్ముని కుమారుడు), లక్ష్మి (రాజాజీ కుమార్తె) ఆయన మేధో పరిణామాన్ని ప్రభావితం చేశారు. తన తోబుట్టువులు తార, రాజ్‌మోహన్, రామచంద్ర గురించి కూడా గోపాల్ అవ్యాజ ప్రేమాదరాలతో రాశారు. ఇంకా వివాదాస్పద ప్రధానమంత్రులు, లోక విఖ్యాతులుకాని ఉపాధ్యాయులు, సంఘ సేవకులు, ఎంతో మంది ఆసక్తిదాయక ప్రభావశీల వ్యక్తుల గురించిన విశేషాలు కూడా మనకు గోపాల్ గ్రంథం ద్వారా తెలుస్తాయి. గోపాల్ తన మాతామహుడు చక్రవర్తుల రాజగోపాలాచారి (రాజాజీ) గురించి సహజంగానే ప్రముఖ ప్రాధాన్యంతో రాశారు. స్వతంత్ర భారతదేశంలో అత్యున్నత పదవిని అధిష్ఠించిన రాజాజీ, తన రాజకీయ జీవితోన్నతికి బాటలు వేసిన భారత జాతీయ కాంగ్రెస్‌ను విడనాడి 'స్వతంత్ర పార్టీ' అనే ప్రతిపక్షాన్ని వ్యవస్థాపించారు. 'తన జీవితంపై ఏకైక అతి పెద్ద ప్రభావం' తన మాతామహుడేనని గోపాల్ వివరించారు. గోపాల్ పదే పదే ప్రస్తావించిన రెండో వ్యక్తి సాటిలేని సంగీత విదుషీమణి ఎమ్ఎస్ సుబ్బులక్ష్మి. కుటుంబ స్నేహితురాలు అయిన సుబ్బులక్ష్మి సంగీతం, సమున్నత వ్యక్తిత్వం గోపాల్ జీవితంపై ఒక అజరామరమైన ప్రభావం. ఆయనను బాగా ప్రభావితం చేసిన మూడో వ్యక్తి జయప్రకాశ్ నారాయణ్. ఆయన పరిపూర? చిత్తశుద్ధి, ప్రశాంత వక్తృత్వం, ముఖ వర్చస్సు, అన్నిటినీ మించి ఆయన ఆంగ్ల భాషా గరిమ తనను బాగా ప్రభావితం చేశాయని గోపాల్ రాశారు. భారత్%--%చైనా సంఘర్షణ కాలంలో తన అభిమాన ఆహ్వానంపై జయప్రకాశ్ ఢిల్లీలోని సెయింట్ స్టీఫెన్ కళాశాలలో ఒక ఉపన్యాసం వెలువరించారు. 'స్వాతంత్ర్యోద్యమ కాలంలో జాతీయవాదం అంటే వలసపాలన నుంచి విముక్తికై పోరాడడం, కోల్పోయిన ఆత్మగౌరవాన్ని పునః సాధించుకోవడం, స్వావలంబన అహింసాత్మకంగా శాసనోల్లంఘన చేయడంగా వర్ధిల్లిందని చెప్పారు. స్వాతంత్ర్య సాధన అనంతరం అసహనం, యుద్ధోన్మాదం, ఇరుగు పొరుగు దేశాలను బెదిరించడం, శ్రుతి మించిన దేశభక్తిని జాతీయ వాదంగా అర్థం చేసుకుంటున్నారని జయప్రకాశ్ ఆవేదన వ్యక్తం చేశారు గోపాల్ మనో ప్రపంచం నుంచి జాలువారిన ఈ జ్ఞాపకమూ, 1960ల్లో ప్రభుత్వ వ్యవహారాల్లో ఆంగ్లభాష వాడకాన్ని పూర్తిగా త్యజించేందుకు జరిగిన ప్రయత్నాలపై కథనమూ రెండూ నేరుగా వర్తమానంతో సంభాషించేవే. గోపాల్ ఇలా రాశారు: 'నేను బాల్యదశ హృదయంతో నలిగిపోయాను. హిందీని అభిమానిస్తాను, అయితే దాని సామ్రాజ్యవాద దాంబికాన్ని ద్వేషిస్తాను. భాష విషయమై రాజాజీ భావాలతో ప్రభావితుడిని అయిన నేను అధికార భాషగా ఇంగ్లీష్‌ను స్వస్తిచెప్పాలన్న ప్రతిపాదనను ఎటువంటి మినహాయింపు లేకుండా తీవ్రంగా వ్యతిరేకించాను'. గోపాల్‌కృష? గాంధీ '%ఖఅఎఐఅస్త్ర గాఅస్త్రష్ట్ : ౹ాౡావతీంశీఖ్రీ ఎఱర్‌శీతీఎ శీట ×అఎవజూవఅఎవత్ ×అఎఖు%' స్వతంత్ర భారతదేశ ప్రస్థానాన్ని వివరించింది. ఈ విశిష్ట కథనం, జాతి గమనాన్ని ప్రభావితం చేసిన ప్రధాన సంఘటనలు, వివాదాలను వ్యాఖ్యాన సహితంగా వర్ణించింది. ఈ నేపథ్యంలో, కరా?టక సంగీత కచేరిలో గాత్ర విద్వాంసుడికి వాద్య సహకారం అందించే వాయులీన వాద్యకారుడు సృజించే నాద లయలా, గోపాల్ స్వీయ జీవనయానం మనకు అవగతమవుతుంది. ఐఏఎస్ అధికారిగా గోపాల్ ఉద్యోగ జీవితం గ్రామీణ తంజావూరు ప్రాంతంలో ప్రారంభమయింది. ఆ తొలినాళ్లలో ఆయన ఒక సిరియన్ క్రైస్తవుడు, ఒక తమిళ జైనుడు, ఒక ముస్లిమ్‌తో కలిసి ఉద్యోగ బాధ్యతలు నిర్వహించారు. ఆ ఉద్యోగ జీవితం ఉచ్చదశలో రాష్ట్రపతి కార్యదర్శిగా, పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా పనిచేశారు. ఆ తరువాత మూడు ఖండాలలో నాలుగు దేశాలలో ఐదు వేర్వేరు దౌత్య బాధ్యతల్లో భారతక ప్రాతినిధ్యం వహించారు. ఈ ఉన్నత విధుల నిర్వహణ గురించి గొప్ప ఖచ్చితత్వం, స్పష్టతతో గోపాల్ రాశారు. దక్షిణాఫ్రికా, శ్రీలంక రాజకీయాలపై ఆయన ఆలోచనాత్మకమైన వృత్తాంతాలు ఎంతో విలువైనవి. తమిళులు, బెంగాలీలు, ఢిల్లీవాలాలు ఆయనకు బాగా సుపరిచితులే అయినప్పటికీ ఈ సువిశాల భారతదేశంలోని సకల సామాజిక, సాంస్కృతిక వైవిధ్యాల గురించి గోపాల్‌కు మంచి అవగాహన ఉన్నది. ఈశాన్య భారత సమస్యాత్మక సరిహద్దు ప్రాంతాలు, కశ్మీర్‌కు గోపాల్ తన కథనంలో సముచిత ప్రాధాన్యమిచ్చారు. ఆయన '%ఖఅఎఐఅస్త్ర గాఅస్త్రష్ట్%' పలు ఆసక్తికరమైన ఉదంతాలను వెల్లడించింది. హైదరాబాద్ సంస్థానం భారత్‌లో విలీనమైన తరువాత రాజాజీ, ఆయన కుమార్తె నామగిరి హైదరాబాద్‌ను సందర్శించారు. ఆ సందర్భంగా గవర్నర్ %--%జనరల్ కుమార్తెకు నిజాం నవాబు వజ్రాలు పొదిగిన ఒక నెక్లెస్‌ను బహుమానంగా ఇచ్చారు. అయితే రాజాజీ ఆ ఆభరణాన్ని తీసుకునేందుకు అంగీకరించలేదు. వితంతువు అయిన తన కుమార్తెకు అటువంటి విలువైన ఆభరణాన్ని ఇవ్వటం సముచితం కాదని రాజాజీ అభిప్రాయపడ్డారు. ఆ తరువాత నామగిరి తన తండ్రి వైఖరిని ఆక్షేపించారు. వజ్రాల నెక్లెస్‌ను తిరిగి ఇచ్చివేస్తూ 'మేము గాంధీ గారి శిష్యులం. అంత ఖరీదైన వస్తువులు మాకు అవసరం లేదు' అని చెప్పి ఉండవలసింది. గాంధీ, రాజాజీల మనుమడుగా గోపాల్‌కు తమ కుటుంబం విశిష్ట సేవల్ని గురించి, ఆ గొప్పదనం తన జీవితోన్నతికి ఎలా దోహదం చేసిందో, అప్పుడప్పుడూ ఎలా ఆటంకమయిందో గోపాల్‌కు బాగా తెలుసు. న్యూఢిల్లీలోని తమ స్వగృహానికి నిత్యం ఎంతో మంది అసాధారణ వ్యక్తులు వస్తూ పోతుండడాన్ని బాల్యం నుంచి సన్నిహితంగా పరిశీలించిన గోపాల్ ఇలా రాశారు: 'హరిజన సేవ' విషయమై మా కుటుంబానికి ఉజ్వలమయిన యశస్సు ఉన్నది. అయితే మా కుటుంబ సన్నిహిత, స్నేహితులలో దళిత వ్యక్తి ఎవరూ లేరు. అవును, ఒక దళితుడు కూడా లేడు. మాకు ముస్లిమ్, క్రిస్టియన్, సిక్కు స్నేహితులు ఉన్నారు. అమెరికాలో ఆఫ్రికన్ అమెరికన్లు ఎంతో మంది మాకు స్నేహితులే. యూదు మతస్థులూ ఎంతో మంది మాకు స్నేహితులే. అయితే ఒక్క భారతీయ దళితుడు కూడా లేడు'.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురించి గోపాల్ ఇలా రాశారు: 'ఆయన పాత నౌక ఎస్.ఎస్ ఇండియాకు కొత్త కెప్టెన్ కాదు;బీ కొత్త నౌక ఎస్.ఎస్ భారత్‌కు కొత్త సరంగు. పాత నౌకకు ప్రజాస్వామిక గణతంత్రవాదం, లౌకికవాదం అనే ఇంజిన్లు ఉండగా కొత్త నౌక మెజారిటేరియన్ జాతీయవాదం, హిందుత్వ అనే ఇంజిన్లతో నడుస్తున్నది'. డిసెంబర్ 1992లో బాబ్రీమసీదు కూల్చివేతకు సంబంధించిన కథనంలో గోపాల్ తన డైరీ నుంచి రెండు వ్యాఖ్యలను ఉటంకించారు: '30 జనవరి 1948 తరువాత భారతదేశ చరిత్రలో ఇది (6, డిసెంబర్ 1992న బాబ్రీ కూల్చివేత) 'చీకటి క్షణం' అని పేర్కొంటూ ఆయన ఒక ప్రశ్నను సంధించారు: 'మనం ఒక నాగరికత పతనం అంచున ఉన్నామా?' 'అన్‌డైయింగ్ లైట్' ముగింపు అధ్యాయంలో వర్తమాన భారతదేశం ఎదుర్కొంటున్న కొన్ని ప్రధాన సమస్యల గురించి గోపాల్ ప్రస్తావించారు. అవి: విశృంఖలంగా పర్యావరణ విధ్వంసం, మత విద్వేషం, రాజ్యాంగ సంస్థల స్వతంత్ర ప్రతిపత్తి క్షీణించడం, రాజకీయ ఎజెండాలకు గతాన్ని ఆయుధంగా ఉపయోగించుకోవడం మొదలైనవి. గోపాల్‌కృష? గాంధీ తన యవ్వనంలో ఆవాహన చేసుకుని, ఉద్యోగ, మేధో జీవితంలో సూర్తిదాయకం నిబద్ధమైన భారత ప్రజాస్వామిక గణతంత్ర రాజ్య ఆదర్శాలకు అవి పెనుసవాళ్లుగా పరిణమించాయి. అయినప్పటికీ గోపాల్ తన పుస్తకాన్ని ఈ ఆశావహమైన వాక్యంతో ముగించారు: 'భారత్ వెలుగు మసకబారవచ్చు కానీ అది అంతరించదు. భారత్ ఆత్మ తేజస్సు ప్రకాశిస్తూనే ఉంటుంది'.

# ఉధృతంగానే గోదావరి

**పోలవరం నుంచి 10.84 లక్షల క్యూసెక్కులు దిగువకు**

**ధవళేశ్వరంలో కొనసాగుతున్న మొదటి ప్రమాద హెచ్చరిక**

**లంక, లోతట్టు ప్రాంతాల నుంచి ప్రజలను తరలించిన అధికారులు**



గోదావరి ఉధృతి కొనసాగుతోంది. ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో గోదావరికి భారీస్థాయిలో వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో నీటిమట్టం మరింత పెరిగింది. మహారాష్ట్ర, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి ఉపనదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. పోలవరం ప్రాజెక్టులోకి అదనంగా వస్తున్న 10,84,329 క్యూసెక్కులను దిగువకు వదులుతున్నారు. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 48.10 మీటర్లకు చేరుకుంది. ప్రాజెక్టు స్పిల్‌వే ఎగువన 33.050 మీటర్లు, స్పిల్‌వే దిగువన 24.470 మీటర్ల నీటిమట్టం నమోదైనట్లు జలవనరులశాఖ అధికారులు తెలిపారు. భద్రాచలంలో రెండో ప్రమాద హెచ్చరిక, ధవళేశ్వరంలో మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతున్నాయి. రాజమహేంద్రవరం అఖండ గోదావరి వద్ద లంక, లోతట్టు ప్రాంతాల నుంచి ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించారు. ప్రస్తుతం ధవళేశ్వరం వద్ద నీటిమట్టం 12.80 అడుగులుగా ఉంది. ఈ నీటిమట్టం 13.75 అడుగులకు చేరితే రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేయనున్నట్టు అధికారులు తెలిపారు. ప్రస్తుతం వరద నిలకడగా ఉండడంతో ఆ పరిస్థితి రాకపోవచ్చనని పేర్కొన్నారు. మరోవైపు ధవళేశ్వరం నుంచి 11 లక్షల 35 వేల 249 క్యూసెక్కుల మేరకు సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. ఎగువ భాగంలోని ఏటూరు నాగారం వద్ద వరద తగ్గుముఖం పట్టగా, కూనవరం, ధవళేశ్వరం వద్ద పెరుగుతున్నట్లు అధికారులు తెలిపారు.

# 9 రోజులు.. 9 వేడుకలు



తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు తార్కాణమైన బతుకమ్మ పండుగను ఈసారి వైభవంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర?యించింది. 9 రోజుల పాటు 9 రకాల వేడుకలు, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ మేరకు పర్యాటక శాఖ షెడ్యూల్‌ను ఖరారు చేసింది. దానికి తుదిరూపు ఇచ్చాక మంత్రి జూపల్లి కృష?రావు అధికారికంగా ప్రకటించనున్నారు. బతుకమ్మ పండుగను తొలిరోజున రామప్పలో ప్రారంభించాలని నిర?యించినట్లు తెలిసింది. తర్వాత రాష్ట్రవ్యాప్తంగా పర్యాటక ప్రాంతాల్లో వేడుకలు నిర్వహించేలా షెడ్యూల్ సిద్ధం చేశారు. హైదరాబాద్‌లోని హుస్సేన్‌సాగర్‌లో 'ఫ్లోటింగ్ బతుకమ్మ' పేరుతో ఓ కొత్త కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర?యించినట్లు తెలిసింది. ఈసారి వేడుకల్లో సెలబ్రిటీలతోపాటు అంతర్జాతీయ ప్రముఖులను కూడా భాగస్వామ్యం చేయాలని.. తద్వారా బతుకమ్మ పండుగ ఆయా దేశాల్లోనూ చర్చకు వస్తుందని పర్యాటక శాఖ భావిస్తున్నట్లు సమాచారం. ఇక హైదరాబాద్‌లో ఉంటున్న ఇతర రాష్ట్రాల వారిని కూడా బతుకమ్మ ఉత్సవాల్లో భాగస్వామ్యం చేయాలని భావిస్తున్నట్లు తెలిసింది. మరోవైపు బతుకమ్మ నేపథ్యంలో ఇంటర్, డిగ్రీ కాలేజీ విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించి, గ్రేడ్ల వారీగా బహుమతులు అందజేయాలని నిర?యించినట్లు తెలిసింది.

## గురుకులాల్లో నిలిచిపోయిన టెండర్లు!

సంక్షేమ గురుకుల విద్యాసంస్థల్లో విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించేందుకు అవసరమయ్యే నిత్యావసరాలు, కూరగాయలు, పండ్లు, చికెన్, మటన్ వంటి వాటి సేకరణకు ప్రభుత్వం ఆహ్వానించిన ఈ-టెండర్లు నిలిచిపోయాయి. ఈ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ల నిర్వహణకు ప్రభుత్వం జారీ చేసిన జీవో నం.17ను రద్దు చేయాలని కోరుతూ కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో తాత్కాలికంగా ఈ-టెండర్ల ప్రక్రియ నిలిచిపోయింది. ఈ తరుణంలో కొత్త కాంట్రాక్టర్ల ఎంపిక పూర్తయ్యే వరకు పాత కాంట్రాక్టర్లే సరఫరా చేయాలని అధికారులు ఆదేశించారు.

## 11 గుంటల భూమి.. ప్రాణాల మీదికి తెచ్చింది



దాయాదుల మధ్య భూవివాదం ప్రాణాల మీదకు తెచ్చింది. ఓ వర్గం మరో వర్గంపై గొడ్డళ్లు, కత్తులతో దాడికి తెగబడింది. ఈ దాడిలో ఓ యువకుడు మరణించగా, అతని భార్య, సోదరుడి దంపతులు, మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధి దండుమైలారం గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది. గ్రామంలో అన్నదమ్ములు గుడేటి నర్సింహ, యాదయ్య, మల్లయ్య, జంగయ్యలకు 18.12 ఎకరాల భూమి ఉంది. ఒక్కొక్కరి వాటాగా 4.23 ఎకరాల భూమి ఉండాలి. కానీ నర్సింహ, యాదయ్యలకు ఉండాల్సిన దానికన్నా 11 గుంటల భూమి ఎక్కువ ఉంది. కొంతకాలం క్రితం యాదయ్య మృతిచెందగా వివాదం దాయాదులైన వారి కుమారుల వరకు వెళ్లింది. అదనంగా ఉన్న భూమి తమకు చెందాలని మల్లయ్య, జంగయ్యల కుమారులు అడుగుతూ వస్తున్నారు. దీనికి నర్సింహ, యాదయ్యల కుమారులు ఒప్పుకోకపోవడంతో తరచూ గొడవలు జరుగుతున్నాయి. గత ఏడాది పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదులు చేసుకున్నారు. దీంతో వివాదాస్పద భూమిలోకి ఎవరూ వెళ్లొద్దని ఇబ్రహీంపట్నం ఆర్డీవో ఆదేశాలు జారీ చేశారు. దానిని అతిక్రమించి నర్సింహ, యాదయ్య కుటుంబీకులు ఆదివారం ఆ భూమిలో వరినాట్లు వేస్తుండగా మల్లయ్య కుమారులు బాల్‌రాజ్, అతని భార్య పావని, సోదరుడు పర్వతాలు, అతని భార్య మంజుల, జంగయ్య కుమారులు ధన్‌రాజ్, వెంకట్ అడ్డుపడ్డారు. దీంతో వారిపై నర్సింహ, యాదయ్య కుటుంబీకులు గొడ్డళ్లు, కత్తులతో దాడి చేశారు. ఈ దాడిలో బాల్‌రాజ్(37) తీవ్రంగా గాయపడగా ఇబ్రహీంపట్నం సీహెచ్‌సీకి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. తీవ్రంగా గాయపడిన పావని, పర్వతాలు, మంజుల, వెంకట్‌లను ఇబ్రహీంపట్నంలోని లిమ్స్ ఆస్పత్రిలో చేర్చారు. మంజుల పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌లోని గ్లోబల్ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు ఓ వర్గానికి చెందిన 9 మందిపై కేసులు నమోదు చేశారు. మృతుడు బాల్‌రాజ్ వర్గం ఈ దాడి వెనుక ఓ కాంగ్రెస్ నాయకుడు ఉన్నాడని, అతనిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మరో వర్గంలో కూడా ఐదుగురికి గాయాలైనట్లు పోలీసులు తెలిపారు.

## గద్వాలలో నిలిచిన అభివృద్ధి

**- నామీద కోపంతో నాగర్‌కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గంలో కలిపారు**

**- మళ్లీ మహబూబ్‌నగర్‌లో కలుపుతాం**

**- తపస్ గురువందనం కార్యక్రమంలో ఎంపీ డీకే అరుణ**

బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో గద్వాల అభివృద్ధి ఇరవైఏళ్లు వెనక్కి వెళ్లింది. తాను చేసిన అభివృద్ధి తప్ప ఇప్పుడేమీ కనిపించడం లేదని పాలమూరు ఎంపీ డీకే అరుణ అన్నారు. ఆదివారం గద్వాల పట్టణంలో ఏర్పాటు చేసిన తపస్ గురువందనం కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డితో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గద్వాల అభివృద్ధికి కేరాఫ్‌గా ఉండేది. ఇప్పుడు ఎక్కడ చూసినా గుంతలమయం అయిన రోడ్లే దర్శనం ఇస్తున్నాయి అని అన్నారు. మహబూబ్‌నగర్ ఎంపీగా, పార్టీ బాధ్యతల వలన గద్వాలకు దూరం అయ్యానని తెలిపారు. ఇక నుంచి 15రోజులకోసారి గద్వాలకు వస్తానని, ఇక్కడ ఆగిపోయిన అభివృద్ధిని పునరుద్ధరిస్తానని హామీ ఇచ్చారు. ఉమ్మడి మహబూబ్ నగర్‌లో ఉండే గద్వాలను ఓ పెద్ద నాయకుడు నామీద కోపంతో నాగర్‌కర్నూల్ ఎంపీ నియోజకవర్గంలో కలిపారన్నారు. భవిష్యత్తులో నియోజకవర్గాల పునర్విభజనలో మళ్లీ మహబూబ్‌నగర్‌లో కలిపేస్తానని హామీ ఇచ్చారు. గురువులు సమాజం లో మార్గనిర్దేశకులని సమాజాన్ని సన్మార్గం లో నడిపించి విద్యను విజ్ఞానాన్ని నేర్పించి ఆదర్శంగా నిలవాలని కోరారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో తపస్ పనితీరు భేష్‌గా ఉందని కితాబిచ్చారు. ఇద్దరు ఉపాధ్యాయ ఎమ్మెల్సీలను ఎన్నుకునే శక్తి తపస్‌కు ఉందని అన్నారు. కార్యక్రమంలో తపస్ రాష్ట్ర అధ్యక్షుడు హనుమంతురావు, జిల్లా అధ్యక్షుడు మనోహర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి ఉన్నారు.




printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com